SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

## COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సహదేవుడు

సహదేవపశుశాస్త్రము

ఏలూరు, 1919

Record no 1626

# Sahadēvuḍu

# Sahadēvapaśuśāstramu

# Ēlūru, 1919

Record no. 1626

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సహదేవుడు.
సహదేవపశుశాస్త్రము / సహదేవునిచే రచియింపబడినది.- ఏలూరు : మంజువాణీ ముద్రాక్షరశాల, 1919.
v, 9, 82 p. ; 18 cm.
Record no. 1626

Sahadēvuḍu.
Sahadēvapaśuśāstramu / Sahadēvunicē raciyimpabaḍinadi.- Ēlūru : Mañjuvāṇī Mudrākṣaraśāla, 1919.
v, 9, 82 p. ; 18 cm.
Record no. 1626

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

S.no. 309

Acc 8080

పశుదేశ పశుశాస్త్రము

1626

130
S.no 304
Acc 8080

సహదేవపశుశాస్త్రము

# DISEASES OF CATTLE

## BAZAR MEDICINE

BY
**Sahadeva
Mahabharata**



Edited with Notes
by
**N. Chalapati Rau,
ELLORE.**

1919

1919

**Revised Edition.**

**Manjuvani Press, Ellore.**

*Copy-right.*] [*Price As.* 6.

# సహదేవపశుశాస్త్రము.

మహాభారతవీరుడగు

సహదేవునిచే

రచియింపబడినది.

1919.

ఏలూరు, మంజువాణీముద్రాక్షరశాల,

[వెల 6 అణాలు]

# పీఠిక.

## సహదేవ పశుశాస్త్రము.

హిందూదేశము గోసంరక్షణమునకుఁ బ్రసిద్ధము. పశువులే హిందువులధనము. గోరక్షణము వారి మతధర్మము. ఋషులు కామధేనువు దైవతుల్యముగా నెంచిరి. గోవు, భూదేవియని పురాణమతము గోహింస, తపనుమతమయిన శాపములు పురాణప్రసిద్ధము. ఇట్లు ప్రాచీనకాలమున సంరక్షింపఁబడిన పశువులు, హిందువుల క్షీణదశతోపాటు క్షీణించుచున్నవి.

1 పశువులను బలియిచ్చు వామాచారము
2 బందెలదొడ్లలో సరిగా చూడక పోవుట
3 మాంస భక్షణము
4 పశువుల, బీడు భూముల ఆక్రమణ
5 పారెస్టునిబంధనలు
6 తోళ్ళని ర్తకము
7 వాసస్థానములలోపము
8 మేత కడుపునింప బెట్టక పాలెక్కువదీయుట
9 రోగమునకు సరియగుచికిత్సలు లేకుండుట
10 మంచి ఆబోతులను పెంచకుండుట

మున్నగుకారణములవలన పశుసంతతి నానాటఁక్షీణించి మనగ్రంథములలో చెప్పిన పశుపరిమాణాదు లబద్ధము లనుపించుచున్నవి.

విద్యాధికులకు కాఫీ, టీ, లకు పాలు కావలెను. పాలు, పశువు దినునాహారము నివసించు స్థలమును బట్టియుండును పాలలోగల జబ్బుచే ననేకులెఱిగియు నెఱుగకను తమయారోగ్యమును కోలుపోవుచున్నారు. ఇది వారుపశువులయెడల జూపు క్రౌర్యమునకు శిక్ష యనదగియున్నది.

రయితులు, గొడ్లను పాలిచ్చునంతదాకను దున్నలను ఎడ్లను దున్నుకాలమయినపిమ్మట భరించలేక భరించగలిగినవారు దయలేక పశువులను పుల్లరికి దోలెదరు. అచ్చటవానికి ఎండవానలకునిలుచు నీడగల యిండ్లును మంచినీళ్ళుద్రాగు తొట్లునులేవు. అందువలనను పాములు మున్నగు దుష్టమృగములవలనను పశువులుచాల నశించుచున్నవి. ప్రతి సంవత్సరపు పంచాంగములలోను గోవృద్ధిః 4 తన్నాశః 20 అనియే వ్రాయుచున్నారు.



పుణ్యాత్ములు విడచు ఆబోతులను గంగిరెద్దులవాండ్రు హరించి మచ్చుమాపి రక్షలుగట్టి యింటింటికి ద్రిప్పు గంగిరెద్దులనుగా మార్చుచున్నారు. రయితులు పదిమందిచేరి కఱ్ఱలుపుచ్చుకొని పెద్ద ఆబోతును విరగబాదుచున్నారు. తమ ఆవులపయి నెక్కినపిమ్మట నూరనుండనియ్యరు మేత మెయ్యనియ్యరు దుర్మార్గులు తోలునకయి యోజించి మందుమాకులనుబెట్టి పశువులను జంపుచున్నారు నాగరికులు పచ్చిమాంసమునకయి నరుకుచున్నారు మతప్రవిష్టులయి ప్రజలు జాతరలు చేయుచున్నారు దొరలకుగల గొడ్డుమాంసమందలి ప్రీతిచే కొందరు వర్తకముగా ననేకవేలపశువులను వధకయి స్టీమరులమీద పంపుచున్నారు. అమెరికాదేశమున బెసాను, అను పశుజాతి అంతరించుచుండుటచేత వారందరుచేరి కొన్ని నెలలక్రిందట నా జాతి జంతువులన్నిటిని గొని కొన్నిలక్షలరూపాయిలతో వానినిపెంచి యభివృద్ధిచేయుటకు సంఘు మేర్పఱచినారు

మనదేశమందలి పశువులు కృశించి ఆవులు మేకలవలెను మేకలు కుందేళ్ళవలెనయినను పశురక్షణార్థమై కృషిచేయకున్నారు గవర్నమెంటువారు ఆ 1890 సం నె 11 ర ఆక్టుయొకటి రచించి పశుహింస నాపుచున్నారు. జంతుహింస నివారణసంఘములు ప్రబలి గవర్నమెంటువారికి దోడ్పడుచున్నవి. గవర్నమెంటువారు పశుసంరక్షణార్థమై చెన్నపట్టణము, బళ్ళారి, పెద్దాపురం, మధుర, తిరుచునాపల్లి, సైదాపేటలలో పశుచికిత్సాశాలలుంచియున్నారు. చెన్నపట్టణములో 75 విద్యార్థులీ చికిత్సలలో తరిబీతు చేయబడుచున్నారు. నిరుడు కృష్ణాగోదావరి కర్నూలు గంజాము నెల్లూరు అనంతపురము ఆర్కాడు మధుర బళ్లారిజిల్లాలో మరణించిన పశుసంఖ్య యపరిమితమగుటను ఆయాస్థలములయందెల్ల పశుచికిత్సాశాలలు స్థాపింపబోవుచున్నారు.

రివిన్యూయిన్‌స్పెక్టరు మొదలగు నుద్యోగస్థులు తామేలుచుండు ప్రదేశములో పశువులకు తెవుళ్లు తగిలినవెంటనే మదరాసు వెటిరెనరీహాస్పిటలుకు తెలియచేసినచో వారు తక్షణమే యందులకు తగినచికిత్స చేయుదురు. పశువుల కంటువ్యాధులు రాకుండ టీకాలు వేయుట మిక్కిలి మంచిపనియని కనుగొనబడెను. రైతులీవిషయమును మనసునందుంచుకోవలెను.

పశుసంతతి వృద్ధిచేయు నిమిత్తము అనకాపల్లి ఒంగోలు పిఠాపురము, బళ్లారి కొత్తచెరువు మున్నగుచోట్లజఱిగిన పశువులసంతలలో సర్కారువారు యెక్కువగా మస్తతు చేసినారు. మనదేశములో మిక్కిలి పనిచేయుచున్న మున్నపోతులు క్షీణించియున్నవనియు వానిని బలపరుచుట ముఖ్యమనియు సర్కారువారభిప్రాయబడిరి. కోయంబుత్తూరులో జట్కాగుఱ్ఱములను బలముగల గుఱ్ఱములతో కలిపి మంచిసంతతిని బుట్టించియున్నారు.

మనదేశమందు మనకుగావలసిన ప్రతిపనియు గవర్నమెంటువారే చేయవలెనను దురుద్దేశము ప్రజలకుండుటచేత వృద్ధికిరాకున్నారు మఱికొన్నిసంగతులు పశువృద్ధియను శీర్షికతో వ్రాయబడినవి.

పాండుపుత్రులలోని సహదేవుడజ్ఞాతవాసార్థమై విరటునిపరికి.

క. తలుగులపొది యొక దెసబె।
య్యాలదామెన యొక్కవలన ననువైయుండ౯।
మొలమోపి పెక్కుచుట్లం।
బలుద్రాళ్ళ౯ జుట్టి గోపభావంబలరగ౯॥
బోయి,

క. నీపసుల గావబెట్టుము।
భూపాలకనన్ను నేనుబూనియరసిన౯।
గోపంక్తులు రుజవడవారు।
చేపవెన్నడును దప్పిఁచేప్పడ వెచట౯॥

గీ. తొఱగువోకుండ మొకములు గఱవకుండ।
బాఁడిదఱగకయుండ నాపాటిగొల్ల।
లిచ్చుమెచ్చంగ నీదృష్టి కెక్కఁగదుప.
నరయునేర్తు నన్నేలుము ధరణినాథ॥

వ. నాచేతంగ్రేపులు పురాణించుటంజేసి కొండొకకాలంబు నీకదుపులంబెనుతు నేనగునని కైకొనిన నాబోఁతు పంచితంబు మూర్కొనినను, బైగాలివీచినను గొడ్డునకైనం జూలునిలుచు నంగిడి, యదురు ద్రిక్కయను వానికి నాపేరు చెప్పినంజాలు మఱియును పసికివలయు తెఱంగెల్ల యె



ఱుంగుదు పశులం బఱికింప నియోగింపుముయని ప్రార్థించి యచ్చటనుండి గోసంరక్షణ మొనరించెను ఆమహానుభావుఁడే ధర్మరాజుతో యిట్లు చెప్పెను.

సీ. వంజలనైనను వలనేర్పడగనొక,
భంగిజేఁపఁగఁజేసి పాడిగొనగ।
బడుగులనైనను బాటించిపరికించి,
గోమునమై గండ్రకొవ్వుదేర।
దెవులుగొంటులనైన దీర్చి సంకటముల,
కోపిముందటి యట్లురూపు సేయ।
నజ్జులనైనను ననువైన వెఱవున,
ముట్టియంటగబట్టి కట్టివిడువఁ

గీ. బిదుకగదుపునేర్ప బెదురునావగనీరు।
మేపు గలుగునెడల మెలఁగవెలవ।
మెకము నరయుద్రుచ్చు మెలఁగినగొట్టంగ।
నేర్తుపసికి జాలఘూర్తునేను॥

పశువిద్య నెఱిగిన సహదేవుడు జగదుపకారార్థ మొకపశువైద్య గ్రంథమున్వ్రాసెను. దానిప్రాశస్త్యమును నేనుగొని యాడవలెనా? ఆగ్రంథమును నారయ యనుకవి తెలుగుజేసెను. తెలుగువారందువలన మిక్కిలిగా గోసంరక్షణము చేయుచుండిరి. ఇట్లుండగా రాజధానిస్థలమందుండి ముందుగా అచ్చు యంత్రములను స్థాపించిన అరవవాండ్రు కొందరు ప్రతి ఆంధ్రగ్రంథమును ఉల్లిపొరలవంటి కాగితముపై మానుప్రెస్సులలో ధ్వంసముగా వేయుటచేత నాశనముజేసినట్లె నీగ్రంథమును ధ్వంసముచేసిరి. వారిదాడి ప్రబంధములమీదికి వెడలినంతవరకు భాషానాశనమేగాని జంతునష్టము కలుగలేదు. ఇప్పుడీగ్రంథమును పాడుచేసి దమ్మిడీకి, కానీకి అమ్ముటచే నదికొని చదువుటకు వీలులేకయు తప్పులువెలయుటచే గలిగినప్రమాదము లనుభవింపజాలక తల్లడిల్లుచున్నారు.

నేను చిరకాలమునుండి నోరులేనిజంతువుల యుపకారమునకై నా శరీరమును వినియోగించదలంచి నేనొక్కడ నొకగోవును సంరక్షించినదా

నికంటె ననేకవేల ప్రజలకు వీలుగా నుండునట్టి గ్రంథమును ప్రచురింపదలంచితిని. ఆతలంపు సులువుగానే యుండియుండి చేయ మొదలుపెట్టినప్పుడు కష్టముగా దుర్జ్ఞేయముగా దుర్ఘటముగా దుస్సాధముగా దోచెను. పండితసహాయ ముపకరింపకపోయెను.

అంతట=

(1) ధన్వంతరినిఘంటువు
(2) రాజనిఘంటువు
(3) యూనానీశాస్త్రిము
(4) డిసీజెస్ ఆఫ్ కాటిలు
(5) వాచస్పత్యము

మున్నగు గ్రంథముల సహాయమును బొంది దానికిలోంగని యంశములు నిదివరకీవైద్యమందు ప్రసిద్ధిగానున్న గొల్లవాండ్ర ననేకులను పిలిపించి విచారించి యెట్లో కష్టపడి ఆఅరవమహానుభావులు చేసిన ధ్వంసమును కొంతవరకు తగ్గించి యీగ్రంథమును ముద్రించితిని. ఇప్పటికి నీగ్రంథము సరిగానున్నదనలేను.

ఈగ్రంథమును సంస్కరించుచు, యూనానీ, ఆంగ్లేయ, వైద్యగ్రంథములను పరిశీలించుచుండగా నిప్పటిరైతులకు తెలియదగిన పశువిషయకమైన సంగతులనేకములు గాన్పించినవి. వానినన్నిటినిదీసి వేరే గ్రంథముగా వ్రాసియుంచినాను. పరిశీలనము పూర్తియైనవెంటనే దానినిగూడ ముద్రించెదను. ఈగ్రంథమును చదువువారు వినోదార్థమునీగ్రంథమును వినియోగించక, యిందలియంశములను పరీక్షించి, యాజ్ఞానమును పశువులవృద్ధికై వినియోగింతురని దలచుచున్నాను.

ఈగ్రంథమునందు ప్రతిపద్యమునకు తాత్పర్యమువ్రాసి, గొన్నివ్యాధులకు నమ్మకమైన యూనానీచికిత్సలు చేర్చినాడను. పశువృద్ధిసాధనములను జేర్చినాడను. కాబట్టి పశువులున్న ప్రతిరైతు నీగ్రంథము తప్పక తనయింట నుంచుకోవలెను.

ఇట్లు
సజ్జనవిధేయుడు
నందిరాజు చలపతిరావు.

—౽—

## సహదేవ పశుశాస్త్రము

### విషయములు.


పశువృద్ధి 1
జంతువులు 9
వృషభలక్షణములు ,,
దుర్లక్షణములు 11
వృషభముల సామాన్యలక్షణములు 12
దొమ్మరోగ లక్షణము 13
దొమ్మకు చికిత్స 14
,, పథ్యము ,,
దొమ్మకు చూళ్లుచంకలు వేయుచోట్లు } 15
చలిదొమ్మకు చికిత్స ,,
పాలదొమ్మకు చికిత్స ,,
అతివిరేచనములకు చికిత్స 16
అరకతెవులుకు చికిత్స ,,
పారుటకు చికిత్స ,,
పొలకూనకు చికిత్స 17
పాలెక్కువైపారుటకు చికిత్స ,,
నెరిడెరోగలక్షణము ,,
నెరిడెకు చికిత్స ,,
తెలియనిరోగములకు చికిత్స 19
నల్లముసురుకు చికిత్స ,,
నల్లతెగులు చికిత్స 20
అరకదమునకు చికిత్స ,,
యూనానీ చికిత్సలు 21
అబ్బుపట్టుటకు చికిత్స 23
రొమ్ముపట్టుటకు చికిత్స ,,
బొడ్డెరికకు చికిత్స ,,
కడుపునొప్పికి చికిత్స 24
కడుపుబ్బునకు చికిత్స ,,
ఇరువాయికట్టుటకు చికిత్స 25
చికిత్సపరిమాణము ,,
వాతమునకు చికిత్స 26
యూనానీ చికిత్సలు 27
జంబుకవాతము 28
జంబుకవాతమునకు చికిత్స ,,
యూనానీ చికిత్సలు 29
తీటకు 30
యూనానీ చికిత్సలు 31
ఉంగిడికి చికిత్స 32
తలలోతీటకు చికిత్స ,,
అంగిడిముండ్లకు చికిత్స 33
ముకుబంతి చికిత్స ,,
వగుర్పుకు చికిత్స 34
గుండెవగర్పుకు చికిత్స ,,
పుచ్చినపుండుకు చికిత్స 35
పుండుదొలగుటకు చికిత్స 36
ఈచకాలికి చికిత్స 37
కాలువిరిగినందుకు చికిత్స 38
పోటుబోనందుకు చికిత్స ,,
నరముతెగినందుకు చికిత్స ,,
కాలికుంటుకు చికిత్స 39
గాలిపగలకుండుటకు చికిత్స ,,
మంత్రము ,,
మెత్తగాళ్ళకు చికిత్స ,,
కురుతుకు చికిత్స 40
చండికాలికి చికిత్స 41

మణుపుకాలికి చికిత్స ,,
సాధారణపు తెగుళ్లు 42
సెలతెవులకు చికిత్స ,,
ఈనుపులికి చికిత్స ,,
కల్లవాపుకు చికిత్స 43
కిక్కతెగులుకు చికిత్స ,,
కామెర్లకు చికిత్స 44
నీరుగారుకండ్లకు చికిత్స ,,
యూనానీ చికిత్సలు 45
ఆవిరికి చికిత్స 46
పువ్వులకు చికిత్స ,,
నిలువుకండ్లకు చికిత్సలు 45
నేత్రములయందు పుప్పిచచ్చుటకు 50
పువ్వుమానుటకు 51
దెబ్బతగిలినందుకు కంటిలో బుట్టిన తెలుపుకు ,,
రేచీకటి 52
కోయగండలులేక కండకాలుకు దుర్మాంసము పెరిగినందుకు ,,
కంటిరెప్పల వెంద్రుకలూడి అక్కడచిన్న మొటిమలుబట్టి అవి నేత్రములు మొసలు ముఖ నరకు అల్లుకొనియుండినచో 53
నేత్రము లెఱ్ఱబారినందులకు 54
దెబ్బతగిలినకంటికి తెలుపు బుట్టియుండినట్టయితే 55
గువ్వతెగులుకు చికిత్స ,,
చూలునిలుచుటకు 56
కొరనెలనీనినపశువుకు చికిత్స 57
పాలుచేపుటందు ,,
మావితిన్నదానికి ,,
తొలిచూలుదొప్పమ చికిత్స 58
దూడనుమరగుటకు చికిత్స ,,
పాలిచ్చుటకు చికిత్స ,,
ఆవుచేపుటకు చికిత్స ,,
చూలునిలువనిదానికి చికిత్స 59
దూడనుమరగనిదానికి చికిత్స 59
చేపనిపశువులకు చికిత్స 60
పృష్టితాకిపాలెండినపశువుకు చికిత్స 62
ఈనలేనిపశువునకు చికిప్స ,,
పశువులగజ్జితీటకు చికిత్స 63
దురదలకు చికిత్స 64
మావిపడుటకు చికిత్స 65
దున్నటకును పెరికివేయుటకు నుబలహీనమైన పశువునకు చికిత్స 66
అఱ్ఱుపుంటికి 67
పాడిచేపసరమునకు ,,
పుప్పిపంటికి చికిత్స ,,
పాదుగుపుచ్చుటకు చికిత్స 68
యూనానీ చికిత్సలు 69
వగర్పుకు చికిత్స ,,
తేలుపోటుకు చికిత్స 70
పాముకాటుకు చికిత్స 71
పాముఊదినందుకు చికిత్స 72
పేరురగని తెవుళ్ళకు ,,
తైలముతలకెక్కుట 73
చెవిలోనిపుంటికి ,,
సకలరోగములకు ఔషధము ,,
యూనానీ చికిత్సలు 74
ఔషధములకువిరుగుడు ,,
ఒడలుకాలినపశువునకు 75
కణుతులకు ,,



యూనానిచికిత్సలు ,,
చావుదూడ ఊడిపడుటకు 76
వాయువుకు 77
రొమ్ముదగ్గుకు 78
దగ్గుకు చికిత్స ,,
యూనానీ చికిత్సలు 79
పశువుల పరామరిక 80
సకలవిధములైనకడుపునొప్పి రోగములకు యూనానీ చికిత్సలు ,,
నీరుడుబంధించుట 81

# ఈ గ్రంథమందు వాడిన ఔషధులు.

## అ

| | |
|---|---|
| అడ్డసరము. | Adathoda Vasica. |
| అరదళము. | Arsenic Bisulphidum. |
| అల్లము. | Zingibera officinale. |
| అడ్యాలు. | Lepidium Sativum. |
| అరటిదుంపరసము. | Musa paradasika. |
| అమరసిలగంధము. | Sulpher. |
| అక్కలకఱ్ఱ. | Anacyclus Pyrethrum. |
| అడవిచమ్మగింజ. | Canavalia Virosa. |
| అనుములు. | Lablab Vulgaris. |
| అనపగింజ. | Phaseolus Radiatus. |

## ఆ

| | |
|---|---|
| ఆనపాకు | Lagenaria Vulgaris; Cuncurbito lageneria. |
| ఆడపులినెయ్యి. | Wild Tiger Ghee. |
| ఆరదొండాకు. | Capparis Horrida. |
| ఆవుపాలు. | Cow-milk. |
| ఆవుపంచితము. | Cow Urine. |
| ఆముదము. | Ricinus communis. |
| ఆవాలు. | Sinapis Ramora. |

## ఇ

| | |
|---|---|
| ఇంగిలీకము. | Hydra Rgyri Sulphuretum. |
| ఇందుప్పగింజ. | Strych nospotatorum. |

## ఉ

| | |
|---|---|
| ఉసిరిక. | Emblica officinalis. |
| ఉలవగుగ్గిళ్లు. | Dolichos uniflorus. |
| ఉత్తరేణాకు. | Achyranthes Aspera. |
| ఉమ్మెత్తవిత్తులు. | Dutheera alba. |
| ఉప్పుడుబియ్యము. | Boiled Rice. |
| ఉప్పు. | Salt. |

## ఎ

| | |
|---|---|
| ఎలుగుబంటినెత్తురు. | Blood of Bear, |

## ఏ

| | |
|---|---|
| ఏనుగుకాలిగోరు, | Elephant's nail. |

## క

| | |
|---|---|
| కరక. | Terominalia chebula. |
| కరిధూమము. | Lamp-black. |
| కొఱ్ఱలు. | Setaria Italica. |
| కడుగు. | Rice water. |
| కారింగువ. | Gardenia latifolia. |
| కల్లు. | Toddy. |
| కరకకాయపువ్వు. | Terminalia Chebula nower. |
| కస్తూరి. | Musk. |
| కొట్టుపసుపు. | Cosinium Felestratum. |
| కురంజివాము. | Cnidium duffusum. |
| కరకకాయ | Terminalia Chebula. |
| కోష్టు. | Costus. |
| కొడిసెపాల. | Wrightia antidysenterica. |
| కస్తూరిపసుపు | Curcuma Zedoaaria. |
| కుంకుమపువ్వు | Rottlera Tinctoria; Crocus Satious. |
| కర్పూరశిలాజిత్తు. | |
| కురవిందము. | Gardenia latifolia. |
| కందిపప్పు. | Cajanus Indicus. |
| కుంకుడుపప్పు. | Sapindus emarginatus. |
| కలబందరసము. | Alœ Vulgaris. |

| | |
|---|---|
| కరివేపాకు. | Bergera Kœnigii. |
| కొండగోంగు. | Cochlogpermum Gossypium. |
| కన్నెకోమలతీంగె. | Bœrhavia Stellata. |
| కామంచిపసరు. | Solaveem Rubrum. |
| కంపదుంప. | Areem Campanulatum. |
| కప్ప. | Frog. |

ఖ

| | |
|---|---|
| ఖర్జూరపుకాయలు. | Date Fruit. |

గ

| | |
|---|---|
| గంజాయిఆకు. | Cannalis Sativa. |
| గాడిదగడపాకు. | Aristolochia bracteata. |
| గురివిందాకుపసరు. | Abrus precasosices; Glycane-abrus. |
| గొర్రెపాలు. | Sheep milk. |
| గంటుబారంగి. | Clerodendron. |
| గ్రంధిబీడు. | Iron. |
| గోనెపట్టా. | Jute. |
| గానుగాకు. | Pongamia glalera. |
| గానుగవిత్తులు. | Seeds of ponganicia. |
| గొలిమిడాకుపసరు. | |
| గారముండ్లు. | Balavites Agyptica. |
| గోదుమపిండి. | Triticum Sativum. |
| గుంటకలగరాకు. | Elipta prostrata. |
| గేదెనెయ్యి. | She-buffalo Ghee. |
| గాడిదయెముక. | Bone of the ass. |
| గుంపెనవ్రేళ్ళచెక్క. | |
| గొడ్చిచేప. | Fish. |
| గచ్చాకురసము | Ginlandina Bonduc. |

చ

| | |
|---|---|
| చలిమిడిఆకు. | |



| | |
|---|---|
| చేపకొవ్వు. | |
| చేదుబీర. | Luffa Amara. |
| చౌరపీయి. | Dried fish refuse. |
| చింత. | Tamarindus Indica. |
| చెట్టుగుమ్మడిపండు. | |
| చిర్రికూర. | Amaranthes polygonoides. |
| చేకొణిదాకురసము. | Cadara Indica. |
| చిత్రమూలము. | Plumbargo. |
| చింతవిత్తులు, | Tamarind seeds. |

జ

| | |
|---|---|
| జిల్లేడుపాలు. | |
| జేగురురాయి. | Cluqtia patula. |
| జొన్నబంక. | Sorghum Vulgare. |
| జొన్నదంటు. | |

త

| | |
|---|---|
| తక్కిలిఆకు. | |
| తెల్లజిల్లేడు. | Calotropis gignatea. |
| తుపాకిమందు. | Gun-powder. |
| తమ్మినగడ్డ. | |
| తలవెండ్రుకలు. | Hairs. |
| తిప్పతీంగె. | Tinospoora cordifolia. |
| తెల్లవెణుతురువేళ్లు. | White Banser Konrh. |
| తమలపాకుచెట్టువేళ్ళు. | Chavica Betle. |
| తామరదుంప. | Nelumbium spedosum. |
| తెలికపిండి. | Jingily Cake. |
| తాడి. | Borassus flabelliformis. |
| తంగేడుచిగుళ్లు. | Cassia Auriculata. |
| తెల్లావాలు. | Sinapis glanca. |
| తెల్లకాచు. | |
| తారు. | |

| | |
|---|---|
| తేనె. | Honey. |
| **ద** | |
| దిరిశెనచెక్క. | Albizzia Labbek. |
| దానిమ్మపువ్వు. | Pomogrante flower. |
| దుప్పికొమ్ము. | Deer's horn. |
| దొండకాయలు. | Coccivea Indica. |
| దుష్టపాకు. | Dœmia Extensea. |
| దుష్టపువేళ్లు. | Doenica extensa |
| దూసరతీఁగె. | Coeculus Villosus. |
| దూలగొండి. | Tragia canvalina; Mucacea prusita. |
| దానిమ్మపండ్లు. | Punica Grantum. |
| దిరిసెనవిత్తులు. | Acacia speciosa. |
| దురిమిండియాకు. | |
| ధనియాలు. | Coriandrum Sativum. |
| దొంత్రవేళ్లు. | |
| **న** | |
| నాగసంపెంగగడ్డ. | |
| నాగముషిణి. | Tiliacora Acuminata. |
| నేలతాటిగడ్డ. | Galotropis procera. |
| నేరేడు. | Engeria Jambolana. |
| నీలిదుంప. | Indigo root. |
| నేలవాకుఁడు. | Solanum Jacquini. |
| నల్లమందు. | Opium. |
| నువ్వులపువ్వు. | Seshamum Indicum. |
| నిమ్మకాయ. | Lime fruit |
| నల్లజీర. | Nigella Sativa. |
| నేలతంగేడువ్రేళ్లు. | Cassia obtusa. |
| నేపాళపువ్రేళ్లు. | Jatropda Curcas. |
| నల్లమిరియాలు. | Black pepper. |
| నెయ్యి. | Ghee. |



| | |
|---|---|
| నేలవేము. | Andrographis paniculata. |
| నల్లేరు. | Vitis Cissus quadrangularis. |
| నూనె. | Oil-jengile. |
| నల్లజిల్లేడు. | Galotropis procera. |
| **ప** | |
| పెన్నేరుదుంప. | |
| పైడిప్రత్తియాకు. | Cjossypium Acuminatum. |
| పసుపు. | Curcuma longa. |
| పెద్దావపిండి. | Big Mustard seed. |
| పెద్దఉల్లిపాయ. | Onion. |
| పటిక. | Alum. |
| పక్షిరెట్ట. | Birds' faetus. |
| పిడకబూడిద. | Ashes. |
| పుల్లకడుగు. | Fermented rice water. |
| పుట్టమన్ను. | Earth of snake cave. |
| పిప్పలికట్టె. | Mimusops elengi. |
| పంచదార. | Sugar. |
| పందినేయి. | Lard. |
| పాలచెక్క. | Mimusops Hexandra. |
| పాదరసము. | Mercurry. |
| పిల్లిగడ్డ. | Viverra Civetta. |
| పిప్పలిమోడి. | Pipes Longum. |
| పొగాకు. | Nicotiana Tabacum. |
| పాలతుత్తము. | Zinci-sulphas. |
| పాపరపఁడు. | Citrullus Colocyuthis. |
| ప్రత్తిగింజలు: | Gossypium Herbabeum. |
| పోకచెక్కలు. | Arica nut. |
| పుచ్చా | |
| పేలపిండి. | |
| పుల్లతీఁగె. | |
| పొగడవిత్తులు. | |

## బ

| | |
|---|---|
| బూడిదగుమ్మడికాయ. | Benincasa cerifera cucurbita pepo. |
| బొమ్మజెముడుపాలు. | Euphorbia Antiquorum. |
| బావంచాలు. | Psoraliacoryliafolia |
| బూరుగుబంక. | Eriodendron anfractuosum Bombax Pentandrum. |
| బెండవేళ్లు. | Ahelmoschus escutentus. |
| బాడిదాకు. | Erythriva Indica. |

## మ

| | |
|---|---|
| మిరియాలు. | Pepper. |
| మోదుగుమాడ. | Butea frondosa. |
| మనుష్యమూత్రము. | Man's urine. |
| మణిశిల. | Arsenii Bisulphidum. |
| మురదాసింగు. | Plumti Oxidum. |
| మైనము. | Wax. |
| మాబీరాకుపసరు. | |
| మునగచెక్క. | Moringa. Pterygosperma. |
| మంచిబెల్లము. | Jaggery. |
| మైదాలకిడి. | |
| ముసాంబ్రము. | Aloes. |
| మేకచేదు. | Intestinal matter of goats. |
| మిండపసుపు. | |
| మిరపకాయలు. | Capsicum fruteseens. |
| మినుపపిండి. | Phaseolus Poxburghil. |
| మూరొక్కుండాకురసము. | Acalysha Indica. |
| మేకపాలు. | Goats' milk. |
| మలిమిడిగడ్డ. | |
| మేడివ్రేళ్లు. | Ficus Glomerata. |
| మెంతులు. | Trigonalla foenum grœcum. |



| | |
|---|---|
| ముష్టిచెట్టు. | Strychnos Nuxvomica. |
| మెగ్నిషియమ్. | Magnisium sulphate. |
| మాచికాయ. | Gall nut. |

## ర

| | |
|---|---|
| రేలవేరు. | Cassia fistula. Catharto carpus |
| రొయ్యలు. | Small fish. |
| రాతిఉప్పు. | Rock salt. |
| రేలాకు. | |
| రావిచెక్క. | Ficus Religiosa. |
| రాజనపుబిండి. | Corn flour. |

## ల

| | |
|---|---|
| లక్క. | Lacdye. |
| లవంగము. | Meristica Moschata. |

## వ

| | |
|---|---|
| విరిగిఆకు. | Cordio Sebesteria. |
| వెర్రిపుచ్చాకు. | Citrullus ciliatus. |
| వాడనేపాళపువిత్తులు. | Croton seeds. |
| వెలిగారము. | Rostlera tinctoria. |
| వెల్లుల్లిపాయలు. | Allium Sativum. |
| వెంపలివేళ్లు. | Tephrosia purpurea. |
| వరివెన్ను. | Paddy ear. |
| వాము. | Ptychotis ajowan. |
| వాకుడు. | Solanum Jacquim- |
| వావిలాకు. | Vitex trifolia. |
| వేపనూనె. | Margosa seed oil. |
| వేటకొవ్వు. | Lard of deer. |
| వేపాకు. | Azadirachta Indica. |
| వెదురాకు. | Bambusa Arundinacea. |
| వస. | Acorus calamus. |

### శ

| | |
|---|---|
| శొంఠి. | Dry ginger. |
| శొంఠిపొడుము. | Pulv Ginger. |

### స

| | |
|---|---|
| సీమసున్నము. | Chalk. |
| సుగంధి. | Sarisparilla. |
| సీసాపెంకులు. | Glass. |
| సాలామిశ్రి. | |
| సీసము. | Lead. |
| సైంధవలవణము. | Rock salt. |
| సబ్బు. | Soap. |
| సీమగుగ్గిలము. | Rosin. |
| సున్నము. | Lime. |

### హ

| | |
|---|---|
| హారతికర్పూరము. | Camphor. |

# పశువృద్ధి.

ముఖ్యముగా నీభరతఖండము ఇప్పుడేగాదు ఎప్పటికైనను వ్యవసాయమే ప్రధానవృత్తిగాగల దేశమనుట నిర్వివాదాంశము. ఈదేశపు వ్యవసాయ విషయములం దనేకవిధములుగా బశువు లుపయోగింపబడుట ప్రసిద్ధమైయున్నది. కాబట్టి యట్టిపశువుల యభివృద్ధిని గూర్చి మనము శ్రద్ధగలిగి యుండుట కర్తవ్యము.

హిందువులు గోవును పావనమగుజంతువుగానెంచి పూజచేయుదురు. ఇట్లుచేయుటకు కారణము కనుగొనదలచినయెడల హిదూదేశమందలి సారవంతమగు ప్రాంతములయందే పశువులయం దీభక్తిగలిగియున్నట్లు స్పష్టమగుచున్నది. పాంచాలదేశమందు నివసించుచుండిన పూర్వకాలపు ఆర్యులు గోమాంసమును భక్షించుటకుగాని గోవులను బలులనిచ్చుటకుగాని యెంతమాత్రము నిష్టపడకుండిరి. వారిజనసంఖ్య వృద్ధియై దేశమందు వ్యాపించిన కొలదిగోవులయొక్క విలువను గూర్చి చక్కగా గ్రహించి అప్పటినుండి గోవులను స్తోత్రముచేయ నారంభించినదేగాక గోమూత్రము గోమయములను పరిశుద్ధమయినవిగా నెంచుచుండిరి. వేదశాస్త్రములయందు గోహత్య పంచమహాపాతకములలో నొకటిగానెన్నబడుట మనము చదువుచున్నారము. ఈభరతఖండమునందు జనులు ఆకాలములోకంటె ప్రస్తుతమతి విస్తారముగానున్నారు గనుక గోవులయెడల భక్తిశ్రద్ధలప్పటికన్న యిప్పుడేయధికముగానుండవలయును.

ఇప్పటికిని యేదైననొక గ్రామములో తమయెదుట నొకగోహత్య జరిగినయెడల ఆహంతకులపైకిబోయి వారినిమర్దింప సిద్ధపడుదురుగాని పశువులకు పనికిమాలినట్టి చాలని మేతయు, మురుగునీళ్ళు త్రాగుటకిచ్చుటవలన నానాటికి కృశించి మృతినొందుట జూచుచున్నపుడు తమకుచేతనైనను అట్టిదురాచారములు జరగకుండనాపుటకు లేశమైనను ప్రయత్నము చేయుట కనబడదు. మరియు పశువుల గ్రాసమునకై యేర్పరచబడిన బీడులను వ్యవ

సాయముచేయుట కుపయోగించుట శాస్త్రచోదితముగాదు సరేగదా యుక్తముగాకూడ నుండదు. జనులు పశుగ్రాసమునకు యేర్పరచియున్న బీళ్ళనాక్రమించి వ్యవసాయము జేయుటకంటె జనాకీర్ణములుగాని ప్రదేశములకు బోవుటగాని లేక యితరవృత్తుల నవలంబించుటగాని మేలు. పశువులమేత కుపయోగించెడి గడ్డిపంట మొదలగునవి పండించవలయును.

మనదేశపుపశువులు నీరసముగానుండుటకు ముఖ్యకారణము పశువుల ఋతుసమయములయందు బలమైన ఆబోతుల నుపయోగించని లోపము తప్ప మరియొకటికాదు. దుర్బలమైనట్టియు, అంగవైకల్యము గలిగినట్టియు, సగము ఆఖ్తాచేయబడినట్టియు ఆబోతులను, ఆవులతోకూడ బీళ్ళలోవిడచి పెట్టుచుండుటవలన, నీరసమైనదూడలు పెయ్యలుబుట్టుటకు కారణమగుచున్నది. కాబట్టి పశువులకు బలమైన సంతానము గలిగించుటకై చక్కని ఆబోతులను సంగ్రహించుటలో మనముతగిన జాగ్రత్త పుచ్చుకొనుట యావశ్యకము. మనకు కావలసిన పశువులు బరువులాగుట మొదలైన పనులకా? లేక పాలిచ్చుటకా? యను విషయములను ముందుగా శ్రద్ధతో ఆలోచించి, ఆయా కార్యముల కుపయోగించునట్టి దూడలు పుట్టుటకు, తగినపశువులను జోడుచేయుటలో అర్హమగునేర్పాట్లు జేయుచుండవలయును. ఇట్టికట్టుదిట్టములను జేయుటవలన, ఎప్పటికిని గిత్తలవలెనుండునట్టియు, అంగవైకల్యము గలిగినట్టియు, ఇంకాయితర కారణములవలన నిరుపయోగమైనట్టియు, పశువులు లేకపోవును

పూర్వకాలమునుండియు మనలో కొన్నియాబోతులను గోవులను, దేవాలయమునకు మొక్కుబడులక్రింద సమర్పించు యాచారము గలిగియున్నది. పశుసంతతి నభివృద్ధిజేయు నుద్దేశముతోనే మనపూర్వులీ యాచారమును నియమించినట్లుతోచుచున్నది. అందుకు సందేహము లేదు. గొప్పమూపురముగల ఉన్నతములైన యాబోతులు దేవాలయములకు సమర్పించబడుటయు, అవిగ్రామములలో స్వేచ్ఛగా సంచరించుచుండుటయు, చిరకాలమునుండి జరుగుచున్నది. వీనితోనే గోవులు ఋతుసమయమున పొర్లుచుండు వాడుక. ప్రశస్తమగు వృషభములనే దేవళములకిచ్చుచుండిరి. అయితే ఇప్పుడా యాచారములడుగంటిన కారణముచే, వానినిప్పుడు కథల



వలె చెప్పుకొనుచుండవలసిన సమయముతటస్థించినది. మన పూర్వులు యభిప్రాయములు శ్రేష్ఠమైన వగుటచేతనే, మన దేశపుపశువులు బలముగలవనియు, పుష్టిగలవనియు, ప్రసిద్ధిగాంచుచుండెను. సంస్కృత గ్రథములయందు పెక్కుచోట్ల గోవులు పూర్ణకుంభములవంటి పొదుగుగలవనియు వృషభమును మహాదేవుడు వాహనముగా నుపయోగించుకొనుటవలన, మహాసత్త్వసంపన్నమనియు, వర్ణింపబడియున్నది. ఇంతటినుండియైనను శ్రేష్ఠమైన వృషభవములనుబెంచి, ఆబోతులుగావిడిచిపెట్టి వాటినిసంరక్షించుచు వచ్చినపక్షమున, మనపశువులతిశీఘ్రకాలములో తప్పక వృద్ధిబొందును. పశువులకు శ్రేష్ఠమగుదూడలు బుట్టుటకై, కావలసిన శ్రేష్ఠములగు వృషభములను వెదుకుటయందు అధికవ్యయమేమియు నవసరములేదు. కాని పైనిజెప్పినయట్లు చేయుటవలనగలుగు పశువృద్ధివలనమాత్ర మమితమగు లాభములదు. అచ్చువిడిచిన ఆబోతులను గంగిరెద్దులనుగా మార్చు ఘాతుకుల ప్రశంసయేల?

ప్రతిగ్రామమునందు శుభలక్షణముగల ఆబోతునొకదానినుంచి సంరక్షించుచున్నపక్షమున దానిఉపయోగ మాగ్రామమునకేగాక చుట్టుపట్లనుండు గ్రామములవారికిగూడ నుపయోగించును. ప్రశస్తమగు ఆబోతును సంగ్రహించి ఒకగ్రామములో నుంచదలచినప్పుడు అక్కడి మందలోనుండు నిష్ప్రయోజనములగు ఎద్దులను మరియొకచోటికి పంపివేయుటగాని లేక ఆఖ్తాచేయుటగాని జరిగించవలెను. మిక్కిలి పనికిరాని ఆవులనుకూడ మరియొకచోటికి మార్చివేయవలెను. ఒకగ్రామమందలి పశువులసంతానము నీరసముగానున్నప్పుడు, ఉన్నతమై బలముగల ప్రశస్తమగు వృషభముల నితరదేశములనుండి రప్పించవలయును. వేరువేరుజాతులు లక్షణములుగల పశువులసంయోగమువలన, మంచిసంతానములు గలుగవు. శ్రేష్ఠమగు వృషభములతో సంయోగమువలన ప్రశస్తములగు కోడెలుబుట్టినప్పుడు వానిని ఆబోతులుగాజేసి, గ్రామయజమానియొక్కగాని లేక సమర్థులగు ఆయూరిరయితులయొక్కగాని సంరక్షణలోనుంచి తగినయాహారమునిచ్చి జాగ్రతచేసి పశువులమందలతో విడచుచుండవలెను. అట్టిమంచి యాబోతులను మందలలోనుంచినపక్షమున, పశువులచిరకాలములో వృద్ధినొందుటయు, కాలక్ర

మమున యెచ్చటజూచినను బలమై శ్రేష్ఠమగు పశుసమూహమే కానుపించుచుండును.

పశుసంతతి యభివృద్ధినొందవలయునన్నచో, తగినయాహారములు, వానినుంచుటకు తగినశాలలు, శీతవాతాతపవర్షములనుండి సంరక్షించుటః యనునవి ప్రధానాంశములు. వేసవికాలమందు తరుచుగాను ఇతరఋతువులయందు రోజుకు రెండుసార్లును దప్పిదీర్చుటకయి నీళ్లుబెట్టుచుండవలెను. మురికినీళ్ళ కుండ్లవద్దనుగాని చెరువులయందుగాని పశువులకు నీళ్లుబెట్టుటవలన అంటురోగములు సంభవించును. పశువులకు సంవత్సరమంత ఒక్కతీరుననే మేతబెట్టుచుండుటకై, సమృద్ధిగా దొరకునప్పుడే గడ్డిని జాగ్రత్తపర్చియుంచవలయును. పశువులకెల్లప్పుడు ఒక్కతీరుగానాహారపానీయములిచ్చుచుండుటవలన జీర్ణకోశములు చక్కనిస్థితిలోనుండి పశువులకు రోగములు లేకుండజేయును. మేతకుపయోగించు గడ్డి, చెత్తమొదలైనవి మంచివికానియెడల, రోగము నుత్పాదించును గనుక మేతవిషయములో నతిశ్రద్ధతో పనిజేయవలయును.

తనకును తనకుటుంబమునకును చాలినంతయాహారమును సంపాదించుకొనశక్తిలేని వ్యవసాయదారుడు, తనపశువులను సంరక్షించగలడనుట నమ్మతగినదికాదు గాని బుద్ధివినియోగించి, గినీగడ్డి మొదలయినవానిని నాటినయెడల అధికశ్రమ యవసరములేకుండనే కావలసినంతగడ్డిని జాగ్రతచేసికొనవచ్చును. ఎరువువేయుట, నీరుపెట్టుట, మొదలగుబాధ లక్కరలేకుండా ఈగడ్డిని పొలములగట్లపైన నాటిపెంచవలెను. ఇట్లు పొలములమధ్యవేయబడు గడ్డి వృధాగానుండకుండ ఈగడ్డిని నాటి ఉపయోగకరములుగ జేసికొనవచ్చును. ఈగడ్డి తినుటవలన పశువులకు బంచిబలమును గలుగును గనుక సమృద్ధిగాపండినప్పుడే దీనిని సంగ్రహించియుంచుకొన్నచో క్షామదినములయందు పనికివచ్చును. ఇట్లు పశువుల నభివృద్ధిజేసికొనుటవలన రయితునకు చక్కనిలాభము గలుగును. శ్రేష్ఠమయిన పశువులుండినపక్షమున కొద్దికాలములో నధికమగుపని జేయుటకు వీలుగలుగును.

దేహదార్ఢ్యమువలె సమృద్ధిగాపాలిచ్చుటకూడ వంశపరంపరగా వచ్చునదేయని జ్ఞాపకముంచుకొనవలయును. గనుక పాలిచ్చెడి పశువులకు



ను భారవహన యోగ్యములగు పశువులకును మేతబెట్టి సంరక్షించుటలో వేరువేరుగానుంచి వేరయాహారముల నిచ్చి పెంచుచు రావలెను అనగా ఒక్కమనుష్యుడు రెండువిధములగు పశువులను సంరక్షించలేడుగనుక యేదోయొకమోస్తరు పశువులను సంరక్షించి వానివలన గలుగు ఒక్కఫలమును మాత్ర మభిలషించుట యుక్తమైయుండును. ఈపద్ధతి నవలంబించినయెడల నానాటికి పశువులువృద్ధియగును. పాలపశువు లధికముగా పాలిచ్చుటయును బరువు మోయుపశువులు చక్కని దేహదార్ఢ్యము గలిగి చాలాకాలమువరకు పనిజేయుగలవియగుటయు కూడ తటస్థించును.

అధికమగుపాలిచ్చు పశువులకు సన్నపాటిమెడ, ఉన్నతమగుపృష్ఠభాగము, పొట్టిగసన్నగనుండుకాళ్ళు, కుంచెగలపొడుగాటి తోకయు గలిగియుండును. మరియు సాధుత్వము అందమగునడక, అధికమగుఆహారము, ననునీలక్షణములు కూడ గలిగియుండును. ఇట్టిపశువులను వృద్ధిచేయగోరినపక్షమున వానితో సమానమగుయెత్తు అవయవపరిమాణముగల వృషభమునే జతచేయవలయును గాని గొప్పయెద్దులను జతపర్చినచో ఆవు చిన్నదగుటచే ప్రసవసమయమున ఈనలేక విస్తారముగా శ్రమపడవలసివచ్చును.

పాలపశువులు శీతోష్ణస్థితులయొక్క న్యూనాధిక్యములనుబట్టి బలహీనములగును. కాబట్టి వానిని సదుపాయముగానుండుసాలలోనుంచి సంరక్షించవలెను. పగలు యెండ అధికముగానుండు సమయమున చల్లనినీడగలచెట్లక్రింద వానినికట్టుచు రాత్రివేళలలో కొంతసేపటివరకు పిడకలు గుగ్గిలము సాంబ్రాణిమొదలగువాని పొగనుబెట్టి దోమలబాధ కలుగకుండ జేయవలయును. మనుష్యులునివసించు యిండ్లవలెనే పశువులసాలలుకూడ అతిశుభ్రముగా నుంచవలయును. మరియు యెండ చలి గాలి వర్షము తేమ చెడువాసన వీనివలన మనుజులకు బాధకరముగానుండు యిండ్లను పాలిచ్చుపశువులనుంచుటకై వినియోగించకూడదు. ఏలయనగా ఇట్టిబాధలతో దేనివల్లనైనను పాలు తగ్గిపోవును. బరువులాగుట కుపయోగించబడు ఎద్దులకు ఎంత వర్షము గాలి తగులుటవలన శరీరము గట్టిపడి బలముగలవియగును.

పాలసావు మొదటియీత యీనినపిమ్మట పదిపదనొకండుమాసములవరకుగాని రెండవయీత యీనుటకు ముందొకమాసమువరకుగాని పాలి

చ్చుచుండును. ఇందువల్ల ఆవులు చాలకాలమువరకు పాలిచ్చుటకలవాటు పడును. ప్రతిపర్యాయము పాలు పూర్తిగా పితికినపిమ్మటనే దూడను విడచుచుండవలయు. ఇట్లు చేయుటచే పాలధికముగ చేపును. రోజునకు మూడునాలుగు పార్లుగాని లేక ఉదయము సాయంకాలముగాని పాలు పిదుకుచుండవలయును. పాలుపిదుకు మనుష్యుడును, వేళయు నొక్కరీతిగనే ఉండవలయును గాని మార్పు గలుగకూడదు. పాలు పితికినతరువాత ప్రతిదినము అర్ధమపక్షమొక్క సారియైనను పొదుగుకు ఆముదము చరుముచుండవలయును. పాలుపిదుకుసమయమున, ఆవుకిష్టమగు తెలగపిండిగాని, ఉప్పుగాని, బెల్లముగాని తినుటకిచ్చినయెడల నెమ్మదిగను అధికముగను పాలిచ్చును. పాలు అధికముగను మధురముగానుండగోరినయెడల ఆవుకు బెట్టు యాహారములో తెలగపిండియు బెల్లమును చేర్చుచు దాణాపెట్టినపుడు దానికి నాలుగురెట్లనీళ్ళుగలిపి పెట్టుచుండవలయు. సూర్యోదయము కాకముందు పశువును బీడులో మేతకు విడచిపెట్టుటవలన కూడ పాలధికముగ నిచ్చును.

ఆవుకు బెట్టుమేత దానియెత్తులో పదియవభాగముండవలయును (ఆవుభారము 600 పౌండ్లున్నయెడల 60 పౌండ్లు తూనికగలమేతనియ్యవలెను) అయావిచ్చుపాలు ఇరువదవభాగము తూనికగలదై యుండవలయును మనదేశపు వ్యవసాయదార్లు ఈరీతిగా మేతబెట్టలేక పోవుటచేతనే పశువులలో ననేకలోపములు గలుగుచున్నవి. పశులకుబెట్టు మేతలోనేదైనను మార్పుగలిగినప్పుడు అనగా ఎండుగడ్డిపెట్టుచుండుకాలములో పచ్చిగడ్డి పెట్టవలసివచ్చెనా ఎండుగడ్డితోకూడా పచ్చిగడ్డిని కొంచెము కొంచెముగా చేర్చి పెట్టుచుండవలయునుగాని అకస్మాత్తుగా మార్పుగలిగినయెడల పశువులకు రోగముగలుగుటయేగాక కొన్నిసమయములయందు మరణముకూడ సంభవించును. పశువులశాలలో సైంధవలవణపుబండ (rock of rock-salt) నుంచవలయును దానిని ఆవులు సదా నాకుచుండుటచే రోగము రాకుండనుండును.

ఆబోతులవిషయములో నింతజాగ్రత యవసరముండదు. వానినికూడ తక్కిన యెద్దులతోనే కలిపియుంచి వానితో సమముగా మేతనిడిన చాలును. అవి విస్తారముగ బలిసినప్పుడుమాత్రము వానిశరీరమునకు కొంతవ్యాయామము గలుగజేయవలయును. యెద్దులు పనిజేయుసమయములయందు ఆవులతో సమానముగా మేతబెట్టవలయును. తక్కినవేళలయందు బీళ్ళలో తిరిగిమేసిన చాలును. అవిశెపిండి అచ్చులు నువ్వులపిండిఅచ్చులు వేరుశనగపిండి అచ్చులు ఆవులకు తగినయాహారపదార్థముగా నుపయోగించును. ఆబోతులకును యెద్దులకును ఆవపిండి అచ్చులు శ్రేష్టముగానుండును.



అధికముగా వర్షములు కురియునప్పుడును మిక్కిలి చలిగా నున్నప్పుడు పనిజేయుయెద్దులను కూడ శాలలోనే ఉంచవలయును. ఈవిషయమైన ప్లానులు గోసంరక్షణమను గ్రంథమందుగలవు. వెల 8 అణాలు. ప్రతిజంతువు నుంచుటకు 10 అడుగులు పొడువు 5 అడుగులవెడల్పు 10 అడుగులయెత్తును గల స్తలముండవలయును. 50 అడుగుల పొడువును 20 అడుగుల వెడల్పునుగల పశువులశాలలో రెండువరసలుగా ఇరువదిపశువులనుంచుటకు వీలగును. ఈరెండువరసలకు పశువులమూత్రమును పైకిబోవునట్లుజేసి, బయటకట్టబడిన నొకదానిలో చేర్చినదానిని పొలములకెరువుగా నుపయోగించవచ్చును. ప్రతిదినము పేడతీసి, శాలకడిగి శుభ్రముగానుంచవలయును. ఆవులును దూడలును, తక్కినపశులతో కలియక వేరుగా నుంచవలయును.

రక్తవిరేచనములు గొంతుపుండు నల్లజాడ్యము మొదలగు రోగములప్పటప్పటికి పశువులలోబుట్టి వానిని విస్తారముగ నశింపజేయును. ఇందుకయి యిటీవల Imperial Bacteriologist చే ప్రచురపర్చబడిన పత్రిక ముక్తేశ్వరములో స్థాపించబడిన వైద్యశాలయందు పశువులకు జాడ్యములు రాకుండజేయుటకయి ఔషధములు తయారుచేయబడినవనియును వానిని ప్రతిపరగణాలోనుండు ఉద్యోగస్తులకు ఉచితముగా సప్లయిబడుచేయబడుననియును ఆయవుషధములు వైద్యశాలలో తరబియ్యతుకాబడిన వెటిరనెరి ఆసిస్టంటు పశువులదేహములలోనికి పిచకారీ చేయుదురనియును తెలియపర్చియున్నారు. కాబట్టి ప్రతిపల్లెయందును గ్రామమునందునుండు విద్యాధికులీవిషయమును ఆక్కడిరహితులకు బోధపర్చినయెడల తమపశువులీ రోగబాధల బొందకుండ జేసికొందురు.

పైనుదహరించబడిన రోగములలో నేదైనను సంభవించినతోడనే

అచ్చటికి సమీపగ్రామములయందుండు వారీసంగతిని డిస్ట్రిక్టు లేక తహశ్శీల్ అధికార్లకుగాని వెటరినెరి సూపరింటెండెంటుకుగాని తెలియపర్చవలయును. వెంటనే ఆ వె॥ సూ॥ తనతాబేదారు నొకనిచేత ఆఔషధము నిచ్చి రోగముబుట్టినచోటికి పంపును. ఆతను అప్పటికి రోగముతగలని పశువులకు రోగము తగలకుండుటకై పిచకారీచేయును. ఈయుద్యోగస్థుడు దొరతనమువారి నవుకరుగనుక ఎవరివద్దనుండిగాని యేవిధమైన బహుమానములను పుచ్చుకొనగూడదు. ఆయాగ్రామ యజమానులు పాఠశాలల ఉపాధ్యాయులు మొదలగువారా యాగ్రామములలోనుండు రయితులకీ యవుషధములనుగూర్చి తెలియజేసినయెడల దేశమునకు మహోపకారము జేసిన వారగుటయేగాక, పశువులను బాధనుండి విముక్తిజేసినపుణ్యమును సంపాదించ గలుగుదురు ఇందువలన వ్యవసాయదార్లకును వారిపశువులకును క్షేమారోగ్యములు గలుగజేసినవారగుచున్నారు.

## చతుర్థముద్రితము.

మూడవముద్రణమందలి ప్రతులు నాల్గుసంవత్సరములక్రిందనే వ్యయమైనను ప్రపంచవినాశన మొనర్చిన యీభయంకరయుద్ధముచే కాకితముదొరకుట కష్టమగుటచేత నీగ్రంథమును తిరిగి ముద్రింపలేకపోతిమి.

మేము మొదట నీగ్రంథమును ముద్రించిన దినములలో మనదేశమందు పశుచికిత్సాశాలలు లేనేలేవు. ఇప్పుడు మహాజనుల నిరంతరప్రయత్నమువలన దయార్ద్రహృదయులై గవర్నమెంటువా రచ్చటచ్చట పశుచికిత్సాశాలలు నిర్మించినారు వారికి మనకృతజ్ఞతను జూపుచు పశువులే యావద్ధనముగా జీవనసాధనముగా నెంచు నీదేశమునకీ స్వల్పనక్షత్రప్రాయమగు పశుచికిత్సాశాలలు చాలవని మహాజనులు నివేదించవలయును.

పల్లెటూరివారు తమకుదగ్గరగానున్న పశుశాలలకు రోగముకలిగిన పశువులను బంపిగాని ఆయాడాక్టరులను రప్పించిగాని పశువుల సాంక్రామికవ్యాధులాపించవలయును. ఇంగ్లీషువైద్యము, తెలుగువైద్యములకు భేదములేదని తెలుపుట యనావశ్యకమని తలంచితిమిగాని కొందఱి కుపయోగకరముగా నుండునని యెంచి ఇందలి తెలుగుమూలికలను ఇంగ్లీషుపేర్లను చేర్చితిమి. బజారులలోదొరకు నీవస్తువులను వాడి పశువులకారోగ్యము గలిగించితిరేని గ్రంథకర్త శ్రమదీరును.

# సహదేవపశుశాస్త్రము.

ఉ. దేవసమానుఁడైన సహదేవుఁడు గోవులకున్ హితంబుగా।
బావనమైనవైద్యము శుభస్థితిఁ జేసెను దానికి న్మహా।
దేవు వరప్రసాదమునఁ దెన్గునఁ జెప్పఁదొడంగితి న్భవిం।
గావఁగ సత్కవీంద్రుఁడ నఖండచరిత్రుఁడ నారనార్యుడన్॥

తా॥ దేవతలతో సమానుడును, పంచపాండవులలో నైదవవాడునగు సహదేవుడు పశువుల బాగునకై మంచివైద్యమును జేసెను. ఆయన జేసిన సంస్కృతగ్రంథమున కీశ్వరానుగ్రహమువలన జగత్సంరక్షణకై మంచివ్యాపారముగల నారన అను పేరుగల కవినగు నేను తెనుగున జెప్పదలచియుంటి.

## 2 జంతువులు.

ఇచట గోవులనగా ఆవులు, ఎద్దులేగాక పశువులన్నియు అనగా దున్నలు, గేదెలు, గుఱ్ఱములు, మేకలు, గొఱ్ఱెలు, మొదలగునవి యని గ్రహించవలయును.

ఈగ్రంథమందు చెప్పబడు చికిత్సయందు ఔషధముల మోతాదులు ఆయాజంతువుల పెద్ద, చిన్న, వయస్సెక్కువ, వయస్సుతక్కువ మొదలగు తారతమ్యములంబట్టి మార్చుకొనవలయును. కాని తరుచు జంతుభేదములను బట్టి చికిత్సలకు భేదముండదు.

## 3 వృషభలక్షణము.

మృదువులై కలిసియుండి ఎఱ్ఱనగు పెదవులును, సూక్ష్మమగు పొత్తికడుపును, ఎఱ్ఱనిదౌడలు, నాలుకగలిగి సన్నములై మృదువులై వాలిపోక

విలచియున్న చెవులును, మంచి కడుపును, స్పష్టమగు పిక్కలును, ఒకదానితోనొకటిగలసి యెర్రనైన డెక్కలును గలవియు, విశాలమగు వక్షస్థలమును గొప్పమూపురమును, నునుపై మృదువై సూక్ష్మమైయున్న చర్మమును రోమములును గలిగి ఎఱ్ఱనై సన్నమైన కొమ్ములును, సన్నమై భూమికి తాకుచుండు తోకయును, గొప్పవిశ్వాసమును గలిగి సింహమునంటి ముందుజెబ్బలు, పలుచని సూక్ష్మమగు గంగడోలును మంచినడకయు గల వృషభము శ్రేష్ఠము.

ఎడమవైపునదిగియుండి ఎడమపార్శ్వమందుగలసుడి వృషభమునకు శుభప్రదము. లేడిపిక్కలవంటి పిక్కలును మంచివి. వైడూర్యము మల్లెపువ్వు నీటిబుడగ అను వీనితో సమానములగు నేత్రములును స్థూలమగు రెప్పలును బద్ధలుగాని మడమలును గలయెద్దు బరువుమోయుటకుమంచిది. ముక్కుమీద మడతలుండి పిల్లిమొగమువంటి మొగముగలిగి మొగమొకవైపున తెల్లగనుండి కలువలతోను పద్మములతోను లక్కతోను సమానమగురంగు గలిగి మంచితోకగలిగి గుఱ్ఱమువలెనె పరుగుత్తువృషభము శ్రేష్ఠము. మేకవంటికడుపు వ్రేలాడుబీజములు సంక్షిప్తమైన వక్షస్థలముగలది బరువుమోయుచు గుఱ్ఱమువలె వేగముననడచును. తెల్లనిరంగును పచ్చనికన్నులు ఎఱ్ఱనికొమ్ములు ఎఱ్ఱనికోలుకులు పెద్దముఖము గల వృషభమునకు హంసయనిపేరు. అది దానినేలువారికి శుభమునిచ్చును. మరియు మందకు వృద్ధినిచ్చును. నేలనంటుతోకయు వతుముక్రింద ముందు కాళ్ళమధ్యస్థలమును కన్నులు మూపురమును ఎరుపుగలది ఏలినవానికి ఐశ్వర్యమొసంగును. ఒకకాలు తెల్లనై శరీరమంతయు వేరొకరంగుగల యెద్దు గొప్పఫలమిచ్చును. శ్రేష్ఠమగు తెల్లరంగుగలిగి మిశ్రవర్ణము గలదియును, మంచిదే. వృషభము కారణములేక యరచిన శుభమగును. ఈగలచేత కుక్కలచేత మిక్కిలి అడ్డగించుకొనబడెనేని సువృష్టిగలుగును. గోవులు, ఇంటికివచ్చుచో అంబాధ్వనులుజేయునేని మందకు వృద్ధిగలుగును. తడసినశరీరమందు పులకరించిన రోమములుగలిగి సంతోషముగల గోవులు మంచివి, - గేదెలకునిట్లె.



## 4 దుర్లక్షణములు.

గోవులు దీనములైయుండిన రాజునకశుభము, తమపాదములచే భూమినిద్రవ్వుచుండిన యజమానునికి రోగభయమును మృత్యుభయమును గలుగును. నల్లనైనది బూడిదెరంగుగలది లేక ఎఱ్ఱనైనది ఒడలు పూసినది పిల్లికన్నులుగలదియు నగు నెద్దు దానమువలన బ్రాహ్మణునికి సంప్రాప్తమైనచో అశుభకరము. కాడిబూన్చునపుడు బారడనుండితీయునట్లు కాళ్లు దీసినడచినను పొట్టిమెడయును, భయముచేకపలుకన్నులును, గలిగిన వెన్నుముల్లు మీదికగపడిన అట్టివృషభములు బరువుమోయ నర్హములుకావు. నీళ్ళోడుచు నెరుపుగలిగిన నేత్రములుగలవియు నెలుకకన్నులువంటి కన్నులుగలవియు నగు నావులశుభమునిచ్చును. కదలుచుండు కొమ్ములు, ముక్కును గలిగి, కాకిరంగు, గాడిదెరంగు, గలిగి, పది, ఏడు, నాలుగు పంతములు గలవియును వంగిన ముఖముగలిగి కొమ్ములులేనివియును, పల్లమయిన వీపు గలవియును, పొట్టివయి లావయిన కంఠము, గలిగి సూక్ష్మమగు నడుము, బద్ధలైన డెక్కలును కపిలవర్ణమయి మిక్కిలి పొడవైన నాలుకయు గలిగి కాలిగుత్తులు మిక్కిలి సన్నమై, మిక్కిలి లావయిన మూపురము, చిక్కియుండి ప్రమాణముకంటె నెక్కువగాని శరీరమునుగల గోవులు మంచివి కావు. ఈలక్షణములు వృషభములకును గూడవు. స్థూలములును వ్రేలాడునవియును, నగు వృషణములుగలయెద్దు మంచిదికాదు. ముందరిజెబ్బ మధ్యమున నరములు గాన్పించునట్టియు, గండస్థలముల నరములు బయల్పడియుండునట్టియు, శిశ్నము మూడుగుంపులు గలిగి యుండునట్టియు, పిల్లికన్నులు, కపిలవర్ణము, నల్లనికన్నులు గలిగియుండునట్టియు, వృషభము బ్రాహ్మణుల కుపయోగముగాదు. నల్లనియు పెద్దవియును, తొలువులు, నాలుకయు గలిగినది విశేషముగ నిట్టూర్పించునదియగు వృషభము, మందల నశింపుజేయును, తరుచు పేడవేయునదియు, కొమ్ములచివర నుండవలెనుండునదియు, తెల్లనిరంగుగల కడుపును, నల్లనిదిగాని ఎర్రనిదిగాని తక్కిన శరీరమును గలిగియుండు వృషభము తనయింట బుట్టినదైనను మందకు నాశనకరము గావున దానివిడువవలయును.

## ౫ వృషభములకు సామాన్య లక్షణములు.

వృషభముయొక్క మొగముకొలతకంటె నాలుగు రెట్లు కడుపు చుట్టుకొలత, మొగముకంటె మూడురెట్లు మూపరిడెక్కలు మొదలు మూపురమువరకు, ఎత్తుసాపు ముఖముయొక్క మూడున్నర కొలతగలిగియుండును. ఏడడుగుల పొడవును, పైనిచెప్పిన లక్షణములునుగలిగి బొడ్డు కదులుచుండి మందగమనము గలిగి బలువు లెస్సగా మోయునదియై సుందరములైన యవయవములుగలిగి ఇతరవృషభములను ధిక్కరించుచు బలసియున్న యెద్దు శ్రేష్ఠమైనదియు, పూజనీయమునగును. ప్రతిదినము ముప్పదిమైళ్ళు నడచునదియు, తొమ్మిదడుగుల పొడువుగలిగి మిక్కిలి దృఢమైనదై మంచి మొగము పెదవులుగల యెద్దు ప్రశస్తము. వృషభముయొక్క దంతము లెనిమిది నాలుగు సంవత్సరములు వచ్చువరకు పూర్తియగును. ఐదవసంవత్సరమున కదలి యూడును. ఆరవసంవత్సరమున వానిదగ్గరదంతములూడి వచ్చును. ఏడవసంవత్సరమున వానిదగ్గరదంతములూడి వచ్చును. ఎనిమిదవయేట వాని మధ్యదంతములూడి వచ్చును. నల్లని, పచ్చని, తెల్లని, ఎఱ్ఱనిరంగులుగలిగి వరుసగా నాల్గవసంవత్సరము మొదలు రెండేసిపండ్లూడి వచ్చును. లొటిపిటను, వృషభమునకువలె వయస్సు తెలియనగును. వృషభములకును లొట్టియలను ముక్కునకు త్రాడుబొడిచి శిక్షించదగును. తీక్ష్ణమైన ఏడు ఇనుపముండ్లుగల దంతెనచే వీనిపేడ ప్రతిదినము దీసి వానినిగట్టెడిస్థలమును శుద్ధిజేయవలయును. మనుష్యులను పశువులను దెబ్బలచే శిక్షింపవలెను. సేనయందలి ఏనుగులు, గుర్రములు, వృషభములు, లొట్టియలు నిత్యమును శిక్షింపకుండిన పూర్వాభ్యాసమును మరచిపోవును. ఇవి బరువుమోయుటకై శ్రేష్ఠములు. బండ్లు వర్షాకాలముదప్ప తక్కినకాలములయందు మిక్కిలి బరువు మోయుట కుపయోగించును.

క. దేవతలు మర్త్యమున మను।
జావలిబుట్టించి వారి కమృతముగురియం।
గావడి సురభి కమరుల
గోవులబుట్టించిరట్టి గోధనమునకున్॥



తా॥ దేవతలు మనుష్యలోకమున మనుష్యులను సృజించి వారికి అమృతమిచ్చుటకై యుద్దేశించి కామధేనువువలన దేవతలు గోవులనుబుట్టించిరి ఆగోవులకు (పైపద్యములతో సంబంధము)

క. భావించి యమరనిష్టము।
గావించగబుణ్యమగును గలియుగమందున్।
గావున వైద్యముక్రియతో।
జీవధనంబునకునెరిగి జేయుడుమనుజుల్॥

తా॥ ఆలోచించి ఇష్టముచేయుటవలన బుణ్యముగలుగును గనుక ఓమనుష్యులారా! ఈకలియుగమందు పశువులకు చికిత్సను క్రియచేత చేయుడు.

క. రోగము గోవునకొదవిన।
వేగంబునమందులెరిగి వివరముతోడన్।
బాగుగబెట్టుడు పసికిని।
వేగమెరోగములుమాని వృద్ధింబొందున్॥

తా॥ పశువునకు తెగులువచ్చినవెంటనే వివేకముతో మందు తెలిసి ఆపశువునకు బెట్టుడు. అందువలన రోగమువదలి పశువు వృద్ధిబొందును.

## దొమ్మరోగ లక్షణము.

క. దొమ్మైన గోగణంబులు।
నెమ్మదికడుపుబ్బువణకు నీరుగబారున్।
గ్రమ్మరనూరుపువిడచును।
సమ్మదిమరి నేలకొక్క జామునవ్రాలున్॥

తా॥ దొమ్మవచ్చిన పశువులకు కడుపుబ్బును, వణకుపుట్టును, పలచగాపారును, ఒగర్చును, ఖులాసాచెడి నేలబడును.

క. మేతచెడు నెమరువెట్టదు।
చేతయుడుగు ముక్కుతడియు చెమటయునణగున్।
రీతిచెడి నల్లబడునొగి।
నీతెరగుననుండుదొమ్మ లెరుగుడుపసికిన్॥

తా॥ దొమ్మవచ్చినపశువు మేతమానును, నెమరువేయదు, కదలకపడి యుండును, ముక్కుతడియు, శరీరమున చెమటయు లేకుండును. మామూలు రంగుమాని నల్లబడును. దొమ్మతెగు లెరుగురీతియిది.

## దొమ్మకు చికిత్స.

క. మునుత్రిఫలత్రికటుకములు।
ననుపానము చింతపులుసు నమరికతోడన్।
విను మెనుపపేడరసమును।
ననువుగ దానిడినదొమ్మ లప్పుడెమానున్॥

తా॥ (కరక-తాడి-ఉసిరికలు) ఇవి త్రిఫలములు. (శొంఠి-పిప్పలి-మిరియాలు) ఇవి త్రికటుకములు.

ఇవి చింతపులుసును గేదెపేడరసము వీనితోనూరి కాచి పోసినచో దొమ్మ వెంటనే మానును.

## మఱియొక క్రియ.

క. భల్లూకపురక్తముతో।
గల్లుప్పును శొంఠిపొడుము గరిదూపంబున్।
నల్లనిమేకలమూత్రము।
దెల్లముగా బెట్టదొమ్మ తెవులున్ మానున్॥

తా॥ ఎలుగుబంటినెత్తురు, ఉప్పు, శొంఠిపొడుము, కరిదూపము, నల్లమేకనీరుడు, కలిసిపోసిన దొమ్మతెగులు మానును.

## ఇందుకు పథ్యము.

గీ. నీరుద్రావకుండ నిబ్బరముగనుంచి।
కాకనీరుద్రావ గరుణబోసి।
కొఱ్ఱగంజికాచి కొమరొప్పబెట్టిన।
జూడవలదు దొమ్మ సురిగిపోవు॥

తా॥ దొమ్మరోగముగల పశువును, చలినీళ్ళు త్రాగనియ్యక వేడినీరును కొఱ్ఱగంజియు బోసినయెడల సందేహము లేకుండా దొమ్మపోవును.



## దొమ్మకు చూళ్ళుచుంకలువేయు చోట్లు

క. బరియొముక సందుదాపల।
నురమున వాలమ్ముక్రింద నొగిముక్కుపయిన్।
గురితప్పక చూడినచో.
నరయంగా దొమ్మమాని యప్పుడుకుదురున్॥

తా॥ ఎడమప్రక్క యెముకసందున, వక్షస్థలముపైని, తోకక్రింద, ముక్కుమీద, నిదానముగా కాల్చినయెడల, దొమ్మమానును.

## చలిదొమ్మకు చికిత్స.

క. మానెడు సోలెడు గిద్దెడు।
దానకముగ నావు పంచితంబునుగూడన్।
మానుగ గడుపునబోసిన।
ధేనువులకు శీతదొమ్మ తీవ్రంబణగున్॥

తా. ఆవుపంచితము మానెడు, సోలెడు, గిద్దెడు వ్యాధియొక్క యెక్కువ తక్కువల ననుసరించి పోసినయెడల శీతదొమ్మ అణగును.

## పాలదొమ్మకు చికిత్స.

గీ. పాలుగుడిచి యొడలువాడియు డస్సియు।
నున్నక్రేపులకును నొప్పుగాను।
గలిజెరాకుపసరు కలియు పెన్నెరుగడ్డ।
బెట్టచుల్కనగును నిట్టలముగ॥

తా॥ పాలుత్రాగి శరీరము వాడిపోయి అలసియున్న దూడలకు, గలిజేరాకుపసరు, కడుగు, పెన్నేరుదుంప నూరిబెట్టినచో పాలదొమ్మ కుదురును.

గీ. పాలకడుపులోన బరగంగ జేరిన।
దూడనిదురబోదు తొట్రుపడును।
పాలదొమ్మయంద్రు బరులు రెండునుచూడి।
కలిని గింశుకంబు కలిపిబెట్ట॥

తా॥ దూడకు త్రాగినపాలు జీర్ణముగాక, కడుపులో తోడుకున్న యెడల దూడ నిదురబోదు తొట్రుపడుచుండును ఇదియే పాలదోమ్మ. ఇట్టి దూడకు రెండుప్రక్కలుగాల్చి కడుగుతో మోదుగపూడలు నూరి పోసిన నిమ్మళించును.

## అతివిరేచనములకు చికిత్స.

క. చెలిదిమేసినవేగ చెడబారిచిక్కిన।
నూనెముంచి యేకునోటికిడుడు।
కాకచల్లతోడ కనకంపుప్రత్యాకు।
కలియనూరిపెట్ట కట్టుకొనును॥

తా॥ దూడ చెలిదిదని మిక్కిలి విరేచనములు చేసికొనినయెడల దూడయే కు నూనెలోముంచి నోటికందియ్యవలయును. వేడిచల్లతో పైడిపత్తియాకు నూరివేయవలయును.

## అరక తెవులుకు చికిత్స.

ఆ. పాలు మిగులగుడిచి పాలర్గకున్నను।
క్రేపులకునుబెట్టు మేపుతోడ।
పెరుగు గంజియాకు పెన్నేరుగడ్డయు।
నరక తెవులు మాను నాక్షణంబ॥

తా॥ దూడ యెక్కునగా పాలుత్రాగి, పాలరగకపోయినయెడల అది తినేమేపులో గంజాయాకు, పెన్నేరుగడ్డ, పెరుగుతోనూరి పెట్టినయెడల వెంటనే అరక తెవులు కుదురును.

## పారటకు చికిత్స.

క. పలుమరు పారెడులేగకు।
సలలితముగ త్రికటుకంబు చల్లఁ బెట్టఁ।
తలగక పారుటమానును।
ఇలలోపల నగ్ని వైద్యమేర్పడ జేయఁ॥

తా॥ తరుచుగా పారుచుండుదూడకు శొంఠి, పిప్పళ్లు, మిరియాలు



చల్లతోనూరి పెట్టవలయును. చురకలు వేయవలయును. పారుట మానును.

## పాలకూనకు చికిత్స.

ఆ. పాలకూనగొనుచు బలుమారు పారిన।
బరుల బండ్లకాక బరగనిడుడు।
వెన్నతోడ పసవు వెలికొట్టులనుబెట్ట।
తెవులుమాని లేగ తెలివినొందు॥

తా॥ పాలకూనయను రోగమువచ్చి తరుచుగా బారుచున్న దూడకు ప్రక్కలను పండ్లమీద కాల్చి వెన్నతో పసపు తెల్లకొట్టులు కలిపిబెట్టిన యెడల లేగరోగముపోయి బాగుపడును.

## పాలెక్కువై పారుటకు చికిత్స.

ఆ. పాలు మిగుల గుడిచి పారి చిక్కిన లేగ।
పెరుగు గంజయాకు పిసికిపెట్టి।
యేడునాళ్లు తంగెడిగురు బెరుగుబెట్ట।
పారుటెల్ల మాని బ్రదుకు కేగ్రిపు॥

తా॥ దూడ విస్తారముగ పాలుత్రాగి విరేచనములై చిక్కిన పెరుగు గంజాయాకు కలిపిపెట్టవలయును. తంగేడు చిగుళ్లు పెరుగుతో ఏడుదినములు పెట్టవలయును.

## నెరిడెరోగ లక్షణము.

క. నెరిడలు బుట్టిన పసరము।
నెరచిక్కియు మేతలుడిగి నీరుదోలంగుఁ।
జరుపును నిట్లొక మాసము।
నరయగ లేకున్న నురుగు కడ్డము పెరుగుఁ॥

తా॥ పశువు నీరు మేత మాని చిక్కియుండిన నెరిడెయను రోగము ఇది ఒక నెలవరకు చూడకున్నయెడల వక్షస్థలమున కడ్డముగా పెరుగును.

## నెరిడెకు చికిత్స.

గీ॥ సమము కొట్టుపిండి సరికరి దూపంబు।
నూనె గలిపి ముక్కు లోనవిడిచి॥

వెదురటాకు పసరు బెట్టెడు గొట్టెడు।
దినదినాన నెరిడె దిరిగినోవు॥

తా॥ కొఱ్ఱపిండి కరిదూపము సమముగా వేసి నూనెతో కలిపి ముక్కులోబోసి రోజుకు ఒక గొట్టము వంతున వెదురాకు పసరు కడుపులోబోసినయెడల నెరిడ మానును.

## 2 వ చికిత్స.

క. కలితో మోదుగు పువ్వును।
గలయంగా నూరిపెట్ట గరిదూవమునం।
దలవడ సున్నము వేరే।
వెలయగబెట్టినను నెరిడె వేగము మానున్॥

తా॥ మోదుగుపువ్వును కడుగుతో నూరి వేసినట్లైన కరిదూపము సున్నము కలిపివేసినట్లైన నెరిడెమానును.

## 3 వ చికిత్స.

క. దిరిసెనచెక్కరసంబును।
గరమొప్పగ నావుపాలు కలియును మరియున్।
గరిమ దనరంగమానేడు।
తిరముగ నిడియున్న నేడు దినముల మానున్॥

తా॥ దిరిసెనచక్క రసము, ఆవుపాలు కడుగు కలిపి యేడుదినములు పోసినయెడల నెరిడమానును.

## 4 వ చికిత్స.

క. దాపలిబరిసొదలు దబ్బనంబునగొని।
నాల్గువేళ్లనాట నయముతోడ।
నూనెగాచిపోయ నొప్పిశమించును।
అష్టరేఖచూడు డందుమీద॥

తా॥ దాపలిపక్క మొదట దబ్బనముతో నాలుగు వేళ్ళవెడల్పున కాచిన నూనె పోసి అటుపైని యెనిమిది చురకలు వేసినచో నొప్పి శాంతించును.



## తెలియని రోగములకు చికిత్స.

సీ. ఏరోగమైనను నేర్పరింపగ రాక,
నీరు మేపులుడిగి నిలిచి యున్న।
కలితోడ నొగికింశుక ప్రసూనంబులు,
మర్దించి యది కాలుమడిన గలిపి।
మూడుదినములియ్య మునికొనిరోగంబు,
లేవైన మనుజుని కెరుకపడును।
ఎలుగు నెత్తురుకలి యేరోగమైనను,
కలిపిపెట్టిన మాను గడకతోడ।
గీ. దానరోగతతులు గానకయున్నను।
నిట్టి రెంటిలోన నేదిదొరకు।
నదియె నూర్చిపెట్ట నతిశీఘ్రమునమాను।
రోగములు దొలంగి రూపువచ్చు॥

తా॥ రోగమేదో తెలియక పసరము నీరు మేత మాని నిలువబడియున్న యెడల మోదుగు పువ్వు కడుగుతోనూరి, అది మూత్రమున గలిపి మూడుదినములు పెట్టినట్లైతే రోగము తెలియును, ఎలుగుగొడ్డు నెత్తురు కడుగును గలిపిబెట్టిన ఏరోగమైన కుదురును దానిచే, రోగము తెలియకున్నను ఈరెంటిలో ఏవస్తువదొరకునో అది పెట్టిన శీఘ్రముగ రోగముమానును.

## నల్లముసురుకు చికిత్స.

క. నల్లబడి మేపులుడిగిన।
దెల్లంబుగ తెలివిలేక దీనతనున్నన్।
గల్లును మోదుగు పువ్వును।
కల్లకడసబెట్ట రోగగతులును మానున్॥

తా॥ పసరము శరీరమూ నల్లబడి మేతమేయక తెలివిలేక మందముగానున్నయెడల కల్లుతో మోదుగు పువ్వును సన్నెకల్లుపైని బాగుగా నూరి పెట్టినచో రోగములు మానును.

## నల్లతెగులు చికిత్స.

క. దిరిశనచెక్క రసంబును ।
నరమాత్రము నూనెవేసి నవదివసంబుల్ ।
పరిపాటి బెట్టెనేనియు ।
మరిపుట్టదు నల్ల తెవులు మానుగ బసికిన్ ॥

తా॥ దిరిసెనచెక్క రసము మనుష్యమాత్రము నూనె కలిపి తొమ్మిది రోజులు పెట్టినట్లైతే నల్లతెగులు మానును. మరియెన్నటికిని పుట్టదు.

## 2 వ చికిత్స.

గీ. వెదురు నేలవేము వెలయంగనల్లేరు ।
నడ్డసరముబొంద యావపిండి ।
గుముడపండ్లుగూర్చి కోరితా కలితోడ ।
నలరబెట్టమాను నల్లతెగులు ॥

తా॥ వెదురాకు, నేలవేము, నల్లేరు, అడ్డసరము, పెద్దావపిండి, చెట్టుగుమ్ముడుపండ్లు, వీటిని కడుగుతోనూరి పెట్టినయెడల నల్లతెగులు మానును.

## అరకదమునకు చికిత్స.

క. కల్లుప్పు నావపిండియు । వెల్లుల్లి బదేను తిథులు విడువక బెట్టన్ ।
చల్లన్ దినమునగొట్టెడు । తెల్లముగా నరకదంబు దీరునుబసికిన్ ॥

తా॥ కల్లు ఉప్పు ఆవాలపిండి చల్లతో దినమునకొక గొట్టము వంతున ఒకరోజునైనను మానకుండ పదిహేనురోజులు పెట్టినయెడల పశువునకు అరకదపు తెగులుమానును.

## 1 పుండ్లకు చికిత్స.

క. మలిమిడికి జిత్రమూలము ।
పెలుచన్నాముదము గలిపి పెట్టుదురిట్లున్ ।
నులివెచ్చ త్రికటుకముతో ।
బొలుపుగ బూయంగ బాత పుండును మానున్ ॥



తా॥ మలిమిడియైన పశువులకు చిత్రమూలము ఆముదముతో కలిపి పెట్టవలయును. శొంఠి, పిప్పలి, మిరియాలు, ముద్దచేసి కొంచె ముడికించి పూసినట్లైతే పాత పుండ్లుకూడ మానును.

## (యూనానీ చికిత్స)

### (2)

నూనె 8 తులములు 3 జీడివిత్తులు పావుతులం వస పావుతులం మైల తుత్తం అరతులం కారు ఇంగువ పావుతులం ఆరతికర్పూరము పావుతులం వాము యీవస్తువులలో నూనెకు వినగా మిగతవస్తువు లన్నియు కలిపి మెత్తగా నలగనూరి నూనెలో పోసి వుడికించి గాయములమీద పట్టిస్తు రోజున్నూ వేపాకుచింతాకువేసి కాచిననీళ్ళుతో పుండ్లను కడుగుచుండవలయును.

### (3)

1 తులం అరదళము 1 తులం మణిశిల 1 తుల ముర్దాశింగి 1 తులం ఇంగిలీకము 1 తులం కారుఇంగువ 1 రతియెత్తు మైనం అంతిగొ వేటకొవ్వు 1 కచ్చాశేరు నువ్వులనూనె 1 శేరు నెయ్యి 2 తొండలు ఈవస్తువు లన్నిటిలో ముందుగా రెండుతొండలను నూనెలో వేసి.వేల్చి వాటినితీసి పారవైచి మిగతవస్తులన్నియు గలిపి మెత్తగానూరి ఆనూనెక్రిందకు దించి ఈచూర్ణ మాచమురులోవేసి బాగుగాకలిపి కోడి ఈకెతో గాయమునకు పట్టించవలెను

### (4)

నూనె, వేపనూనె, గాడిదెగడపాకు రసము, ఈ 3 వస్తువులు ఒకటొకటి 2 శేర్లు చొ॥న్ను సీమగుగ్గిలం, వస, ముర్దారుశింగి, యేకవుల్లిపాయలు ఈ నాలుగువస్తువులు ఒకటొకటి పావుశేరు చొ॥ కలిపి మెత్తగానూరి అనూనె రసముల వగైరాలతో కలిపి ఉడకబెట్టి ఈమలామా పట్టిస్తూవుండేది.

### (5)

6 తులములు ముద్దారుశింగి, దానిమ్మపువ్వుచూర్ణము, దుప్పికొమ్ము కాల్చినమశి, కొట్టుపసుపు, పటికె, దొండకాయలు, ఈ 5 వస్తువులు ఒకటొకటి 1 తులం చొ॥న్ను 4 తులములు వత్తికాల్చిన మైనము, 7 తులము

లు వేపనూనె, ఈవస్తువులన్నిటిలో ముందుగా వేపనూనె బాగాకాచి, మిగతవస్తువులన్నియు కలిపి మెత్తగానూరి, ఆకాగుతూవున్ననూనె క్రిందికి దింపి, అందులో ఈచూర్ణమువేసి, బాగుగ మర్దనచేసి, ఈమలామా పట్టించేది, గాయములోపుట్టియున్న పుప్పియున్ను. కురుపులున్ను, హారతికర్పూరం మొదలైనవస్తువులతో కూర్చిచేసిన యేమలామావల్లనున్ను నయముకాకపోయినను, ఈమలామావల్లను ముఖ్యముగా నిమ్మళించును.

(6)

నెయ్యి ఏడుపర్యాయములు నీళ్ళతోకడిగి అటుపైని ముర్దారుశింగు. ఇంగువ, కారుఇంగువ, ఆరతికర్పూరము, మైలతుత్తము ఈఐదువస్తువులు ఒకటొకటి 5 తులములయెత్తు చొప్పున కలిపి ఆనేతితో ఈవస్తువులన్నియు మెత్తగానూరి ఈమర్దనచేసిన మలామా 3 పూటలు వేసేది. ఈఐదు విధములయిన మలామాలలో దేనివల్లనైనా సమస్తమైన పుండ్లు, బాడెలు మొదలైనగాయములన్నియు మాని ఆరోగ్యమగును.

## కుంటుకు చికిత్స

క. మిరియపుగింజలు తప్పక।
ఇరువదియును దుష్టుపాకులేడు నూరి య
ట్టిరసము ముక్కున బిడువగ।
కురునలిగొనుపసరమెందుకుంటకమానున్॥

ఇరువది నల్లమిరియపుగింజలు, ఏడు దుష్టుపాకులు నూరి ఆరసము ముక్కులో పిండినట్లైతే మలిమిడికుంటుమానును.

క. మలిమిడిని కుంటెనేనియు।
చెలిమిడి దుష్టుపులవేళ్లు జెందిరుగు నీరుం।
గలిపి యుడికించిపెట్టిన।
బొలుపుగ నీకుంటుదీరిపోవుంబసికిన్॥

తా॥ మలిమిడివచ్చి కుంటినట్టి పసరమునకు చిర్రికూర దుష్టుపువేళ్లు చిదకగొట్టి నీళ్లుగలిపి ఉడికించిపెట్టినట్లైతే కుంటుమాని పశువు ఆరోగ్యమును జెందును.



## అఱ్ఱుపట్టుకు చికిత్స.

క. ముక్కుకొనతోకతుదయును।
నక్కజముగ త్రాటగొలిచియదిసగముగ బ।
ట్టిక్కవచూడినయెద్దుకు।
నక్కజముగ నఱ్ఱుపట్టులప్పుడెమానున్॥

తా॥ ముక్కుకొనమొదలు తోకచివరవరకు త్రాటితోగొలిచి ఆత్రాడు చెరిసగముబట్టి గొలిచి ఆస్థానమున చురకవేసినట్లయితే, అఱ్ఱుపట్టు వెంటనే మానును.

## రొమ్ముపట్టుకు చికిత్స

గీ. రొమ్ముపట్టుపసికిరుజమాన్పదలతేని।
కోరి తెలకపిండి గొట్టెడేసి।
పాలుగలిపిపెట్టి పండ్రెండుదినములు।
మేపుబెట్ట నెద్దురూపువచ్చు॥

తా॥ రొమ్ముపట్టుజబ్బుగల పశువునకు తెలకపిండిని పాలతోగలిపి రోజుకొక్క గొట్టముచొప్పున పండ్రెండుదినములు పోసి మేపుపెట్టినట్లాయెనా రోగము కుదురును.

## బొడ్డెరికకు చికిత్స

క. తొట్రుపడులేచు బలముడు।
నిట్టలపడిజూచి కాళ్ళు నీల్గుచునుండున।
మెట్టదు మెయ్యదు బొడ్డెరు।
పుట్టిన పసరము చికిత్స పొందెరుగంగన్॥

తా॥ బొడ్డెరిక దగిలినపశువు వణకుచు, తరుచుగా పడుండిలేచుచు, వెర్రిచూపుజూచుచు, కాళ్ళు నిగడదన్నుచు, నడవక మెయ్యకయుండును.

## చికిత్స.

క. ఆరోగమెత్తియున్నపు।
డారంగరిమాపత్రికటు కంబువులును మా।

బీరాకుపసరు నెయ్యిని।
భూరమణా పొయ్యగట్టి బొడ్డెరుమానున్॥

తా॥ బొడ్డెరురోగము వచ్చినప్పుడు గరిమాపము, త్రికటుకములనీరు మాబీరాకుపసరు, నెయ్యి కలిపిపోసినయెడల, ఆరోగము మానును.

## కడుపునొప్పికి చికిత్స.

## లక్షణము.

ఆ. కడుపుకుట్టి నేలబడుచు లేచుచునున్న।
పసరమునకు నెరిగి ముసలమొకటి।
మూడునాల్గుమార్లు మున్నుగా జఠరము।
వేయ కడుపుకుట్టు వేగమాను॥

## 1 వ చికిత్స.

తా॥ కడుపునొప్పిచే నేలబడి పొర్లుచు లేచుచునున్న పసరమునకు రోకలి దెచ్చి మూడునాలుగుసార్లు కడుపుమీదనొక్కి దొర్లించినయెడల అది మానును.

## 2 వ చికిత్స.

మోదుగుమాడలు, కురంజివామము, కరక్కాయలు, తాడికాయలు, శొంఠి, పిప్పళ్ళు, కటకరోహిణి, వస, వాయువిడంగాలు, కోష్ఠు, దొంతవేళ్లు, వావిలాకు, వేపాకు, నేపాళపువేళ్లు, యీ 14 వస్తువులు ఒకటొకటి 1 తులం చొ॥న్న నేలతంగేడు వెర్రిపుచ్చవేళ్లు, వాకుడు, మునగచెక్క, దేశవాళివామము, ఈయైదువస్తువులు ఒకటొకటి 2 తులముల చొ॥న్న 10 తులములు మంచిబెల్లము, ఇవన్నియు కలిపి మెత్తగా నలగద్రొక్కి, 3 రోజులు తినిపించిన సకలవిధములగు కడుపునొప్పులు నివారణమగును.

## కడుపుబ్బునకు చికిత్స.

ఆ. వెన్నమేసి కడుపు నింతగానుబ్బిన।
పసికిపాతదంటు మసిజలంబు।



పెట్టనదియు కండ్లు బెట్టియుండినవేగ।
నొక్కగడియలోన నుబ్బుమాను॥

తా॥ వరివెన్న మొదలగు వెన్నలు విస్తారముగాతిని కడుపుబ్బిన పసరమునకు పాత జొన్నదంటు కాల్చిమసిజేసి నీళ్ళలో కలిపి త్రాగనిచ్చిన యెడల కండ్లు తిరగబెట్టియున్నను శీఘ్రముగా నివారణమగును.

క. కడుంభరము గాగనుబ్బిన।
పెడసంధుల రెట్టకలిపి పెట్టుటనీటన్।
దొడిబడక మూడుగొట్టలు।
కడువేగమె బెట్టనంత కదలక నారున్॥

తా॥ మిక్కిలిగా కడుపుబ్బినపుడు ప్రొద్దున, సాయంకాలము నీటిలో పక్షిరెట్ట కలిపి మూడుగొట్టములు పెట్టిన నది శమించును.

## ఇరువాయి గట్టుటకు చికిత్స.

క. ఇరువాయి గట్టియూరవు।
విరియక నిగ్రహముబొంద వేగనె పసికిన్।
గురివింద పసరు కలితో।
వెరవున బెట్టంగకడుపు వేగమెపారున్॥

తా॥ ఇరువాయిగట్టిన పశువునకు ఊపిరిరాక ఆగిపోయియున్న యెడల గురివిందాకు పసరు కడుగుకలిపి పోసినట్టయితే విరేచనమగును.

## చికిత్స పరిమాణము.

క. మిగులుగ బెట్టినప్రేగులు।
తెగమారంగాలు పసికి తెలివిన్గొట్టం।
సగమిడుచు చల్ల తంగేడు।
చిగురును కలి నూరిపెట్ట చచ్చెర మానున్॥

తా॥ వెనుక చెప్పిన మందు విస్తారముగా బెట్టినట్టయితే పసరమునకు పేగులుమాడును కావున జాగ్రతగా అరగొట్టము కొలతగల మందుమాత్రమే పోయవలెను.

## ఇంకొక విధము.

చల్లతంగేడు చిగుళ్ళు కషుగుతో నూరి పెట్టవలెను.

గీ కట్టుకొకనీరు కాచిననీరుతో ।
బెట్టరాజనంపు పిండిగలిపి ।
పిడకబూడ్దెయొందు కడు మెత్తగాదాల్చి ।
పాచినీళ్ళబెట్టు పసరమునకు ॥

తా॥ కట్టువిడిచిన బట్టనీళ్ళు వేడినీళ్లుకలిపి రాజనపుపిండి వస్త్రకాళి తముచేసిన పిడకబూడిద ఆనీటిలోవేసి పాచినీళ్లుగూడా పోసి పశువులకు బెట్టవలెను.

## వాతమునకు చికిత్స.

క. దుష్టుపు పసరొకమానెడు ।
నిష్టతో పులి కలియబెట్టు నేరుపుతోవి ।
స్పష్టముగ సోలెడమరగ ।
కష్టపు పసరమునకుబెట్ట కడువృద్ధియగున్ ॥

తా॥ ఒకశేరు దుష్టుపాకు పసరు పావుశేరు పుల్లకడుగు కలిపి వాతముగల పశువునకు బోసినట్టయితే బాగుపడును.

మరియొకవిధము—వెంపలివేళ్ళరసము కలితో పెట్టిన వాయువు మానును.

సీ. ఒనరనాలుగుకాళ్ళ నూనంబుగావాచి,
కదలనేరక చిరకాలమయిన।
దానికివావిలి తంగేడుదిరిశన,
బాడితవేపాకు పసరులెలమి।
మానెడాముదమును మరినెయ్యినూనెయు,
నందులోపల కలయంగబోసి।
కడుమెల్లనన్నియు గాచిపొంగారంగ,
ప్రేమతో తవ్వెడు బెట్టనలయు।



గీ. వాతమెట్టిదైన వారకపదునాల్గు।
దినములిడినతొంటి యెనుముకంటె।
లావుగల్గి బ్రతుకు గోవుకీక్రియజేసి।
రేనివాయువులును మానుచుండు॥

తా॥ నాలుగుకాళ్లు మిక్కిలివాచి బహుకాలము కదలలేనిగేదె పసరమునకు వావిలాకు, తంగేడాకు, దిరిశనాకు, బాడితాకు, వేపాకు, వీటి పసరులు మానెడాముదము నెయ్యి నూనె కలిపి తెల్లగా పొంగువచ్చునరకుకాచి అది తవ్వెడుచొప్పున పెట్టినట్టయితే పదునాల్గురోజులకు వాతరోగము పోయి మనుపటికంటె నెక్కువబలముకలిగి బ్రతుకును ఆవుజాతికి నిట్లే యని తెలిసికొనవలెను.

## (యూనానీ చికిత్సలు)

### 1 వ చికిత్స.

పశువులకు నాల్గుకాళ్లు మాత్రంవాచి దారిని నడవలేకపోయినప్పుడు నరములకు నస్తరుచే రక్తముతీసి ఆవెంటనే 3 తులములు రావిచెక్క 3 తులములు దిరిశనచెక్క 2 తులములు వామము 1 తులము పస 1 తులము కొట్టుపసపు ఈ 5 వస్తువులు కలిపి మెత్తగా నలగకొట్టి సాయంకాలమందు మనుష్యుని నీరుడులోతడిపి పెట్టివుంచి ప్రొద్దుటిపూటను తినిపించవలెను.

### 2 వ చికిత్స.

పుట్టమన్ను వెల్లుల్లిపాయలు, ఆవాలు, వావిలాకురసముతో బాగా ఉడుకబెట్టి ఆవాపు చూపిన కాళ్ళకురాచి పైన వెచ్చచేసిన యిటికిరాతితో కాలుస్తూవుండి అటువెనుక టాకలాకు వెల్లుల్లిపాయలు వామము యీ మూడువస్తువులున్ను సమభాగముగా కలిపి మెత్తగానూరి ఆవునేతిలోకలిపి 7 రోజులుపర్యంతము తినిపించవలెను.

### 3 వ చికిత్స.

ఒకానొకప్పుడు నాలుగుకాళ్ళు వాపు చూపడమేగాక యెర్రబడి యుండెనా ఈగుణము కుదరదనిగాని జీవించదనిగాని తెలిసినప్పటికిని ఈయె

## 5 వ చికిత్స.

గుగ్గిలం యేకవుల్లిపాయలు కొట్టుపసపు ఖర్జూరపుకాయలు పాతగిల్లిన మంచిబెల్లము ఈ యైదువస్తువులు ఒకటొకటి 1 శేరుచొ॥న్ను ఇవన్నియుకలిపి మెత్తగా నలగద్రొక్కి నిమ్మకాయంత సుమారు వుండలుచేసి రోజుకు రెండువుండలు చొ॥ రెండుపూటలు తినిపించవలయును.

## 6 వ చికిత్స.

ఒక శేరు ఆవాలు అర్ధశేరు మిరియాలు 5 తులములు కోష్టు 5 తులములు లవంగాలు 5 తులములు ఇంగువ 5 తులములు పొంగించిన వెలిగారము ఈయారువస్తువులు కలిపి మెత్తగా నలగనూరి నిమ్మకాయంతసుమారు వుండలుచేసి రోజుకు 2 చొ॥ రెండుపూటలు తినిపిస్తూవుండవలెను.

## 7 వ చికిత్స.

రావిచెక్క పాలచెక్క యీరెండువస్తువులు నీళ్ళలోవేసి కాగనిచ్చి ఆనీళ్లు దాహమునకియ్యవలయును.

## 8 వ చికిత్స.

దేవదారుచెక్క, తెల్లవెఱుతురువేళ్లు, మిరయాలు, వామము, వెల్లుల్లిపాయలు, మంచిపసుపు, ఈదినుసులన్నియు కలిపి మెత్తగా నలగద్రొక్కి తినిపించవలయును.

## తీటకు.

క. కలియును బూరుగబంకయు।
తిలకుసుమము వండిపెట్ట దీటలుమానున్।
గలియును వెంపలిపసరును।
వలనుగ గల్లుప్పుబెట్ట వాతముమానున్॥

తా॥ కడుగు, బూరుగబంక, నువ్వుబువ్వు, ఉడకబెట్టి పెడితే తీటలుమానును. కడుగు, వెంపలిపసరు, కల్లు, ఉప్పు, కలిపి పెట్టినట్టయితే వాతము మానును.



# యూనాని చికిత్సలు

## 1 వ చికిత్స.

పావుతులము పాదరసము మేకమెదటితో కంచుపళ్ళెముపైని మర్దనచేసి పట్టిస్తూవుండవలెను. ఈప్రకారం మూడురోజులుచేసి పట్టించిన పిమ్మట నాలుగవ దినము వేడినీళ్ళతో శరీరమంతా కడగవలయును.

## 2 వ చికిత్స.

గజ్జిపొక్కులుగా శరీరమంతట ప్రబలించిన యెడల, 2 తులములు పసపు. పక్కా అర్ధశేరు ఆవుపాలతో కలిపి ఒకపూట త్రాగించి ఆడ్డసరపు విత్తులు, నువ్వులు, ఉప్పు, కొట్టుపసపు, వెర్రిపుచ్చవేళ్ళు, బావంచాలు, జిల్లేడుమొగ్గలు ఈఏడువస్తువులు ఒకటొకటి తులము చొ॥ కలిపి మెత్తగా నలగనూరి వేపనూనెలో కలిపి శరీరమంతటా రాచి మూడవరోజున మేకపొట్టలోనుండే వెచ్చనివవరు ఆపైని పులిమి నాలుగవరోజున ఉడుకునీళ్ళతో శరీరమంతా కడగవలయును. ఇట్లు చేయుటచే నెటువంటిగజ్జిపొక్కులు చీడలైనా యేనుగచర్మముపలె బుట్టిన చర్మగుణములన్నియు నుపశమించును.

## మూడవ చికిత్స.

బంగాళాదేశపు సన్నపాటి గోనెపట్టాతునక కొద్దిపాటిదికాల్చి భస్మముచేసి ఆముదములోకలిపి పట్టిస్తే, యేవిధమైన గజ్జియైనను మానును.

## నాలవ చికిత్స.

కానుగాకు జొన్ననూక ఈరెండువస్తువులు సమపాళ్లు ఆవుపంచితముతో మెత్తగా కలియనూరి 3 రోజులపర్యంతము శరీరముకు పట్టించి 4 వ రోజు శరీరము కడగవలయును.

## 5 వ చికిత్స.

పక్కా ఒకటింబావుశేరు జొన్నపిండి అర్ధశేరు జిడవిత్తులు ఇవిరెండునుకలిపి మెత్తగా నలగద్రొక్కి కుండలోబెట్టి నీళ్లుబోసి వుడకబెట్టి

ఆపిండి శరీరమునకు పులిమి ఆరినవెనుక కొంచెముసేపు వుంచి శరీరమూ కడుగుచు ప్రతిదినమున్ను ఈప్రకారముగా తాజాఔషధము తయారుచేసి రాచుచు 3 రోజులపర్యంతము చేయవలెను.

### 6 వ చికిత్స.

ఒకశేరు నువ్వులనూనె పావుశేరు కొత్తజీడివిత్తులు రెండేసితునకలుగా నరికి కుండలో ఆనూనెతో కలిపిపోసి రెండుపొంగులు వచ్చేవరకు కాచిదించి ఆగజ్జిని రేగునట్లుగాగోకి ఈనూనె మూడురోజులవరకు పట్టించుచురావలెను.

### 7 వ చికిత్స.

నేపాళపువిత్తులు పెరుగుతో మెత్తగానూరి పట్టించి గడియసేపటివరకుంచి చన్నీళ్ళతో శరీరమును కడగవలెను, ఈవిధములలో దేనివల్లనైనా యెటువంటి గజ్జి చీడ గుణములైనప్పటికిన్ని నివారణమగును.

### 8 వ చికిత్స.

5 శేర్లు గానుగ విత్తులు 5 తులముల గంధకము 5 శేర్లు బావంచాలు ఈమూడును కలిపి బట్టీపెట్టి తైలముతీసి పట్టిస్తే గజ్జిజాడ్యమారోగ్యమగును.

### ఉంగిడికి చికిత్స.

గీ. జొన్న వాముమేసి సొలసియుంగిడిగొని ।
తొట్రుపడ్డపసికి దోరముగను ।
దద్విషంబుజెరుప దడయకినల్లేరు।
కొనలు దవడయందు జొనుపవలయు ॥

తా॥ జొన్న వాముతిని ఉంగిటబట్టి బాధపడుచున్న పసరమునకు నల్లేరు చిగుళ్ళు దవడలయందు బెట్టినట్టాయెనా, ఆవిషముమానును.

### తలలో తీటకు చికిత్స.

సీ. పశువులతలగాడి పలుమారుగోరాడ,
కొనలెక్క తలకాయ గోకికొనిన



తలమాదయగునొండె తలలోనతీటగా,
జనురోగమగునని గనుగొనుండు ।
ఆవాలుచవిలెత్తు నమరంగవెల్లుల్లి,
శొంఠియు బొడిజేసి సొంపుమీర ।
గొలిమిడి పసరును గూర్చి కర్ణములందు,
నస్యంబుజేసి యనంతరంబ ।
కొనచెవుల్ రెండు కొమ్ములగూడగట్ట ।
వాయురోగములెందును వేయునేల ।
జనులు సహదేవమతమును జదివి యెరిగి ।
చేయుడీమీరు సురభులజీవరక్ష ॥

తా॥ పశువులు తలమీద కొనడెక్కలతోని మరిదేనితోగాని, గోకికొనుచున్నయెడల, అదితలనొప్పిగాని తలలోదురదగాని యగుననినిశ్చయించుకొని, నాలుగుడబ్బులెత్తు ఆవాలు, వెల్లుల్లి, శొంఠి గుండజేసి గొలిమిడాకు పసరుతో గలిపి చెవులలోబోసి కొనచెవులు కొమ్ములకు గట్టివేయవలెను. మనుష్యులారా! ఇతరములగు చికిత్సలు వేయెందుకు? సహదేవుని మతములు దెలిసి ఈప్రకారము పశువులకు చికిత్సజేయుడు.

### అంగిటి ముండ్లకు చికిత్స.

క. మేపరదాకినకుత్తుక ।
వాపునకుఙ్ గారముండ్లు వడినణచుచు ।
నావాపుకు కంఠముచూచిన ।
నాపసరంబునకుమానునంగిటిముండ్లుఙ్ ॥

తా॥ పశువుమేపుమాని, కంఠము వాచియుండినట్లైయితే ఆవాపుపైని గారముండ్లు నొక్కి కంఠముపై చురుకవేసిన అంగిటిముండ్లుమానును.

### ముకుబంతి చికిత్స.

క. ముకుబంతి తలకునెక్కిన ।
నొకకాలమునందు బసరముడుగకదగ్గుఙ్ ।

ఒకపిల్లి గడ్డయాసుర ।
భికినస్యముసేయ దగ్గుశేరొక్కనిమానునుఁ ॥

తా॥ తలలో ముకుబంతియైనపుడు పశువుతరుచుగా దగ్గుచుండును దానికి, పిల్లిగడ్డ నస్యముసేసినట్లైయితే ఆదగ్గుమానును.

## వగర్పుకు చికిత్స.

క. కలియును వెంపలిరసమును ।
గలుపుచునస్యంబుసేయ గాదగ్గడుగుఁ ।
గలియును మోదుగు పసరును ।
దిలపిష్టముబెట్టవగరు దిరుగును పసికిఁ ॥

తా॥ కడుగు వెంపలిరసమును కలిపి ముక్కులో నస్యముచేసినయెడల దగ్గుమానును కడుగు మోదుగుపసరు తెలగపిండి కలిపిపోసిన వగర్పు మానును.

## గుండెవగర్పు దగ్గుకు చికిత్స.

క. ఇలవేముగడ్డరసమును ।
గలపగ నొకటొకటినూరి కలితో బెట్టఁ ।
బొలుపుగ దగ్గువగర్పును ।
వెలయంగా కుముటుమాను వేగమెపసికిఁ ॥

తా॥ నేలవేము దుంప ఒక్కటొక్కటిగా కడుగుతో నూరిపోసినట్లైన దగ్గువర్పు కుముటుమానును.

### 1 వ చికిత్స.

పదియేను తులములు శొంఠి, ఒకతులము నల్లమందు ఈరెండువస్తువులుకలియనూరి సమముగా మూడు వుండలుచేసి మూడుపూటలు తినిపించవలెను.

### 2 వ చికిత్స.

ఒకతులం వాయువిడంగములు ఇరువది తులములు బాడిదచెక్క



ఇరువది తులములు బాడితె ఆకు ఒక తులము సైంధవలవణము ఒకతులము శొంఠి అరతులము కుంకుమపువ్వు ఇవియన్నియు కలిపి మెత్తగా నలగనూరి తేనెతో పదునుచేసి వారముదినములు తినిపించవలెను.

### 3 వ చికిత్స.

ఒకతులం నల్లమందు, 1 తులంసబ్బు, 1 తులం రత్నాపురి గుగ్గిలము, 1తులంతాటిబెల్లము, 1 తులము మిరియాలు, ఇవి మెత్తగా కలియనూరి ఉండజేసి 3 దినములవరకు తినిపించవలెను.

### 4 వ చికిత్స.

మంచిబెల్లము, అల్లము, పిప్పలమోడి, ఈమూడువస్తువులున్ను సమపాళ్ళను మెత్తగా కలియనూరి పెసరపిండిలో పొదిగి తినిపిస్తూ, ఈక్రమము చొప్పున మూడుదినములు తినిపించవలెను.

### 5 వ చికిత్స.

1 శేరు ఆవాలు, 1 శేరు వెల్లుల్లిపాయలు, 1 శేరు జిల్లేడుపువ్వు నాలుగు నేలవాకుడుచెట్లు, ఈనాలుగువస్తువులలో ముందుగా ఆవాలు జిల్లేడుపువ్వును వెచ్చిపచ్చగా వేయించినవెంటనే, వాకుడుచెట్లున్నూ బాగా వేయించి వెల్లుల్లిపాయలతో ఈనాలుగుదినుసులున్ను మెత్తగా కలియనూరి పెద్దనిమ్మకాయంత ఉండలుచేసి నిత్యము సాయంకాలపు పూటను పశువునకు ముందుగా వులవ గుగ్గిళ్ళు దానాపెట్టించిన వెంటనే ఆవరు మసాలావుండను తినిపిస్తూ ఇట్లు ఏడుదినములు చేయవలెను.

### 6 వ చికిత్స.

రెండుశేర్లు బెల్లము, రెండుశేర్లు అల్లము, ఇవి రెండున్ను కలియదొక్కి వెలక్కాయంత వుండలుజేసి తినిపించవలెను ఇట్లేడుదినములు చేయవలెను.

## పుచ్చినపుంసకు చికిత్స.

క. పుచ్చినపుంటివిపురువులు ।
జచ్చేటందుకును నుల్లిసహితముస్మృతముఁ ।

వెచ్చంగగాచిపొయ్యగ ।
వెచ్చములేకెట్టిపుండు వేగమెమానున్ ॥

తా॥ పుచ్చిన పుండులోని పురుగులు చచ్చుటకు, పుల్లిపాయ, నూరి నేతిలోకలిపి వెచ్చగా కాచివేసినట్లైతే పురుగులు చచ్చి ఎట్టిపుండైనను మానును.

## 1 వ చికిత్స.

పొగాకు, మిరపకాయలున్ను కూడకలిపి మెత్తగానలగనూరి చూర్ణముచేసి ఆగాయముమీద చల్లుచు, నీరుడుతోగాని, వేపాకువేసి కాచిన నీళ్ళతోగాని ఆగాయము కడుగుచుండినయెడల నయమగును.

## 2 వ చికిత్స.

గాయముపైని చర్మము బిరుసుబారి లోపల పుప్పిబుట్టియున్న గాయమునకు, ఉప్పు, నెయ్యి కలిపి మెత్తగానూరి పట్టిస్తూవుంటే ఆపుప్పి చచ్చి దినదినమునకు గాయమునయమగును.

## పుండుతొలగుటకు చికిత్స.

క. పసికాలు బెణికితొలగిన ।
నెసగగనక్కాలువట్టి యీడ్చినదానిన్ ।
వెసత్రికటుకముల్ మెత్తల ।
బసికిన్ బూయగను పుండుబాగుగమానున్ ॥

తా॥ పశువునకు కాలుబెణికినప్పుడు, ఆకాలుబట్టిఈడ్చి, దానిమెత్తలపైని త్రికటుకములను బూసినయెడల పుండుమానును.

## 1 వ చికిత్స.

రావిచెక్క మెత్తగానలగద్రొక్కి యెండబెట్టి చూర్ణంచేసినీళ్ళతో కలిపి బిళ్ళచేసి ఆవాపుమీదవేసి కట్టుకట్టి ఆకట్టుపైని చన్నీళ్లు ధారగావిడుస్తూ మూడురోజులపర్యంతముఆకట్టువిప్పకుండా దానిపైన నీళ్లు ధారగాపోయుచు మూడుదినములకొకసారి, ఈప్రకారం తాజా కట్టుకట్టి నీళ్లుధా



రగానే దానిపైని విడచుచు, ఈమోస్తరు మూడుసార్లు తొమ్మిది రోజులవరకు చేయుచుండవలెను.

## 2 వ చికిత్స.

పచ్చిజెముడుచెక్క నలగద్రొక్కి 3 రోజులకు రోజు తాజాగా మూడుకట్లు కట్టవలెను వీటివలన బెణుకు వాపు నయమగును.

## ఈచకాలికి చికిత్స.

క. కాలెండియీచబోయిన ।
పాలును చేకొణితియాకు పసరును గూడన్ ।
గాలికి బూసియుదోమిన ।
దేలుననటు కాలుసాగ దీయగవచ్చున్ ॥

తా॥ కాలుయెండిపోయి సన్నమయిపోయినయెడల పాలు చేగొణితాకు పసరును కలిపి కాలికిఁబూసితోమినచో బాగుపడును అంతట కాలెప్పటివలె సాగును.

## 1 వ చికిత్స.

ఒకతులము యింగువ, నీళ్లుతాగుటకుముందు మూడురోజుల పర్యంతము ప్రతిరోజున్ను తినుపిస్తూ ఈక్రింద వ్రాయబడిన లేపు ఆజబ్బుపడిన కాలికి పట్టిస్తూవుంటే ఈజబ్బు మానును.

లేపు—పాలచెట్టు చెక్క బాగావుడకబెట్టి అయిదుశేర్లు రసముతీసి అందులో 10 తులముల గోధుమపిండి, మూడుతులముల ఆడ్యాలు, ఏడుతులముల గుగ్గిలం, రెండుతులముల వాయువిడంగములు ఇవియన్నియు చూర్ణముచేసి కలిపి తిరిగికొంచెమునేపు వుడకనిచ్చి ఆలేపు పశువు శరీరమునకు పులిమి, మాలీషుచేసి ఈప్రకారం మూడురోజులు పూసి, నాల్గవరోజున పూరకే వుండనిచ్చి అయిదవరోజున వేడినీళ్ళతో కడిగిన వాతములవలన కలుగు బెణుకులు, నొప్పులు ఉపశమించును.

క. దానికి నిరువదిదినములు।
గానిదిమరిచక్కగాడు గావునపయికిం।

బోనీకకట్టిమేపిన గానిది।
యగుకాలు తొంటిక్రమమునవచ్చున్॥

తా॥ అయ్యాచబోయినకాలికి వెనుక జెప్పినచికిత్స ఇరువదిదినములు చేసిన గాని నిమ్మళించదు గావున పశువును పైకిబోనియ్యక కట్టిమేపుచున్న యెడల కాలుమునుపటివలె బాగుపడును.

## కాలువిరిగినందుకు చికిత్స.

చ. పసరముకాలుదావిరిగి పన్నుగబోటున బోవకుండినన్।
మసలగవావిలిన్ మరిచి మానెడుపాలు గలంగరాకున।
ప్పసరున వెన్నయున్ మినుము బాగ్రిమిన జూర్ణము నేడువారముల్।
విసువక కట్టిపెట్టమరి విర్గినకాలును పట్టుపాదున్॥

తా॥ పశువు కాలువిరిగి నడువలేకుండినపక్షమున వావిలాకుపసరు, మానెడుపాలు, గుంటకలగరాకుపసరు, వెన్న, మినపపిండికలిపి, ఏడువారములు తప్పకుండా కట్టినట్టయితే, విరిగినకాలు పాదునబడును.

## పోటుబోనందుకు చికిత్స

గీ. పోటుబోయివిరిగి పొరిగాలుకుంటిన।
నెముకచక్కదోగ్రిసి యేడునాళ్లు।
ఎనుపనెయ్యిపాలు నెసగంగబోసిన।
నెముకకట్టికాలి కేపువచ్చు॥

తా॥ పశువు పోటుబోయి కాలుకుంటుచున్నయెడల యెముకతిన్నగదోగ్రిసి ఏడుదినములు గేదెనెయ్యి, పాలుపోసినట్టయిన ఎముకగట్టిపడును.

## నరముతెగినందుకుచికిత్స

చ॥ నరములుద్రెవ్వదుంపగల నల్లనినీలియు దిప్పతీవెయున్।
గురుతరమైనయాతరువు గుంపెనమూలము చర్మచూర్ణమున్।
సురభికివెన్నతో గలిపి సుస్థితిజెట్టినపుట్టబూసినన్।
నిరువదివాళ్ళ యాతుదకు నేర్పడవచ్చు నరంబులన్నియున్॥



తా॥ పసరమునకు నరములుతెగినప్పుడు నీలిదుంప, తిప్పతీగ, గుంపెనవేళ్ళచెక్క యివియన్నియు చూర్ణముచేసి వెన్నతో కలిపి పెట్టవలయును, మరియు పుట్టమట్టిని పూయవలయును ఇట్లుచేసినయెడల, ఇరువదిదినములకు సరికి నరములన్నియు యథాస్థితికివచ్చును.

## కాలికుంటుకు చికిత్స

గీ. కుంటు తెవులుతగిలి గోవదేల్పసికిని।
కొలదిజిల్లేడు ననకొనలువిరచి।
ముక్కుగోళ్ళలోన నెక్కించియుండిన।
కుంటుతెవులుబోయి కూర్మినెసగు॥

తా॥ కుంటుతెవులు గలిగి బాధపడుచున్న పశువునకు కొద్దిగాజిల్లేడుపువ్వులు కొనలువిరచి ముక్కురంధ్రములలో నెక్కించి ఉంచినట్టయితే కుంటుమాని సుఖముగానుండును.

## గాలిదగలకుండుటకు క్రియ.

క. తైలంబు కోద్రవాన్నము।
మాలిమితో నేడుమార్లు మంత్రించియుగో।
జాలంబులకును బెట్టిన।
నాలకు గాళ్ళంటవందు రార్యజనంబుల్॥

తా॥ గాలితగిలిన పశుసమూహమునకు నూనె ఆరెకన్నము కలిపి యేడుసార్లు ముందుచెప్పబోయే మంత్రముచే మంత్రించి పెట్టినయెడల గాలికుంట్లు తగలవని పెద్దలు చెప్పుదురు.

## మంత్రము.

శ్లో. ఘంటాకర్ణ మహాఘోర। సర్వవ్యాధి భయంకర ఖురరోగవినాశయ। రక్షరక్ష మహాబల॥

## మెత్తగాళ్ళకు చికిత్స.

క. కరకపొడి క్రొత్తసున్నము।
మరిపులు కండములతోడ మర్ధించియుగో।

పరికాల బెట్టికాచిన ।
స్థిరముగ నామెత్తగాళ్ళు తేజమునొందున్ ॥

తా॥ కరకాయపొడి క్రొత్తసున్నము పటికపంచదార నుక్క (కలకండ) ఈమూటిని మెత్తగానూరి ఆపునకు అరికాళ్లలో పెట్టి కాచినట్లైతే మెత్తగాలు మానును.

## కురుమను చికిత్స.

లక్షణములు:—

క. నాలుగుకాళ్లను నిలువక ।
నేలను ద్రొట్టిగిలి మేపునీళ్లను దొలగున్ ।
సోలున్ జులకగ లేవదు ।
గోలును కడుపుబ్బరించు కురమగుణంబుల్ ॥

తా॥ పశువు నేల పైనాలుగు కాళ్లనిలుపక త్రొట్టిపడుచు మేపు నీళ్లువదలి సోలిపోయి తేలికగా లేవక ముద్దిపూపము కడుపును ఉబ్బరించియున్నయెడల అది కురమయని యెరుంగునది.

## చికిత్స.

గీ. కురమగొన్న పసికి నరయ దుష్టుపుతీగ ।
గాడిదెముకగూర్చి కట్టియెడమ ।
తలనుగదియపిడక వెలిమిడితగబూయు ।
నాల కురమ తెగులు నణగిపోవు ॥

తా॥ కురమవచ్చియుండు పశువునకు దుష్టుపుతీగ, గాడిదయెముక కలియగట్టి, తలయొకమవైపున పిడకబూడిదె రాచినట్టయితే కురము మానును

## 2 వ చికిత్స.

క. ఆదిదొరకకుండె నేనియు ।
నదనుననొక చెప్పుతెట్ట యావదతీగన్
బదిలముగ గ్రుచ్చికట్టియు ।
పదములముగ బిడకబూడ్దె చల్లినమానున్ ॥



తా॥ వెనుకజెప్పిన దుష్టుపుతీగ, గాడిదెయెముక దొరకనియెడల, చెప్పుతెట్టను చేదుబీరతీగకు గ్రుచ్చి, ఆపసరమునకు గట్టి పిడకబూడిదె చల్లవలయును.

## 3 వ చికిత్స.

దూసరితీగ, చెప్పట్టయును కట్టవలయును,

## చండికాలికి చికిత్స.

గీ. చండికాలియెద్దు సరిముందుకుంటిన।
పెద్దకాలిగోరు పీడువడగ।
నెత్తురుబ్బగొట్టి నీరుతో దోమిన।
చండికాలికుంటి చక్కనగును॥

తా॥ ఎద్దుకు చండికాలుబుట్టి ముందు కాలుకుంటుచు పెద్దకాలిగోరు ఊడిపోయినయెడల నెత్తురువచ్చునట్టుగా పగలగొట్టి నీళ్ళతో తోమివేసినయెడల చండికాలు మానును.

## మరియొకచికిత్స.

$\frac{1}{2}$ టంకంయెత్తు మయిలతుత్తము, $\frac{1}{4}$ టంకముయెత్తు హారతికర్పూరము, $\frac{1}{4}$ టంకముయెత్తుమిశి, ఈమూడువస్తువులున్నుకూడ మెత్తగా కలియనూరి చూర్ణముచేసివుంచి, ఆపశువుకాలికిగలగాయము వేడినీళ్ళతో బాగాకడిగి, ఆగాయములో ఈచూర్ణమువుంచి, ఆపైని నిమ్మపండ్లరసము పిండవలసినది. దీనివలన యీజాడ్యము నివారణయగును.

## మణుపుకాలికి చికిత్స.

క. విరసంబు కాలిమణుపుకు।
నిరుగడనే నంగుళములు నిక్కవచ్చున్।
అరయగ చూడినగాదే।
సురుచిరముగ నక్కదుగ్ధ నూతముగట్టున్॥

తా॥ కాలు మెత్తబడి మడిగినప్పుడు కాలికి రెండువైపుల 5 అంగుళములు పొడవున కాల్చినయెడల నివారణమగును.

## సాధారణపు తెగుళ్లు.

గీ. దూలినేరేడు గలిజేరు మూలమువస।
కొమ్ము మిరియములును గూడి సెమ్మితోడ।
మెత్తగానూరి కన్నులమీదబెట్ట।
గానుపశుల తెవులులుమానువేగ॥

తా॥ దూలగొండి, నేరేడు, గలిజేరు వేళ్లు, వసకొమ్ము, మిరియాలు మెత్తగానూరి కంటిమీద బెట్టినట్టయితే పశువుల తెగులుమానును.

## శలతెవులుకు చికిత్స.

### 1 వ చికిత్స.

క. శలతెవులు దాకిచిక్కిన।
గలితో నీమందునూరి కన్నుల నిడినన్।
కలవిడచి రేలయాకును।
నలయగ పొగబెట్టరోగ మంతటమానున్॥

తా॥ శలతెవులు బట్టిచిక్కిన పశువులకు కడుగుతో పైనుదహరించబడిన మందునేనూరి కన్నులకుబెట్టి రేలాకుపొగ విస్తారముగా బట్టించిన యెడల రోగముమానును.

### 2 వ చికిత్స.

క. శలతెవులు దాకుపసికిని।
కలయంగా నొడలినింప గన్నులనింపన్।
వెలివిడి యాకును పసికిని।
గలయగ పొగబెట్టమాను గడుశీఘ్రమునన్॥

తా॥ శలతెవులు దాకినపశువునకు ఒంటినిండా, కన్నులనిండా రేలాకుపొగ వేసినట్టయిన శీఘ్రముగా కుదురును.

## ఈదుపులికి చికిత్స.

గీ. ఈదుపులియుదాకి ఇరుగాళ్లువీపును।
రాకయున్న పసికిరావిచెక్క।



మరియు బచ్చిపాలు మరువక నాల్నాళ్ళు।
గొట్టెడేసిపెట్ట గోవులేచు॥

తా॥ పశువునకు ఈదుపులిబుట్టి రెండుకాళ్లును వీపును సాగకున్న యెడల రావిచెక్క పచ్చిపాలు కలిపి నాలుగురోజులు తప్పకుండా రోజుకొక గొట్టము చొప్పున బెట్టినచో గోవుకు వచ్చిన రోగము మానును.

## కల్లవాపుకు చికిత్స.

గీ. కల్లవాపుపసికి గడువాచెనేనియు।
చుట్టువాతబెట్టి మట్టుగాను।
కాలగంపెడుపాలు కలయంగబోసియు।
బూయవాపుమాని పోవుబసికి॥

తా॥ పశువునకు కల్లవాపువాచినయెడల ఆవాపుచుట్టును వాతబెట్టి ఆవుపేడ పాలు కలిపి ఆవాపుమీద బూసిన కల్లవాపు మానును.

గీ. వావిలాకుపసరు వల్మీకమునగల్పి।
పైనిబూయవాపు పసికిమాను।
వేగజేయవలయు బాగుగానప్పుడు
కుదురు గల్లవాపు గోవులకును॥

తా॥ పుట్టమట్టితో వావిలాకుపసరుకలిపి శరీరమునకు పూయగా పశువులకు కల్లవాపు మానును.

## తిక్క తెగులునకు చికిత్స.

గీ. తిక్క తెవులుదాక తిరముగాశృంగముల్।
కొనలయందుమరుగు కోకజుట్టి।
నూనెదడిపికనులు గానకుండగగట్టి।
దివియలెత్తగడియ దీరువిక్క॥

తా॥ తిక్క తెవులుదాకిన పసరమునకు కొమ్ములచివరను గుడ్డలు చుట్టి నూనెతోదడిపి పసరముకు కన్నులు కనుపడకుండా మూయగట్టి ఆకొమ్ములతుదలను దీపములు వెలిగించినయెడల ఒక్కగడియలో తిక్క కుదురును.

## కామెర్లకు చికిత్స.

ఉ. కన్నులువాచి తోయములు గారినయంత మరీచిపిప్పలిన్।
సన్నగనూరి పెట్టుడొక న్యూనతదుట్టదు కామెరైనపా।
కన్నులగుంటకల్రసము కాటుకబట్టియు తద్రసంబుతో।
గన్నులబెట్టగాసిలక కామెలుమాను దినాష్టకంబునన్॥

తా॥ పశువునకు కామిలారోగమువచ్చి కన్నులువాచి నీరుగారుచున్నయెడల మిరియాలు పిప్పళ్లు మెత్తగానూరి కన్నులలో పెట్టవలెను. ఇట్లు వేయుటవలన కండ్లజబ్బు తీరును.

## మరియొకవిధము.

గుంటకలగరాకు రసముతో కాటుకబట్టి ఆకాటుక కండ్లకుబట్టిన యెడల ఎనిమిదిరోజులకు కామెర్లుమానును.

## నీరుగారుకండ్లకు చికిత్స:

క. పులుగుడుమూలముగోగియు।
జలములతో గూడరాచి యక్షులనిడినన్
పలుమరునీరుంగారుట।
వెలనొప్పియుబసరమునకు వేగమెమానున్॥

తా॥ పులుగుడువేరు గోగి వీటిని నీళ్ళతో అరగదీసి కంటిలోబెట్టిన యెడ పశువునకు కండ్లునీరుకారుట మానును.

(2)

గీ. నీడగట్టిమేపు నీళ్ళుమబెట్టుచు।
పదిదినాలుసురభి వపలకరసి।
రేపుమాపు కంటిలోపల చొరమీను।
రెట్టయిడినజెడిన దృష్టివచ్చు॥

కండ్లు జబ్బుచేసిన యావును నీడను గట్టివేసి మేత నీళ్లుబెట్టుచు రాత్రింబగలు ఉదయమున సాయంత్రమునకంటిలో చొరపియ్యి ఉంచినట్టయితే బాగుపడును.



(3)

గీ. అందుబోకయున్న దుండిలవశేముల।
పసరుతోమరీచిదశకచూర్ణ।
మలవరించిపువ్వుగల యావుకంటిలో।
బోయ నారునెలలపువ్వుమాను॥

తా॥ మునుపుజెప్పిన దానిచే జబ్బు కుదరనియెడల దుండిలపాకుపసరుతో పదిమిరియపుగింజల నరగదీసి ఆవుకంటిలో బెట్టినయెడల ఆరునెలలకు పువ్వుమానును.

(4)

క. ఆరెదొండాకుమిరియము।
క్షీరంబునుపోసినూరి క్రియతోబసికిన్।
నేరుపుతో గన్నులనిడ।
గోరికపదిదినములకును గుదురునుపసికిన్॥

తా॥ ఆరెదొండాకు, నల్లమిరియము, పాలతో కలిపినూరి కండ్లకు బెట్టినయెడల పదిదినములనాటికి ఆపశువుకుగల కంటిబాధ కుదురును.

(5)

క. విచ్చలవిడి బసరంబున।
కిచ్చకురామేపుబెట్టి ఇరుమారుఘృతం।
బచ్చుగబెట్టిననయముగ।
వచ్చుం బదిదినములకు నవారితదృష్టిన్॥

తా॥ స్వేచ్ఛగా పశువునకు మేతబెట్టుచు నిత్యము రెండుపర్యాయములు నెయ్యి కండ్లలోవేసినయెడల దృష్టి చక్కబడును.

## యూనానీ చికిత్సలు.

సైంధవలవణం, పొంగించిన వెలిగారము, బంగాళావుప్పు, ఇవి దినుసు కొక్కతులముచొప్పున కలిపి మెత్తగానూరి ఆచూర్ణమును ఆవుపంచితములోకలిపి, త్రాగించవలయును. ఇట్లు మూడుదినములవరకు త్రాగిస్తూ

ఆచూర్ణమునే కొంచెము పొట్లముగట్టి వెచ్చజేసి నేత్రములకు కాపినట్టయితే కండ్లనుండి విస్తారముగా వచ్చునీరు కట్టును.

## అవిరికి చికిత్స.

గీ. పేరియున్న నెయ్యి పెంచికపాడియును।
అవిరిపెరిగెనెని యరటిపసరు।
మాపుకంటిలోన మరువక బెట్టిన।
నేనుతిథులకెల్ల మానుబసికి౯।

తా॥ అవిరిపెరిగిన పశువునకు పేరిననెయ్యి కుందెపెంకుపాడి అరటిదుంపరసము, జబ్బుచేసిన కంటిలో పోయుచు వచ్చినయెడల అయిదు రోజులనాటికి ఆబాధ నివారణయగును.

## పువ్వులకు చికిత్స.

క. దిరిశపుచెక్కలరసమును।
మిరియంబును గలయనూరి మెదిపినపట్ల౯।
నిరవుగ నాలుగుపూటలు।
విరసపుచెవిపిడువ పువ్వు వేగమెమాను౯॥

తా॥ దిరిశనచెక్క రసము, మిరియాలునూరి నాలుగుపూటలు, కుడికన్ను బాధగానున్నయెడల యెడమచెవిలోను, ఎడమకన్ను బాధగానున్నచో కుడిచెవిలోను పోసినయెడల పువ్వు త్వరగా మానును.

క. పశికంట పువ్వుబుట్టిన।
మసలక దొండాకుపసరు మరిచము రెండు౯।
పొసగంగ నూరికన్నుల।
వెసబెట్టిన పువ్వులన్ని వేగమెమాను౯॥

తా॥ పశువుకంటిలో పువ్వువేసినయెడల దొండాకు పసరు, మిరియములు, నూరి కన్నులకు బెట్టినయెడల పువ్వును మానును.

## నిలువుకండ్లకు చికిత్స.

క. నిలువులుబడినను దొమ్మిది।
నెలలైనను వచ్చుజుమ్మ నెరయగముత్సం।



ధులమీద రెండువాతలు।
తెలియంగా బెట్టిరేని దృష్టులువచ్చును౯॥

తా॥ కండ్లునిలువులుపడ్డ పశువునకు 9 నెలలు దాటిపోయినను, ముత్సంధులపైని జాగ్రతగాచూచి రెండు చురకలు వేసినయెడల కండ్లుబాగగును.

## పువ్వులకు చికిత్స.

### 1 వ చికిత్స.

నాలుగైదు ఇండుపు గింజలుకాల్చి పొడుముచేసి అందులో సమపాలు పంచదార కలిపి రోజు 1 కి నాలుగైదుసార్లు కంటికివేస్తే కంటిలోని పువ్వునిమ్మళించును.

### 2 వ చికిత్స.

మూర్కొండాకు పసరు, దొండాకు పసరు కలియబోసి, యెర్రగానున్న సీసాపెంకును మెత్తగానూరి వస్త్రగాలితము చేసిన చూర్ణము ఆపసరుతో గట్టి పడడానకుపట్టినంత చూర్ణము కండ్లకు పెట్టుచుండిన పువ్వులు నివారణమగును.

### 3 వ చికిత్స.

పావుశేరు సీసము, పావువేరు కర్పూరశిలాజితు ఈరెండును కలిపి మెత్తగానూరి ఈచూర్ణములో అర్ధశేరు కురువిందము మెత్తగా మెదగనూరి వస్త్రగాలితముచేసి, ఆచూర్ణము కంటిలోవేస్తే పువ్వులు నయమగును.

### 4 వ చికిత్స.

పావుశేరు సీసము పది దానిమ్మపండ్లరసముతోనూరి కాటుకగా మెదిగినపిమ్మట నేత్రములకు పెట్టవలెను.

### 5 వ చికిత్స.

పావుతులం సాలామిశ్రి అరతులం మైలతుత్తం పావుతులం ఖర్జూరపువిత్తులు ఒకగారకాయ పావుతులం చిల్లగింజలు ఇవన్నియు కలిపి యే

పూటకాపూట సరిపడునంత గంధముతీసి నేత్రములకు బెట్టుచుండవలెను.

## 6 వ చికిత్స.

పావుశేరు పటికపొంగించి పేలాపుగింజచేసి అర్ధశేరు మైలతుత్తం పావుశేరు వెన్నపూస ఈమూడున్ను బాగా కలియనూరి కన్నులకు బెట్టవలెను.

## 7 వ చికిత్స.

దిరిశనపువిత్తులోని పలుకు కందిపప్పు బద్దయును నిమ్మకాయరసముతో అరగదీసిన గంధము పట్టుతోనైనా దూదితోనైనా అద్ది పువ్వుబుట్టిన కంటిలో బెట్టుచున్నయెడల క్రమక్రమముగా నయమగును.

## 8 వ చికిత్స.

రసము తియ్యకుండా వున్నపుడుక లక్కపలుకునోట్లో నానబెట్టి అవమ్మివుండలో దూదితడిపి ఆదూదివత్తి కంట్లోపెడితే నయమగును.

## 9 వ ప్రశస్తమగు చికిత్స

తాచుపాముతలకాయ కోసితెచ్చి దానినోటిలో ఒకతులముయెత్తు లవంగాలుపోసి నూరివుంచి, 20 నిమ్మకాయలు కాయ 1 కి రెండుచెక్కలుగాకోసి, ఒకకుండలో అడుగున 20 చెక్కలుపరచి, వాటిమీద ఆతలకాయనుంచి, దానిపైని తక్కిన 20 చెక్కలుపెట్టి ఆకుండమూతికి యెంతమాత్రము సందువుండకుండా మూతవేసి, భూస్థాపితముచేసి 40 రోజులు వుంచితీసి, ఆలవంగాలు బాగా ఆరబెట్టి, సీసాలోవేసివుంచి, అక్కరవచ్చినప్పుడు ఈలవంగాలు చనుబాలతో అరగదీసి ఆగంధమును యేనుగులకు గురివిందగింజయెత్తు, గుఱ్ఱములు, పశువులు మొదలైన జీవరాసులకు పెసరగింజయెత్తు, మనుష్యులకు తమిదెగింజయెత్తుచొప్పున, సమస్తజీవరాసులకున్ను ఆయాజంతువుల స్థూలసూక్ష్మప్రమాణములు కనిపెట్టి, వాటివాటి తరగతిక్రమముచొప్పున కన్నులకు పెట్టుచున్నయెడల, ఏకారణముచేబుట్టిన పువ్వులైనను హరించిపోవును.



## 10 వ చికిత్స.

సీసాపెంకులు మెత్తగా నలగనూరి చూర్ణముచేసి, కొంచెము గొట్టములోపోసి నేత్రములలో పొరనూదినయెడల, కండ్లపొరలుగోసి తిరుగా పొరలుపుట్టకుండును.

ఈపొరలు ముదిరి రోజునకొకపొరచొప్పున 8 రోజులకు 8 పొరలుగప్పి గ్రుడ్డంతయు తెల్లబడి పుప్పికూడా బట్టేవరకు తెలియకపోయినపక్షమున ఈక్రిందవ్రాయబడిన చికిత్సలు జేసినట్టైతే బాగగును.

## 11 వ చికిత్స.

పావుతులం పాలతుత్తము (గుల్భాపిరీ) పావుతులం కుంకుడుపప్పు పావుతులం అమరశిలగంధకము రెండు తెల్లగురివిందగింజలు ఈ 4 గు వస్తువులు నిమ్మకాయపులుసుతో మర్దనచేసి ఏడుదినములు కండ్లకు కలికము వేయవలయును.

## 12 వ చికిత్స.

పొరలు శస్త్రిముతో కోసి, తీసి, (గాడ్చి) అనే జాతిచేపనుదెచ్చి కుమ్ములోబెట్టి యుడికించి దానిమాంసముతీసి బిళ్ళచేసి నేత్రములమీదవేసి కట్టు కట్టుచు రావలెను. ఈప్రకారము ప్రతిదినము తాజాబిళ్ళచేసి నయమగువరకు నేత్రములకు కట్టుగట్టుచుండవలెను.

## 13 వ చికిత్స.

బొమ్మజెముడుపాలు ఒకదినమున కోడియీకెతో నేత్రములకు రాచినపిమ్మట, మూడవదినమున వెన్నపూస నీరుల్లిపాయరసము దొండాకు రసము ఈమూడునుకలిపి నేత్రములకు కలికమువేస్తే కండ్లమసకలు వదలి గుడ్లతెలుపు హరించి విమలమగును.

## 14 వ చికిత్స.

సబ్బు పటికబెల్లము సమభాగములుగచేర్చి మెత్తగా నలగనూరి కలికమువేస్తే కండ్లలోబుట్టిన పుప్పిజచ్చి తేటబడును.

## 15 వ చికిత్స.

నేత్రములకు జీడిచమురు కోడియీకెతో వేస్తే క్రియకట్టును.

## 16 వ చికిత్స.

నేత్రములకు ఒకచుక్క జిల్లేడుపాలు కోడియీకెతో వేస్తే బాగగును. ఈపైనివ్రాయబడిన చికిత్సలలో బొమ్మజెముడుపాలతో చెప్పినక్రియ నేత్రరోగములకు మిక్కిలి ప్రశస్తమని తెలియవలయును.

### కనుగుడ్లు తెల్లబడినందుకు.

## 17 వ చికిత్స.

యేనుగుకాలిగోరు నీళ్ళతో అరగదీసినగంధము కన్నులకు బెట్టిన కనుగుడ్డు యేకారణముచేత తెల్లబడినను నెప్పటియట్లె స్వచ్ఛమగును.

## 18 వ చికిత్స.

ఆయిదు పచ్చగాజులు కాల్చినభస్మము నిమ్మకాయరసముతో మెత్తగా మర్దనచేసి కలికము వెయ్యవలయును.

## 19 వ చికిత్స.

పిప్పళ్లు శొంఠి సమపాళ్ళగను తేనెతో మర్దనచేసినది నేత్రములకు కలికము వెయ్యవలెను.

## 20 వ చికిత్స.

పొగడవిత్తులు నీళ్ళతో మర్దనచేసినకాటుక కలికము వేయవలయును. దానిని దాఖలాచూచి ప్రశస్తమైనదని కనుక్కోబడినది.

### నేత్రములయందలి పుప్పిచచ్చుటకు.

## 21 వ చికిత్స.

అర్ధతులం వాడనేపాళపువిత్తులు మెత్తగానూరి సన్నపుగుడ్డను మూటుగట్టి ఆమూట కనుబొమపైని అనుకొనియుండునట్లు కట్టి ఆమూటపైని నీళ్ళబిందువులు విడుస్తూ క్షణమునేపుంచి ఆమూటలోనుండి ఒక్కనీటిచుక్క కంటిలోనికి జారిపడుట కనిపెట్టి ఆవెంటనే ఆమూట విప్పివేసి కంటిపైని చుట్టున్ను వెన్నపూస పట్టిస్తే పుప్పిచచ్చి నయమగును.



### పువ్వుమానుటకు.

## 22 వ చికిత్స.

పసిబాలుర ఆత్మజలము, అనగా 7 దినముల పురుషశిశువుయొక్క మూత్రము తెచ్చి నేత్రములలో విడిచిన నయమగును.

## 23 వ చికిత్స.

పండుగారకాయలోని గుజరున్ను పాతచిల్లపెంకున్ను ఈరెండువస్తువులునూరి ఇందులో చిల్లవిత్తులు నిమ్మకాయరసమున్ను కలిపి మెత్తగా కలియమర్దనచేసి, దానిని కోడిఈకతో నేత్రములకు బెట్టిన ముదిరిన పువ్వులైనను నయమగును.

### దెబ్బతగిలినందున కంటిలోబుట్టిన తెలుపుకు.

## 24 వ చికిత్స.

జిల్లేడుపాలొక బిందువు కంటిలో వేయవలయును.

## 25 వ చికిత్స.

ఆవుపాలుగాని నీళ్లుగాని కాగబెట్టి అందులో గుడ్డపాట్లమువలెగట్టిముంచి దానితో నేత్రమంతయు కాచినవెంటనే పచ్చిపసుపు వస శొంఠి జేగురు ఉప్పు ఈ 5 వస్తువులున్ను ఒకొకటి మూడేసితులములున్ను పిప్పళ్లు, పిప్పలికట్టె, పాపడుభారు అనగా సజ్జాకారము ఈమూడువస్తువులు ఒకొక్కతులమున్ను, నాల్గుతులములసబ్బు, పదితులములనువ్వులనూనె పదితులములనెయ్యి. ఈవస్తువులన్నిటిలో నూనె, నెయ్యి వినాగా, తక్కినవన్నియు మెత్తగా కలియనూరినది నెయ్యి నూనెతో కలిపి పదినిమ్మకాయలరసముతో కంచుపళ్లెముమీద కంచుచెంబుతో మర్దనచేసి, ఆమలామమందు కంటిచుట్టున్ను పట్టువేసినవెంటనే పుట్టమన్ను నీళ్ళలోకలిపి యీడికించి ఆపట్టుమీద రాతండ పట్టుమాతవేసిన మరుదినము వేడినీళ్ళతో కడిగితే తెలుపు నివారణమగును.

## రేచీకటికి.

### 26 వ చికిత్స.

చేపకొవ్వు తేనెయుకలిపి నేత్రములకు బెట్టవలయును.

### 27 వ చికిత్స.

నేత్రములనిండా ఆవువెన్నబెట్టి పైని చన్నీళ్లు కొట్టవలెను.

## కొయ్యెగండలు, లేక కండ్లకొలుకులలో దుర్మాంసము పెరిగినందుకు.

### 28 వ చికిత్స.

దుర్మాంసము సళాకుతో మెల్లగతీసి కొలికిలోనికిదెచ్చి శస్త్రముతో కోసివేసినపిమ్మట పసుపుకొమ్ముకాల్చిన మసి పట్టించవలెను.

### 29 వ చికిత్స.

కుంకుమపువ్వు, కరక్కాయ, ఆముదము ఈమూడువస్తువులు సమభాగముచేసి కలబందమట్టరసముతో మర్దనచేసిన కాటుకలో తేనెకలిపి నేత్రములకు కలికము వెయ్యవలయును.

### 30 వ చికిత్స.

మిరియాలు మెత్తగానూరినచూర్ణము రోజుకు నాలుగుమార్లు గొట్టములోపోసి నేత్రములలో పారవూదుచుండవలయును.

### 31 వ చికిత్స.

సురేకారము పసుపు సమభాగములు మెత్తగానూరి ఆచూర్ణము గొట్టముతో కండ్లలోనికి పారవూదుచుండవలయును.

### 32 వ చికిత్స.

వస చూర్ణముచేసి పైనివ్రాసినప్రకారంగానే కండ్లలో పారవూదవలయును.



## కంటిరెప్పల వెంట్రుకలూడి అక్కడచిన్న మొటిమలుబుట్టి అవినేత్రములు మొదలు ముఖము వరకు అల్లుకొని యుండినచో.

### 33 వ చికిత్స.

నేత్రములపైని పచ్చి మైలతుత్తము కట్టుగట్టి ఒక ఝాామువరకుంచి, విప్పివేస్తూ ఈరీతిగా మూడుదినములు చేయవలెను.

### 34 వ చికిత్స.

నేత్రములక్రిందకూడా నొకవేళ చిన్నబుడుపులు బుట్టినయెడల వాటిని ముందుగా యిటుకరాతితో రాచి ఆపైని మైలతుత్తము పట్టించవలెను.

### 35 వ చికిత్స.

సజ్జాకారం, పసుపు, నల్లజీలకర్ర, కలవంజీలు, ఈనాలుగువస్తువులు సమభాగములు మెత్తగానూరి. ఆవుచేదు, చేపనూనె, ఈరెండున్ను అందులో కలిపి పట్టించి, నల్లజీలకర్ర, ఖడ్డీలక్క ఈరెండువస్తువులు ఒక్కొకటి 20 తులముల చొ॥ కలిపి మెత్తగా నలగదంపి, గచ్చాకురసముతో పదునుజేసి, వెలక్కాయంతలేసి రెండువుండలుచేసి, రేపుమాపు ఈరెండు వుండలు తినిపిస్తూ ఈప్రకారము రెండు వారములు చేయవలయును.

### 36 వ చికిత్స.

దెబ్బతగిలి కంటిలో పువ్వువేసినయెడల ఉప్పున్ను, పాచినీళ్లున్ను నోట్లోపోసికొని నమలి, ఆనీళ్ళుగొట్టముతో కనుగుడ్లుమీద పారవూదవలెను.

### 37 వ చికిత్స.

రెండవది కుంకుడుకాయగంధము కోడియీకతో పట్టించవలెను.

### 38 వ చికిత్స.

మూడవది పాలుతాగుచుండు మనిషిపిల్లకాయమలమును, ఆకనుగు

డ్డుమీద పట్టించేది. ఈమూడింటిలో దేనివల్లనైనను కంటిలోని పువ్వు కదురును.

నేత్రములకు పొరలుగ్రమ్మి గుడ్డు తెలుపెక్కివుండి అందులో పురుగుకూడా పుట్టియుండెనా,

### 39 చికిత్స,

దబరాగ్నిలో నీళ్ళుపోసి ఆనీళ్ళపైని కొబ్బరినూనెపోసి, ఆపయిని నీరుల్లి విత్తువేసి, ఆగిన్నె పశువు ముఖమువద్దకి తీసికొనివచ్చి ఆపశువు ముఖమునకు బురకావేసి ఆలోగానుండిన గిన్నెలో కాలిన యినుపతునకవేస్తే ఉడుకుపుట్టి ఆవిరి కళ్ళకు బాగా తాకేటట్టు పట్టిస్తే ఆకండ్లలో పుట్టిన పుప్పిపురుగు రాలిపడి నేత్రములు స్వచ్ఛముగా నుండును.

పశువు కంటిరెప్పలో తెలుపువన్నెకనబడినప్పుడు, అది జలుబుచే గలిగిన లక్షణమని గ్రహించి,

### 40 వ చికిత్స.

రోజుకు ఒకటంకమెత్తు అల్లమునూరి వుండచేసి యెద్దులకైనపశుమున, దానాపెట్టిన వెనుక తినిపిస్తూ, ఈప్రకారము నాలుగురోజులు పెట్టితే నయమగును.

## నేత్రము లెఱ్ఱబారినందుకు.

### 41 వ చికిత్స.

పూట 1 కి అరకాసుయెత్తుగల పొంగించిన పటిక, $\frac{1}{4}$ టంకమెత్తు నల్లమందు, ఈరెండును చింతాకురసముతో, కాలవేసిన వేడిపారమీద వేసి మర్దనచేసి కలికము వేయుచుండవలెను.

### 42 వ చికిత్స.

చిల్లగింలు, చింతవిత్తులు, సాలామ్రశ్రీ మైలతుత్తము కొద్దిగా యేపూటకాపూట సరిపడట్టు, ఈనాలుగు దినుసులు కలిపితీసిన గంధము కలికము వేయవలెను.



## దెబ్బతగిలిన కంటికి తెలుపుబుట్టియుండినట్లయితే.

### 43 వ చికిత్స.

మిరియాలు, అక్కలకఱ్ఱ, లవంగాలు, ఉప్పుడుబియ్యము, ఈనాలుగున్ను సమభాగములుగాజేసి నిమ్మకాయరసముతో మెత్తగా కలియమర్దన చేసి కోడియీకతో కంటికి పట్టించవలెను.

### 44 వ చికిత్స.

చిన్నపిల్ల తలవెంట్రుకలు కొంచెము వెచ్చజేసి, నిమ్మకాయరసముతో కాటుకగా మర్దనచేసి, అందులో యేనుగుగోరు కొంచెమరగదీసి, పింగాణి పెంకుతునక అందులో 5 సార్లు అరగదీసి, తంగేడుచెట్టున గూడబెట్టిన పురుగు తలకాయద్రుంచి, ఆపురుగును కాటుకలోవేసి మెత్తగా నూరి, యీకాటుక కోడియీకతో కంటికి పట్టించవలెను.

N. B. కాక మందువల్ల కోత యెక్కువైనప్పుడు, మేకపాలతోనైన ఆవుపాలతోనైనా తడిపి గుడ్డవత్తి కన్నులపైని వేస్తే ఆరోగ్యమగును.

## గువ్వతెగులుకు చికిత్స.

క. గువ్వతెగులైన పసికిని ।
విచ్చనువాలంబు గుత్తి వెంట్రుకలూడన్ ।
మవ్వము చెడు కడుబెగడుచు ।
క్రొవ్విడి వెడగుండలగుచు గుందున్ తిరుగున్ ॥

తా॥ గువ్వతెగులు దగిలిన పశువునకు తోకవెంట్రుకలూడాగా చిరాకుతో దిరుగుచుండును.

సీ. ఈగువ్వతెగులును వేగమెచూన్పంగ,
గలబంపమట్టలు కడువదెచ్చి ।
కల్లుప్పునావాలు నల్లంబుసమముగ,
గూడంగనన్నియు గ్రుమ్మపెట్టి ।
పుల్లకడుగులోన బోసియామందులు,
మురుగంగనిచ్చుచు మూడుతిథులు ।

పసికిఁబెట్టుచునుండి బడవాఱిపడునట్టి,
తోకగురుసుమరి దునిమివైచి।

గీ. వేడినేతిలోన వెలయంగ గొనదోక।
బెట్టివిడచెనేని గొట్టెడేసి।
మందుబెట్టెనేని మానుసహదేవు।
మతముతోక గురుసుమందులివియు॥

తా॥ గువ్వతెగులుబుట్టిన పశువునకు కలబందమట్టలు రాతియుప్పు ఆవాలు, అల్లము, సమముగా కలిపి త్రమ్మి, పులికడుగులో వేసి మూడు రోజులు మురగనిచ్చి, గురుసు తెగులుబట్టిన తోకను చివరదునిమివేసి, వేడి నేతిలోముంచి, పైనుదహరించబడిన మందు పూటకు గొట్టముచొప్పున వేసి నట్టయితే తోకగురుసుమానును. ఇది సహదేవుని మతము.

## చూలునిలుచుటకు.

గీ. అడవితుమ్మగింజ కడుమెత్తగానూరి।
వెన్నతోడ నెనుపకన్నులకును।
బన్నగానుబెట్ట పదియారుదినములు।
చూలుపడ్డలకును చూలునిలచు॥

తా॥ అడవిచెమ్మగింజ మెత్తగానూరి వెన్నతో పదియారుదినములు జూలు కారుకువచ్చిన గేదెపడ్డకన్నులకు బెట్టినయెడల చూలునిలుచును.

క. ఆకుకరివేముబెట్టిన।
నాకోడెలుఁగావుగల్గు నాబెయ్యలకున్।
జేకొని యీక్రియజేసిన।
ప్రాకటముగ చూలుపాల పండ్లనెనిలచున్।

తా॥ కోడెలకు కరివేపాకు తినిపించిన యెడల బలముగలుగును ఆవు పెయ్యల కీక్రియ జేసినయెడల, తప్పకుండ పాలపండ్లు ఊడకముందే చూలుకట్టును.



## కొరనెలనీనిన పశువుకు చికిత్స.

క. కొరనెలనీనిన పశువుకు।
దురిమిడియును వెదురుటాకు ద్రోవగజేయున్।
దరినీన లేని దానికి।
గురులున్ వెదురాకు మేప గొబ్బుననీనున్॥

తా॥ నెలతక్కువగానీనిన పశువుకు దురిమిడియాకు వెదురాకు తిని పించినయెడల బాగగును ప్రసవముకాక శ్రమపడుచున్న పశువుకు తలవెం ట్రుకలు, వెదురాకు మేపినపక్షమున త్వరగా ఈనును.

క. ఆలేగ నొక్క మాసము।
గాలిని దడవుండనీక కప్పుచు దానిన్।
బాలుగడు పెక్కుగుడువక।
చాలినక్రియ వెన్నబెట్ట జావకబ్రతుకున్॥

తా॥ ఆట్లు నెలతక్కువగా బుట్టినలేగను ఒక మాసమువరకు విస్తారము గాలి బడనీయకుండ మరుగునబెట్టుచు పాలు విస్తారముగా త్రాగని య్యక తగుమాత్రము వెన్న బెటుచున్నయెడల లేగ చావక బ్రతుకును.

## పాలుచేపుమందు.

కట్టనీకపొడిచి కడుక్రేపునొల్లక।
మసలిపితుకనీని పసికినయున।
పుల్లతీగబొదల బూసినాదించిన।
పిదుకనిచ్చునెట్టి మొదవులయిన॥

తా॥ కట్టనియ్యకుండ పొడుచుచు దూడను దగ్గరరానియ్యక పాలు పితుకనియ్యక యుండుపశువులకు పుల్లతీగపొదుగున బూసి పొదుగును మీదికిగొట్టినయెడల ఎట్టిపశువులయినను పాలు పిదుకనిచ్చును.

## మావితిన్నదానికి.

క. తనమావి వయిచిమేసిన।
ననుములునుం బచ్చిపుచ్చ యాకురసంబున్।

వినుచల్ల గలిపిపెట్టిన।
దనయెదలో మావిగరికి తప్పకచేపున్॥

తా॥ పశువు తనమావి తానుతిన్నట్టయితే అసుములు, పచ్చిపుచ్చాకురసము చల్లలో గలిపిపెట్టినయెడల కడుపులోని మావికరిగి తప్పకుండా చేపును.

## తొలిచూలిదౌష్ట్యము చికిత్స.

క. వెలది పులిగంటినెయ్యిని।
పులకండముపాలు నాల్గుపూటలు బెట్టన్।
దొలుచూలు పడ్డ యెడలను।
గల క్రౌర్యంబెల్లమాను గ్రక్కున జేపున్॥

తా॥ ఆడుపులి నెయ్యి, కలకండ, పాలు నాలుగుపూటలు బెట్టినట్టాయితే తొలుచూలావుకుగల దౌష్ట్యముమాని చేపును.

## దూడనుమరుగుటకు చికిత్స

క. చల్లయును తాడికాయలు।
కల్లుప్పును జీలకర సుగంధియుబోయన్।
దొల్లితన క్రేపునుండగ।
నొల్లనియదియైన బాయకుండునె యెందున్॥

తా॥ చల్ల, తాడికాయలు, సైంధవలవణము, జీలకర్ర, సుగంధి నూరిపోసినట్టయితే దూడ నొల్లనియావు ఒకక్షణమైనను విడువకుండును.

## పాలిచ్చుటకు చికిత్స.

క. నెయ్యియు గోధుమగంజియు।
బోయ్యుచు సురభులకు నాల్గుపూటలుదానన్।
గయ్యాళిపసరమైనను।
పెయ్యకరచి పంచటిలుచు బితుకగనిచ్చున్॥

తా॥ నెయ్యి, గోధుమగంజికలిపి నాలుగుపూటలు ఆవురుబెట్టినయెడల యెంత దుష్టపశువైనను దూడకొరకరచుచు చేపి పాలిచ్చును.



## ఆవుచేపుటకు చికిత్స.

క. అడ్డసరపాకు మలిమిడి।
గడ్డయు గల్లుప్పు జీలకర్ర సుగంధిన్।
బిడ్డకుబోయగ నేపున।
అడ్డెడు పులిచల్లతోడ నదిదిని చేపున్॥

తా॥ అడ్డసరపాకు, మలిమిడిగడ్డ, రాతిఉప్పు, జీలకర్ర, సుగంధి నూరి ఆడ్డెడు పులిచల్లతో ఆవుకు పోసినయెడల చక్కగా చేపును.

## చూలునిలువనిదానికి చికిత్స.

ఆ. ఫలముగానిగొడ్డు పడ్డకుబావర।
పండురసముపచ్చి పాలతోడ।
బెట్టినపుడు కలయబెట్టి మేకలనెయ్యి।
బెట్టనిల్చుచూలు నెట్టిపసికి॥

తా॥ చూలుగొనని గొడ్డు పశువుకుపాపరపండురసము పచ్చిపాలతో గలిపి మేక నెయ్యిబోసి పెట్టినట్టయితే చూలునిల్చును.

### 2 వ చికిత్స

బూడిదెగుమ్మడికాయ, అరటిదుంపవేళ్లు, మేడివేళ్ళు జీడివిత్తులలోని పలుకులు ఇవి నాలుగున్ను ఒకటొకటి 6 తులములచొప్పున నలగద్రొక్కి రెండుశేర్లు ఆవుపాలతో కలిపి త్రాగించవలెను.

### 3 వ చికిత్స.

అర్ధశేరు చిన్నరొయ్యలు, నూనెలో వేయించి తినుపించవలయును తోజున్ను ఇదేప్రకారముగా మూడురోజులవరకియ్యవలయు.

## దూడనుమరగనిదానికి చికిత్స.

గీ. ఈనిపెయ్యనర్మిలించగలేగను।
గుడవనీక దూడబొడిచెనేని।
గోవులకును కొండగోగురసంబున।
నొడలబూయక్రేపు గుడువనిచ్చు॥

తా॥ ఈనిదూడపై ప్రేమలేక కుడుచుకోనియ్యక పాడిచేగోవులకు, కొండగోగురసము నోడలిప్పై బూసినట్టయితే దూడను గుడువనిచ్చును ఆరసము ఒకగొట్టము త్రాగనియ్యవలయును.

## చేపనిపశువులకు చికిత్స.

క. వలనుగ చేగొండాకును।
వెలియావలుజీలకర్ర విసుకల్లుప్పున్।
బులిచల్ల గలిపిపెట్టిన।
వెలయుచు పసరంబుజేపు వేగమె తరిలోన్॥

తా॥ చేగోణిదాకు తెల్లావాలు జీలకర్ర కల్లుప్పు వీటిని పుల్లనిచల్ల లోకలిపి పెట్టినట్టయితే త్వరగా చేపును.

క. ఆయాకును స్వీయంబగు।
తోయంబునుబచ్చిపసపుతో మిరియంబున్।
జేయుడు ముక్కుననస్యము।
జేయగ పసరంబుజేపు శీఘ్రమెతరిలోన్॥

తా॥ ఆచేగోణిదాకురసము మిరియము పచ్చిపసపు పశువునీరుడు తోకలిపి నూరి ముక్కులో నస్యముచేసినట్టయితే ఆవులు త్వరగా చేపును

గీ. కన్నెకొమరతీగెగడ్డతో నలవిరి।
గాకునూరి ముద్దగారవముగ।
నువ్వుపిండితో దనువునబుయ్యంగ।
గుడువనీనిపసికి గుణమువచ్చు॥

తా॥ కన్నెకోమలితీగసమూలము విరిగాకు నువ్వులపిండితో కలిపి నూరి శరీరమునకు బూసినట్టయితే పశువుదూడను గుడువనిచ్చును.

### 2 వ చికిత్స.

క. గడియయు ప్రొద్దుండగనా।
పిడియంబుచ్చుచునులేగ ప్రేమనునపుడ।



ప్పిడి యగలరసము క్రేపును।
నొడలబులిమి నాకనియ్య వడిగొనజేపున్॥

తా॥ గడియప్రొద్దుండగా పశువుకరిలోచెయ్యి జొనిపిత్రిప్పి ఆచే జేతిని దూడశరీరమున రాచి ఆవుచే నాకించినయెడల శీఘ్రముగాచేపును.

### 3 వ చికిత్స.

క. తొలుచూలు పడ్డకుడువం।
జలికేవడి చూడకరచి చేపకయున్నన్।
ఉలిమిడి యుసిరిక మిన్ములు।
కలితోడను నూరిపోయ గ్రక్కునజేపున్॥

తా॥ తొలిచూలు పెయ్యిదూడనుచూచి అరచి చేపకున్నయెడల ఉలిమిరి ఉసిరిక మినుములు కడుగుతో నూరి పోసినట్టైతే చక్కగాచేపును.

### 4 వ చికిత్స.

క. పులికండం బావాలును।
తలతాళవుగడ్డ గోఘృతమును దురదగొం।
డులవిత్తనముల చూర్ణము।
గలుపుచుకుంచెడును బెట్టగా బసిచేపున్॥

తా॥ కలకండ ఆవాలు నేలతాడిగడ్డ దురదగొండివిత్తనముపొడి ఆవునేతిలో కలిపి కుంచెడుబెట్టినట్టైతే పశువుజేపును.

### 5 వ చికిత్స.

క. మందును బెట్టెడి యప్పుడు।
పొందొడబడ రొడలుజేత బుణుకుచునయం।
బుందగబెట్టిన గయికొను।
సందడినోచినను కూర్మిజేపవు పశువుల్॥

తా॥ పయిపద్యములో తెలుపబడిన మందును పశువుకు బెట్టునప్పుడు దానిని నెమ్మదిగా నుంచుటకయి శరీరమును పుణుకుచు మందుజేసి తిన్ని

పెంచవలయును. సంపడియైనట్లైతే పశువులు చేపవు

## దృష్టిదాకి పాలెండినపశువునకు చికిత్స.

క. మునుపితికి పితికి కలుచయి।
గునిపినచో నయముజేసుకొనవలె పసికిన్।
అనువుగ దృష్టియు దీసిన।
ఘనతరముగ పాలుచాల గలుగగనిచ్చున్॥

తా॥ కొన్నాళ్లుపాలిచ్చి చెడిపోయిన పశువుకు దృష్టి తీసివేసినయెడల పాలు సమృద్ధిగా నిచ్చును.

## 2 వ చికిత్స.

ఉ. నిప్పులమీద జొన్నలును నింబదళంబులు ప్రత్తిగింజలు।
న్నుప్పునువైచె నేని మొపవొప్పునుబాడియు నిచ్చునిత్యమున్।
వప్పకచూచి మోహమున దానిగనుంగొను వానికన్నులున్।
నిప్పుల వేగుచున్నగతి నేగుచుబోవును వేగునంతకున్॥

తా॥ దృష్టిదగిలిన పసరమునను జొన్నలు, వేపచిగుళ్లు, ప్రత్తిగింజలు, ఉప్పు, వీటిని దిగదుడిచి నిప్పులలోబోసినట్టయితే ఆపశువును చూచి మోహపడినవాని కన్నులలో నిప్పులువేసినట్లుగా నీవస్తువులు కాలిపోవునంతలో దృష్టిదోషముమానును.

## ఈనలేని పశునకు చికిత్స.

గీ. ఈనలేక తినుకుదానికి గురివింద।
వేరు కలియుబోసి నూరికడుప్రు।
కరినిబూయ దడవు గాకుండవేగమె।
యపుడు క్రేపువిడుచు ననువుమీర॥

తా॥ ఈనలేక ముక్కుచున్న పశువునకు గురిగింద వేరు కడుగుతో నూరి కడుపునకును కరికిని బూసినట్టయితే అనాయాసముగా వెంటనే ఈనును.



## ఆగంధమె కాకపుట్టుటకు వీపునపట్టించవలెను.

ఉ. ఈనినచిన్న కోడెలకు నీనినవారము పేరుబెట్టినన్।
బూనగనోపుభారమును బొందుగకంఠమునందుకాడిడన్।
దానజలింప దించుకయు దప్పియు చెమ్మటలేక ద్రిమ్మరున్।
మానుగనొక్కరూపునను మత్తతయెక్కిన యెద్దుతానగున్॥

తా॥ దూడయేవారమున బుట్టునో ఆవారముపేరు దానికి బెట్టినట్టయిన యెంతబరువైనను మోయును మెడపైనికాడినుంచిన యెంతమాత్రము లక్ష్యపెట్టదు దాహములేక చెమటపట్టక ఒక్కరీతిగా నడచును. మంచి మదించిన యెద్దగును.

## పశువుల గజ్జితీటకు చికిత్స.

గీ. తమ్మిగడ్డితోడ నుమ్మెత్తవిత్తులు।
దుష్టుపాకు రసము తోడగూడ।
పశులయొడలబూసి పాయకకడిగిన।
దినదినాన గజ్జి దీరిపోవు॥

తా॥ ఉమ్మెతవిత్తులు తమ్మిగడ్డ దుష్టుపాకు రసముతో కలిపి పశువుల శరీరమునకు బూసిన గజ్జిమానును.

## దురదలకు చికిత్స.

(1)

క. పెయ్యలగజ్జికివేగమె।
పొయ్యుడు కామంచిపసరు పొలుగదానిన్।
బుయ్యనొకదినములోపల।
వెయ్యియుమరియేలతీట వేగమెమానున్॥

తా॥ దూడకు గజ్జిపట్టి దురదలున్నయెడల కామంచిపసరు దానిదేహమున బూసినట్టయితే వేగముగా దురదలు మానును.

(2)

గీ. చలిమిడాకునూరి కలిమీదతిప్పలు।
నుదధిలవణసహిత మొదలబూసి।

మూడువిధులుగడుగ మునుకొనిలేగల।
తీటపుండుమాని తెలివినొందు॥

తా॥ చలిమిడాకునూరి కడుగుమీదితెట్టె సముద్రపు ఉప్పు కలిపి శరీరముపైని మూడురోజులు దూడలకు బూసినట్టయితే దురదతెగులు మానును.

## యూనాని చికిత్సలు.

(1)

అరతులం పాదరసము మేకమెదడుతో కంచుపళ్ళెముమీద మర్దన చేసి పట్టించుతూ వుండవలెను ఈప్రకారముగా మూడుదినములు చేసి పట్టించి అటువెనుక నాలుగవరోజున వుడుకునీళ్ళతో శరీరమంతా కడుగవలయును.

(3)

ఆగజ్జి పొక్కులుగా శరీరమంతటా వ్యాపించినయెడల 2 తులములు పసుపు అర్ధశేరు పచ్చి ఆవుపాలతో కలిపి ఒకపూట తాగించి అడ్డసరపువిత్తులు నువ్వులు ఉప్పు కొట్టుపసుపు వెర్రిపుచ్చవేళ్లు బావంచాలు జిల్లేడుమొగ్గలు ఈయేడువస్తువులు ఒకటొకటి ఒకతులము చొ॥ కలిపి మెత్తగానూరి వేపనూనెలో కలిపి శరీరమంతటరాచి మూడవరోజున మేకపొట్టలోనుండె వెచ్చనివదరు ఆపైని పులిమి నాలవరోజున వేడినీళ్ళతో శరీరమంతా కడగవలెను యీచికిత్సవలన ఎటువంటి గజ్జిపొక్కులు చీడలయినను యేనుగు చర్మమువలెనగు గజ్జి యైనను తప్పక కుదురును.

(3)

బంగాళదేశపు సన్నపాటి గోనెపట్టాతునక కొద్దిపాటిది కాల్చి భస్మముచేసి ఆముదములో కలిపి పట్టిస్తే దురదలు గజ్జి కుదురును.

(4)

గజ్జి శరీరమంతట వ్యాపించి చెవులు తోక మొదలైన స్థలములయందెల్లప్పుడు గోకుకొనుచుండినయెడల ఆముదపుపలుకులు సురేకారము



ఉప్పు ఈమూడువస్తువులు కలిపి మెత్తగానూరి పెరుగుతో కలిపి పట్టిస్తే ఆదురదలు శమించును.

(5)

గానుగాకు జొన్ననూక ఈరెండువస్తువులు సమపాళ్ళను ఆవుపంచితములోనూరి మూడురోజుల పర్యంతము శరీరముకు పట్టించి నాలుగవ రోజున కడగవలెను.

(6)

నేపాళపువిత్తులు పెరుతో మెత్తగానూరి వట్టించి గడియసేపు మాత్రమేవుంచి చన్నీళ్ళతో శరీరము కడగవలెను.

(7)

1 శేరునువ్వులనూనె అర్ధశేరు కొత్తజీడివిత్తులు వీటిలో జీడివిత్తులు రెండేసి తునకలుగా నరికి కుండలో ఆనూనెతోకలిపిపోసి 2 పొంగులు వచ్చేవరకు కాచి దింపి ఆదురదలుండుచోట రేగగోకి ఈనూనె మూడురోజులపర్యంతము పట్టిస్తూవుండవలెను.

(8)

చాలారోజులక్రిందటి పాచినీళ్లు శరీరమునకు పులుముచుండవలెను.

(9)

హుక్కాలోని పాచినీళ్లు శరీరమునకు పులుముచుండవలెను.

(10)

పెరుగున్ను తుపాకిమందున్ను కలిపి మూడుదినములు పట్టించి నాలుగవరోజున పశువుయొక్కశరీరమును కడుగుచుండవలెను.

(11)

ఆవనూనె శరీరమునకు పట్టించవలెను ఈనాలుగు (8-11) చికిత్సలలో దేనివల్లనైనను నీజాడ్యము నివారణయగును.

## నూవిపడుటకు చికిత్స.

ఆ. ఈని మావివెయ్యలేని పసులకెల్ల।
ననుపకట్టు పుచ్చయాకురసము।

వేలపిండితోడ బెట్టుడు కాదేని।
మలుగుచుట్టుపుట్ట మదుపవలరు॥

తా॥ ఈనినతరువాత మావి వెయ్యలేని పశువులకు అనపగింజలకట్టు పుచ్చాకురసము, వేలపుపిండి కలిపి బెట్టవలయును లేదా మలుగుచుట్టు పుట్టమన్ను పూయవలెను.

2

క. పులిచల్ల కందగడ్డయు।
నలుగంగానూరి యేడునాళులుబోయన్।
దలకొనిన మలుగులోపల।
జలసిన మావైన వెళ్ళివచ్చున్ బసికిన్॥

తా॥ పులిచల్ల కందదుంపనూరి యేడుగోజులు పశువునకు బోసినట్టయితే మలుగులలో చిక్కుకొనిన మావిసైతము పడిపోవును.

## దున్నుటకును పెరికివేయుటకును బలహీనమైన పశువునకు చికిత్స.

1

ఉ. పక్కలుబట్టికాపునకు బాసియు వెంట్రుక పేడబెట్టినన్।
జెక్కలువేము కారుమునగ చిత్రము జిల్లెడుగూడ నేలవే।
క్కసమంబు చల్లయును నొప్పగగొట్టెడుచేసి మెత్తగా।
ద్రొక్కుడ నేడువారములు దొడ్డపడున్ పసిమేపుపెంపునన్॥

తా॥ ప్రక్కలు నొప్పిచేసి మందకుబోక పేడలో వెంట్రుకలు వేయుచున్న పశువునకు వేప, కారుమునగ, చిత్రమూలము, జిల్లేడు, నేలవేము వీనిచెక్కలు సమభాగములు చల్లతోనూరి దినమున కొకగొట్టముచొప్పున నేడుదినములు పోసినయెడల పశువు పుష్టిపడును.

2

క. దున్నకబెరికెకుడస్సియు।
నున్నసురభినల్లబడిన నొగిదిలపిష్టం।



బన్నమును గలిపిపెట్టిన।
బన్నుగ బదియేనుతిథుల బడలికదీరున్॥

దున్నుటకును గోనెమోయుటకును సామర్థ్యములేక నల్లబడిన ఎద్దునకు నూవులపిండి అన్నమునుకలిపి పదునేనుదినములు పెట్టినట్లయితే బడలికబోవును.

## అట్టుపుంటికి

క. మెడచుట్టు నరుతపుండై।
పడగను పసరంబుగూడ బడుచోట్లదగున్।
దడిబూడ్దె మెదపిపుయ్యగ।
గడువేగమె తేరిపుండు గంట్లునుమానున్॥

తా॥ మెడమీదను మెడత్రింపను పుండుబుట్టి బాధపడుచున్న పశువునకు తంపిబూడిదె బూసినట్టయితే నెమ్మదిపడును.

## పొడిచేపసరమునకు.

క. తోడబడిబొడుచుపసరము।
కాలస్యములేకదాని యత్తులరెంటన్।
నైలముబెట్టిన నేడుది।
నాలకుశాంతతకువచ్చు నాబోతైనన్॥

తా॥ వెంటబడిపొడిచే పశువునకు త్వరగా రెండుకన్నులయందు నూనె బెట్టినట్టైతే ఆబోతైనను శాంతమగును.

## పుష్పిపంటికి చికిత్స.

సీ. బారిజపాకునునీరధిలవణంబు,
మిరియంబుపొడిభార మెదవిపెట్టు।
కాదేని గాడిదగడపాకుమిరియంబు,
గూడికల్లుప్పును గూడబెట్టు।
సమకూడదాయెనాజనుగ్రొత్తసున్నంబు,
నాముదమునుగల్పి యపుడుబెట్టు।

కరిదూపము సౌరాకుకలితరాసున్నంబు।
పొట్లాకునూగును బోసగబెట్టు।
గీ. మరియుతంబాకుబెట్టినమానునపుడు।
చెట్టుదీసినవేగంబె నట్టులేక।
పాతక్రొత్తపుడైనను ఖ్యాతితోడ।
పుప్పిపుండునుమానును పురుగుజచ్చు॥

తా॥ బాడిదాకు సముద్రపుఉప్పు మిరియాలు గుమ్మపాలు పుప్పిపుంటికి బెట్టవలెను లేక గాడిదగడపాకు మిరియము సైంధవలవణము కలిసి పెట్టవలెను. అది సమకూడనియెడల క్రొత్తసున్నము ఆముదము పెట్టవలెను లేక కరిదూపము అనపాకు రాతిసున్నము పొట్లాకునూగు పొగాకు బెట్టినట్టయితే కుదురును. చెట్టుదీసినట్టయితే మానును ఈప్రకారము పుండైన క్రొత్తప్పుడుగాని పాతబడిన పిమ్మటగాని చేసినట్టయితే పురుగులు చచ్చి పుండుమానును.

## పొదుగుపుచ్చుటకు చికిత్స.

గీ. పొసగనావుపొదుగుపుచ్చినత్వరితము।
సూర్యరశ్మిపాలు చూపిచల్లు।
ఉత్తరేణియాకు మెత్తగావెల్లుల్లి।
నూరిజలధియుప్పుమేరమీర।
మిరియములనుగూర్చి మెదిపిపెట్టినపుర్వు।
పుండులోనజచ్చు పుండుమాను॥

తా॥ ఆవుపొదుగు పుచ్చినట్టయితే ఆయావుపాలు పితికి సూర్యకిరణములకు జూపి చల్లివేయవలెను. ఉత్తరేణియాకు వెల్లుల్లి సముద్రపుఉప్పు మిరియాలు మెత్తగానూరి బెట్టినట్టయితే పురుగులుజచ్చి పుండుమానును.

క. కాకులు బొడువకయుండగ।
మూకొనియుండంగనీగ ముసరకయుండన్।
నాకకయుండగవేగమె।
చేకొనియరయంగపుండు శీఘ్రమెమానున్॥



తా॥ కాకులుపొడవకుండ ఈగలుముసరకుండ ఆవునాకికొనకుండ కాపాడినట్టయితే శీఘ్రముగ పుండుమానును.

## యూనానీచికిత్సలు.

(1)

పొగాకు మిరపకాయలున్ను కలిపి మెత్తగా నలగనూరి చూర్ణముచేసి ఆగాయముమీదను చల్లుతూ నీరుడుతోగాని వేపాకు వేచి కాచిన నీళ్ళతోగాని ఆగాయము కడుగుతూవుంటే పుప్పిబుట్టిన గాయము మానును

(2)

ఉప్పు నెయ్యి మెత్తగా కలియనూరి పట్టిస్తూవుంటే ఆపుప్పిచచ్చి క్రమక్రమముగా ఆపుప్పిపడినగాయము నయమగును.

(3)

గాడిదెలద్దె యెండబెట్టి చూర్ణముచేసి చల్లినగాయము లెండును.

(4)

పాతచెప్పుయొక్క చర్మము పైప్రకారముగా చూర్ణముచేసి దానిని గాయముపైని చల్లిన గాయమెండి నయమగును.

(5)

పశువులవీపు రాపిడివలన పుండుబడినట్టాయెనా అర్ధశేరు కారపుసున్నము పావుశేరు వేపనూనె కలిపి మెత్తగానూరి నీళ్ళలోవేసి మలామాచేసి గుడ్డకుపట్టించి అంటిస్తే వీపుపైని రాపిడిగాయము కుదురును.

## వగర్పుకు చికిత్స.

(1)

ఉ. తనువగ రయ్యోనేని బసితాపమునంబడు నెండదాకినన్।
బనికినిబూన నోప దతిభారముదాల్పదు ప్రక్కలెత్తులే।
దనిశమునూది తొట్రుపడు నంకిలియూర్పులు చక్కగామియున్।
అనువుగనుండు నీపశుల కాదిగుణంబులు లావు లేమియున్॥

తా॥ ఒగర్పుగల పశువు తాపమును బొందుచుండును. ఎండలోఁబడిన పనిచేయలేదు. బరువుమోయలేదు. లేవలేక లేచి తొట్రుపడును శ్వాసలు చక్కఁగా నడువవు బలముండదు ఇవి ఆపశువులకుండు లక్షణములు.

## చికిత్స.

గచ్చవిత్తులపొడి చెవులోనికి నస్యము చేయగా నాబాధ నివారణయగును.

(2)

క. వసయును బిప్పలిశొంఠియు।
బసపును నస్యంబుసేయ పదిమిరియములున్।
బొసగనవి నూరిబశువుకు।
విసువక తగబెట్టవగరు వేగమెమానున్॥

తా॥ ఈవగర్పుగల పశువుకు వస పిప్పలి శొంఠి పసపు వీటిచూర్ణము నశ్యము చేయవలెను. పదిమిరియములునూరి విడువకుండా బెట్టిన వగర్పుమానును.

(3)

క. వినుమడ్డ సరముమానెడు
నెనిమిది గండెములశొంఠి యేర్పడమరిచం।
బునుబసపుగూర్చి నాలుగు
దినములు బెట్టంగమాను దెప్పనపసికిన్॥

తా॥ అడ్డసరపుపసరు మానెడు నెనిమిదిగండెముల శొంఠి మిరియాలు పసపు వీటిని కలిపి నాలుగుదినములు బెట్టిన వగర్పుమానును.

## తేలుపోటుకు చికిత్స.

క. వృశ్చికము పోటుతగిలిన।
బశ్చాత్తాపమున బోరల బదిమిరియమ్ముల్।
గచ్చపొడి కన్నులందిడి।
నిశ్చయముగ నవియుబెట్ట నెరివిషహరమౌ॥



తా॥ పశువునకు తేలుకుట్టి బాధపడుచున్నప్పుడు పదిమిరియములు గచ్చవిత్తులపొడి నూరి కన్నులకుబెట్టి అది లోపలికికూడా నిచ్చిన విషము తొగిపోవును.

(2)

క. వసయును బిప్పలిశొంటియు।
బసపును నస్యంబుసేయ పదిమిరియమ్ముల్।
పసరముకు తేలుగుట్టిన।
విషహరమగు దక్షణంబు వేయునునేలా॥

తా॥ వస పిప్పలి సొంటి పసుపు పదిమిరియములు వీటిచూర్ణము తేలుగుట్టిన పశువునకు నస్యము చేసినయెడల తత్షణమే ఆబాధ నివారణమగును.

## పాముకాటుకు చికిత్స.

క. ఏపాము గరచెనేనియు।
నాపసరము విడచునూర్పులారోమంబుల్।
ఏపును మరిగాండ్రించును।
మేపును నీళ్లను దొలంగి మేదినినొరగున్॥

తా॥ ఏదైనను పాముగరచిన పసరమునకు ఊర్పులధికమై రోమములు తిన్నగా నిలువబడును మూల్గుచుండును మేతయు నీళ్లను మాని స్మృతిదప్పిపడును,

గీ. నిగడనాగరసము నీరునుబెట్టిన।
నెల్లపాము విషములెల్లమాను।
భూతభయము విడిచిపోవును బసికిని।
కాటు కమరబెట్ట కన్నులకును॥

తా॥ నాగముషిణిరసము పెట్టినట్టయితె సమస్తసర్పవిషములు పోవును. అది అరగదీసి పశువులకన్నులకు కాటుకబెట్టినట్టయితే పిశాచభయము మానును.

## మరియొకక్రియ.

నాగసంపెంగగడ్డరసము బోసినచో పాము విషము దిగిపోవును.

## పాముఊదినందుకు చికిత్స.

క. వడికీటకంబుమూర్కొన।
గడుపుబ్బును రేలవేరు గంధముకలితో।
నడరగనూరుచు నడ్డెడు।
కడుపున కిడినంతవిషము గ్రక్కునమానున్.

తా॥ పాము వాసనజూచినట్టయితే పశువునకు కడుపుబ్బును, రేలవేరుకడుగుతో నరగదీసి అర్ధెడు కడుపులోకి బోసినట్టయితే ఆవిషము బోవును.

చ. ఒకల భుజంగదంతములు నొప్పనాటిన దానిమాన్పగా।
వడిగనుమూగమాత్రమును వారిధినా లవణంబు తెల్లజి।
ల్లెడు కొనగోవుదుగ్ధముల లెస్సగమర్దనచేసి యన్నియున్।
గడు రభసంబుతో బసికి గన్నులబెట్టిన నిర్విషంబగున్॥

తా॥ పాముపండ్లు గుచ్చుకొనిన వాటివిషము బోవుటకు తెల్లవారి లేవగానె పట్టిన మూత్రము సముద్రపులవణము తెల్లజిల్లేడుచిగురు వీటిని ఆవుపాలలో కలిపి గట్టిగా మర్దనచేసి పశువు కంటికి బెట్టినట్టయితే విషమణగును.

## పేరెరుగని తెవుళ్ళకు.

క. నీరుల్లి కోడిరెట్టయు।
వారిధిలవణంబుగూడ వసయును జతగా।
నారయదిలతైలముతో।
బేరెరుగనిరోగమునకు బెట్టుడుపసికిన్॥

తా॥ పశువులకు పేరుతెలియనిరోగములు సంప్రాప్తమయినప్పుడు నీరుల్లిపాయ కోడిరెట్ట సముద్రపు వుప్పు వస కూర్చి నువ్వుల నూనెతో బెట్టినట్టయితే ఆరోగము నివారణమగును.



## తైలము తల కెక్కుట.

క. తైలముతలకెక్కినముకు।
గోళను కనకంపుతీగ గట్టుచుముఖమున్।
గాలంగట్టుచు కొట్టుడు।
తాడిల్లగనున్నయట్టి తైలమువిరుచున్॥

తా॥ తైలము తలకెక్కినప్పుడు ముక్కునకు బంగారుతీగ కట్టి ముఖమును కాలికి అంటగట్టి కొట్టినట్టయితే తలయందుండు తైలము విరిగిపోవును.

## చెవిలోని పుంటికి.

క. చెవిలోన పుండుబుట్టిన।
గవబసుమము నిమ్మపులుసు గ్రక్కుననిడి।
యాచెవికిం గొమ్ముకుగట్టిన।
వివరముగానాపుపుండు వేగమెమానున్॥

తా॥ పశువుచెవిలో పుండుబుట్టినట్టయితే గవ్వసున్నము నిమ్మకాయ పులుసు చెవిలోవేసి అచెవిని కొమ్ముకుకట్టియుంచిన పుండుబోవును.

## సకలరోగములకును ఔషధము.

క. ఇలసకల రోగములకును।
దొలితొలి కుంకుడును గొట్టితోలునుభూవే।
ములపొడి కలితోనూరియు।
కలకముగొట్టెడునుబెట్ట గాహరియించున్॥

తా॥ సకలమయిన జాడ్యములకును కొత్తకుంకుడుకాయలును గొట్టితోలు నేలవేము వీట్లను కడుగుతోనూరి ఆకల్కమును ఒకగొట్టము బెట్టినయెడల ఆరోగములు హరించును.

క. గాననొకకొంత శమనము।
గానది సహదేవు మతముగైకొనిచేయన్।

ధేనువులు బ్రదుకుచావవు ।
మానుగ లావైసమస్త మనుజులబోషించుఁ ॥

తా॥ పైనచెప్పబడిన దానిచే జబ్బులు నిమ్మళించును ఇట్లు సహదేవుని మతము ననుసరించి చేసినట్లైతే పశులు చావక బ్రతికి వృద్ధియై మనుజులను రక్షించును.

## యూనానీ చికిత్సలు.

అరచారెడు వాముము, అరచారెడు మెంతులు, ఈరెండువస్తువులున్ను వెచ్చిపచ్చిగా వేయించి కలిపి మెత్తగా నలగనూరిన చూర్ణము దాణాలో కలిపి తినిపించవలెను ఈ చొ॥ పదిరోజుల ఒకపూట చొ॥ నెలకు మూడుపర్యాయములు పెట్టుతూవుంటే ఆరోగ్యముగానుంటును.

(2)

ఒకతులము కటుకరోహిణి 4 తులములు నల్లజీలకఱ్ఱ 4 తులములు మిరియాలు 3 తులములు శొంఠి 3 తులములు పసపు 2 తులముల వాము 2 తులములుసోపు 1½ తులము ఆవాలు 3 తులములు పటిక 2 తులములు వెల్లుల్లిపాయలు 2 తులముల నీరుల్లిపాయలు 4 తు॥ కాలానమ్మకు (నల్లవుప్పు) యీపంద్రెండున్ను కలయగూర్చి మెత్తగా నలగదంపి చూర్ణముచేసివుంచి యీచూర్ణము పూటకు పావుశేరు యెత్తు చొప్పున రోజుకు రెండుపూటలు బెల్లపునీళ్ళతో పదునుచేసి ముద్దచేసి తినిపిస్తూవుంటే అన్నిజాడ్యములు వారించి ఆరోగ్యముగానుండును పథ్యంలేదు.

(3)

ఒకచిన్నకప్ప యేడు మిరపకాయలు పావుతులం జేగురుబిళ్ళ యీమూడున్ను మెత్తగానలగద్రొక్కి మూడువుండలుచేసి ప్రొద్దుటపూటను రోజు 1 కి ఒక వుండ చొ॥ మినపపిండిలోగాని జొన్నపిండిలోగాని పొదిగి తినిపిస్తూవుంటే యిందువల్ల అన్నిరోగములు కుదిరి బాగావుండును.

## ఔషధములు విరుగుడు.

N. B. యేఔషధములవల్లనయినా శరీరమునకు యెక్కువ కాక



చేసినయెడల రోజు 1 కి 12 తులముల వెన్న చొ॥ 3 రోజులు తినిపిస్తే కాకకుదురును.

## ఒడలుకాలిన పశువునకు.

క. మైయెల్ల గాలుపసికిని ।
గాయంబునకెల్ల గాడ్దెగడపుపసరుమై ।
బూయగ మానునుమరియుఁ ।
బూయుడు తరిచల్లపిడక బూడిదెతోడఁ ॥

తా॥ శరీరమంతా కాలినపశువునకు శరీరముపైని గాడిదగడపాకు పసరును బూసిన మానును. మరియు కవ్వముచేత తరచిన చల్లలో పిడక బూడిదె కలిపి రాయవలెను.

## కణుతులకు.

క. ఈనే ముందరనిక్కము ।
గానవియని యదియు మేను గడుసునబడినఁ ।
ఈనక ముందరడస్సిన ।
నానాటికి బాలుదరిగి నాసిలుచుండుఁ ॥

తా॥ ఈనకముందు కణుతులుబుట్టి పగులక శరీరము బిగుసుకొనియున్నను ఈనినపిమ్మట గాసిచెంది కృశించినను పశువు దినములవరస నీరసించిపోవును.

## చికిత్స.

పలుగురాళ్లుకాల్చి కణుతులమీదబెట్టినయెడల గణుతులుమానును

## యూనానిచికిత్సలు.

(1)

కొట్టుపసుపు, కస్తూరిపసుపు, ఒక్కొక్కటి 2 తులములచొ॥ 1 తులం గంధకము, 1 తులము మణిశిల, ఇవన్నియు కలిపి మెత్తగా నలగనూరి ఆవునేతిలోకలిపి యేడురోజులువరకు పట్టిస్తూ యెనిమిదవరోజున వేడినీళ్ళతో కడగవలెను.

(2)

$2\frac{1}{2}$ తులములు కొట్టుపసుపు $2\frac{1}{2}$ తులములు కస్తూరిపసుపు 1 తులము సబ్బు 1 తులం గంధకము 1 తులము మణిశిల 1 తులము మిరపకాయలు, $\frac{1}{4}$ శేరు ఆవునెయ్యి $\frac{1}{4}$ శేరు ఆముదము $\frac{1}{4}$ శేరు ఆవనూనె యీవస్తువులన్నియు కలిపి మెత్తగా నలగద్రొక్కి పనుపడిన పాతకుండలోబెట్టి 7 దినములవరకు యెండబెట్టివుంచి, ఆయవుషధము మూడురోజులవరకు శరీరమంతటాపులిమి, నాలుగవరోజున వేడినీళ్ళతో కడగవలయును. ఇట్లుచేయుటవలన గ్రంధులుమానును.

(3)

కోష్టు, వెలిగారము, కటకరోహిణి, ఈమూడువస్తువులు ఒకటొకటి 4 తులముల చొ॥న్ను, 16 తులముల ఆవాలున్ను, ఈవస్తువులన్నియు వెచ్చిపచ్చిగా వేయించి జొన్నపిండితో మెత్తగా యీవస్తువులు కలియనూరి తినిపించవలెను. ఈప్రకారముగా రోజున్ను 4 రోజులపర్యంతము పెట్టినయెడల గ్రంధిజాడ్యము కుదురును.

(4)

ఈగ్రంథులు పుట్టడములోనే నిమ్మకాయల పులుసుతో వస నానబెట్టి మెత్తగా మెదగనూరి ఈగ్రంథులపయిని పులిమి అటువెనుక సైంధలవణము కరక్కాయలు వెల్లుల్లిపాయలు వాయువిడంగములు ఈనాలుగు వస్తువులు ఒకటొకటి తు 2 చొ॥న్న $4\frac{1}{2}$ తులములు వాముము ముప్పావు శేరు నెయ్యి ఇవన్నియు కలిపి మెత్తగా నలగద్రొక్కి యీమసాలా మూడురోజులు తినిపించవలెను.

చావుదూడ యూడిపడుటకు.

గి. ప్రత్తియాకురసము బావంచరసమును।
మేడిచెక్కపొడియు మిరియపుపొడి।
పుచ్చరసమునూనె పొయ్యంగనుదరంబు।
నందుజచ్చియున్న కందువెడలు॥



కడుపులోనిదూడ చచ్చిపైనిబడకున్నయెడల ప్రత్తియాకురసము, బావంచాలరసము, మేడిచెక్కపొడుము, మిరియపుపొడి, పుచ్చాకురసము, నూనె, వీటినికలిపి పోసినట్టయితే చచ్చియున్నదూడ ఊడిపడును.

వాయువుకు.

సీ. ప్రత్యాకురసమును పరగమేడియుచెక్క
రసము మిర్యపుపొడి రమణపుచ్చ।
రసము నూనెయుబోసి మసలకమరియు దు
త్తూరార్క పత్రంబుతోడరసము।
తక్కెడాకును నాముదముచే గొణిదాకు
నడ్డసరము వావిలొడ్డుగాను।
దిరిశంబు తింత్రిణి వరకరిపల్లేరు
నెసపారురసములు విశదముగను

గీ. అదనుతైలంబునెయ్యి ఆముదముతోడ।
నన్ని సమభాగములుగూర్చి పన్నుగాను।
సరస మారెడుపంటి రసంబుతోడ।
మృదువుగా వండిపెట్టుడు సదమలముగ.

గీ. పాకమొప్పవండి పైబూయపెట్టిన।
సరగ వాతమంటు నరముకట్టు।
పాతకుంటుగొమ్మ వట్టిదీర్ఘ ములైన।
రోగతతులు పసికి రూఢిదొలగు॥

తా॥ ప్రత్తియాకు, మేడిచెక్కరసము, మిరియపుపొడి, పుచ్చాకురసము, నూనెయుగలిపి, ఉమ్మెత్తాకు, జిల్లేడాకుపసరుతో తక్కిలియాకు, ఆముదము, చేగొణిదాకు, అడ్డసరము, దిరిసినాకు, చింతాకు, ఏనుగపల్లేరు, వీటిరసములను దిగుదాయనూనె, నెయ్యి, ఆముదము, సమభాగములుగా గూర్చి, మారేడుపంటిరసముతో మృదువుగా పాకము వచ్చునట్టుగా వండి దానిని పసరమునకు దేహమున పట్టించి లోపలికికూడా తినిపించినట్టయి

తే వాతము అంటురోగము నరములపట్టు పొతగుంటు కొమ్ముపట్టు దీర్ఘ రోగములు నిశ్చయముగా నివారణయగును.

## రొమ్ముదగ్గుకు చికిత్స.

గీ. రొమ్ముదగ్గుపసికి రుజమాన్పదలతేని।
తెలికగంజి పాలు గలపిపెట్టి।
ప్రత్తికాయయావు పాలతోగడుగ్రుమ్మి।
పెట్టబడినపసికి పెట్టుమేపు॥

తా॥ రొమ్ముదగ్గుగల పశువుకు రోగము మాన్పదలచుకున్నయెడల నూపిండి గంజి పాలు కలిపిపెట్టి ప్రత్తికాయలు ఆవుపాలతో గ్రుమ్మిపెట్టి మేత మామూలుగా పెట్టవలెను,

(2)

క. దిరిశపుచెక్కరసంబును।
మిరియంబును కలియనూరి మేదినిలోనన్।
సురభులకు నాల్గుపూటలు।
విరసపుజెవిలోన విడువవేగమెమానున్॥

తా॥ దిరిశనచెక్కరసము మిరియాలును కలిపినూరి పశువులకు నాలుగుపూటలు యెడమచెవిలోవేసిన రొమ్ముదగ్గు మానును.

## దగ్గుకుచికిత్స.

గీ. దగ్గునూర్పు నిలుపుదాకి కాల్వెడలగ।
రాకయున్న పసికిరావిచెక్క।
మరియుం పచ్చిపాలు మరినాల్గుదినములు।
గొట్టెడేసి బెట్టగోవు బ్రదుకు॥

తా॥ దగ్గువగర్పుచేత కాళ్లురాకయున్న పసరమునకు రావిచెక్క మిరియము పచ్చిపాలు కలిపి నాలుగురోజులవరకు రోజు ఒకగొట్టముచొప్పున బెట్టినట్టయితే పశువు స్వస్థమగును.



## యూనానీ చికిత్సలు.

(1)

జీలకర్ర జిల్లేడుపాలలో నానబెట్టి తినిపించవలెను.

(2)

10 శేర్లు దేవదారుచెక్క 5 శేర్లు వశాగ్రిములు 5 శేర్లు పిప్పళ్లు 10 శేర్లు జీడివిత్తులు $2\frac{1}{2}$ శేర్లు తెల్లకాచు $2\frac{1}{2}$ సున్నము యీవస్తువులన్ని కలిపి మెత్తగా నలగద్రొక్కి తినిపించవలయును.

(3)

ఆరుమాడలయెత్తు యింగువ, రెండుటంకములయెత్తు అల్లముతో పుటము వేసి కలియనూరి, 2-3 రోజులు తినిపిస్తే పాడిదగ్గు కుదురును.

(4)

$\frac{1}{4}$ శేరు నీరుల్లిపాయలు, దాహమునకు నీళ్ళిచ్చినవెంటనే తినిపించవలెను.

(5)

ఆయిదుతులములయెత్తు వెదురాకు అప్పటప్పటికి తినిపించుచుండిన, పాడిదగ్గు నిమ్మళించును.

(6)

ఒక తులం వాయువిడంగములు 20 తులములు బాడిదెచెక్క, 20 తులముల బాడితాకు, ఒకతులం సైంధవలవణము, ఒకతులం శొంఠి, $\frac{1}{8}$ తు కుంకుమపువ్వు, ఇవన్నియు మెత్తగా కలియనూరి, తేనెతో పదునుచేసి వారముదినములు తినిపించవలెను.

(7)

1 శేరు ఆవాలు, 1 శేరు వెల్లుల్లిపాయలు, 1 శేరు జిల్లేడుపువ్వు, 4 నేలవాకుడుచెట్లు, యీనాలుగువస్తువులలో ముందుగా ఆవాలు, జిల్లేడుపువ్వున్ను వెచ్చిపచ్చిగా వేయించినవెంటనే, వాకుడుచెట్లున్ను బాగావేయిం

-చి, వెల్లుల్లిపాయలతో యీనాలుగుదినుస్సులున్ను మెత్తగా కలియనూరి పెద్దనిమ్మకాయసుమారున వుండలుచేసి నిత్యము సాయంకాలము పూటనుఁ ముందుగా ఉలవగుగ్గిళ్లు దాణాపెట్టినవెంటనే యీమసలావుండను తినిపిస్తు, ఇట్లు ఏడూదినములవర కియ్యావలెను.

పైనుదహరించబడిన యేడుచికిత్సలున్ను పశువుయొక్క బలాబలములున్ను రోగముయొక్క బలాబలములున్ను చూచి ఉపయోగించవలెను.

## పశుల పరామరిక.

పశువులు నోరులేనిజంతువులు వానికి రోగములు వచ్చినప్పుడవి అరచుటచేతను, నీరు మేతలు మానుటచేతను, లేగలకు పాలు కుడుపకపోవుటచేతను, కట్టునకు రాకపోవుటచేతను, బయలకు దోలుటకు మెడపలుపులు విప్పినప్పుడు పోక కట్టుపట్టు నుండి కదలకపోవుటచేతను, యిట్టిలక్షణములచేత తమబాధను తెలియజేయును.

ఈగుణములను పరిశీలించి వెంటనే చికిత్సలు చేయవలయును. చేయక యుపేక్షచేసినచో పశువులు మనలోపముచే మరణించును. అందువలన ద్రవ్యనష్టమేగాక మనయధీనమందున్నవానిని సంరక్షించనిలోపములకు మనము దైవసన్నిధి నుత్తరవాదులము కావలయును.

ఖండాంతరములయందు పశుగణము బలసంపన్నంబై చూడదగి యెంతపనియైన జేయుటకు సమర్థమైయుండ మనదేశమున నానాటికి సన్నగిల్లి అస్థిపంజరప్రాయమై యేపని చేయలేని దుస్థిలిపాల్పడియుండుట శోచనీయము.

## సకలవిధములైన కడుపునొప్పి రోగములకు యూనానీ చికిత్సలు.

### 1 వ చికిత్స.

మోదుగుమాడలు కురంజీవాము కరక్కాయలు తాడికాయలు శొంఠి పిప్పళ్ళు కటుకరోహిణి, వస, వాయువిలవంగాలు కోష్టు దొండవేళ్లు వావిలాకు వేపాకు నేపాళపువేళ్లు ఈ 14 వస్తువులు ఒక్కొక్కటి 1 తులంచొ॥న్ను నేలతంగేడు వేరిపుచ్చ వాకుడు,



తా॥ ఒక్కొక్కటి 2 తులములచొప్పుననున్ను కలిపి మెత్తగానూరి ఉండలుచేసి కడుపునొప్పిచేత బాధపడు పశువునకు చిట్టులోపోసి తినిపించవలెను.

## నీరుకుబంధించుట.

క. తన్నెరుగకున్నదానికి
కన్నులలోపలను మూడుకటుకములుగడుఁ
న్నంగ నూరిపెట్టిన
మున్న నడ్డుపెట్టినట్టి మూత్రముమానున్॥

తా॥ కడుపుఉబ్బి తనను తాను యెఱుగనంత బాధపడుచున్న పశువునకు కన్నులలో త్రికటుకములు శొంఠి, పిప్పలి, మిరియములు నూరి కలకముపెట్టినపక్షమున మూత్రము చక్కగానగును.

## గ్రంథాంతము.

క. విరటుని పట్టణమందున
వరసహ దేవుండు తంత్రిపాలకుఁడయి తా
సురభులకుఁ జేసెనీక్రియ
నరయఁగ నాచంద్రతారకంబుగ వెలయున్.

తా॥ పాండవులతో విరాటరాజు రాష్ట్రమున అజ్ఞాతవాసము గడపుటకు పోయినప్పుడు సహదేవుడు తంత్రీపాలకుడను పేరుతో పశుపాలకుడుగానుండినప్పుడు పశువుల మేలుకై చేసిన యీగ్రంథము చిరకాలము భువి నిల్చుగాతయని కవి కోరుచున్నాడు.

చ. నరనుతకీర్తిపాలకుఁడు నారయమంత్రి తెనుంగుజేసెనీ
సురభులకిట్టి వైద్యములు సొంపెసలారఁగ నెల్లదిక్కులన్।
బరగునిలన్ సుధాకరుడు భానుడు మేరువు సాగరంబులున్।
ధరణియు దిగ్గజంబులును దారకలున్ గలయంతకాలమున్॥

తా॥ నారయమంత్రి యీసహదేవపశుశాస్త్రము తెనిగించెను. ఇది భూమి నక్షత్రము సూర్యచంద్రులున్నంతవరకు శాశ్వతముగా నీభూమిని వర్ధిల్లుగాక.

క. శ్రీయును కీర్తియు నధికో
పాయంబును గలుగుపుణ్యపరులొగిదీనం।
జేయంగబడెడునీకృతి।
బాయక చదివినను వ్రాయ పాఠముచేయన్॥

ఇంతవరకు పశురోగములకు సహదేవానుమతముగా దేశీయాయుర్వేదవైద్యమును నైజాము రాష్ట్రమందు ప్రచారముననున్న యూనానీవైద్యమునుగూర్చి దెలిపితిమి. ఇకను వెటెరినెరీఆస్పత్రులనబడు పశురోగ చికిత్సాశాలలయందు చేయబడు ఆంగ్లేయవైద్యమునుగూర్చి గూడ వేరొకగ్రంథము వ్రాసిన సంపూర్ణపశువైద్యగ్రంథముగా నుండుననుతలంపున పశుచికిత్సాలయడాక్టరులసహాయముచే నాగ్రంథము రచింపబడినది. అందలివస్తువులు సర్వసాధారణముగా బజారులలో దొరకువస్తువులే యగుటను సర్వజనులు వాడుకొనవచ్చును.

సంపూర్ణము.

0-8-0 గోసంరక్షణము. 0-8-0



సంస్కృతభాషలో నీవిషయమై వ్రాసినదంతయు తాత్పర్యసహితముగా నొకభాగముగాను, ఇప్పుడు ప్రపంచమునందీవిషయమై వ్రాయబ వ్రాయబడిన గాథలన్నియుజేర్చి ఒకభాగముగాను, రచింపబడిన పెద్దగ్రంథము. ఇది కృష్ణాజిల్లా కలెక్టరుగారికి కృతియీయబడినది.

ఆంగ్లేయ పశువైద్యశాస్త్రము.

రు 0-4-0



గుఱ్ఱము, గేదె, ఆవు, గొఱ్ఱె, మేక, మున్నగు, పశుజాతికి దగులు జబ్బులలక్ష[...] ప్రతివారు తెలిసికోదగినంత విపులముగా వ్రాయబడినది. ఇదివ[...]ను వ్యాధి నిరూపణమింత చక్కగా వ్రాయబడలేదు[...]

[...]కిత[...] జ్బులకు, బాజారు వస్తువులతో నాంగ్లేయపద్ధతిని పశువైద్యశాలలయందు చేయబడు నట్లునమ్మక[...]ముబడినవి. గవర్నమెంటువారు లక్షలు వెచ్చించి[...]ధమందున్నది.

సర్వజనులకు తెలియునట్లు తెనుగున వ్రాయబడినది

# అశ్వలక్షణసారసంగ్రహము.

గుఱ్ఱములనుకొను ప్రతివారును వానిలక్షణములను పరిశీలించవలయును. మంచిసుళ్లులేని గుఱ్ఱములు కొనినవానికి నష్టమునుకలుగ జేయును. సంస్కృతాంధ్రగ్రంథము లనేకములు పరిశీలించి యీగ్రంథము రచించబడెను.

వెల 0-6-0



వెల 0-6-0

# అశ్వచికిత్సాసారము.

ఇందు గుఱ్ఱముయొక్క వయస్సు, శరీరతత్త్వము, రోగనిదానము, ఛేదికిచ్చుట, (నస్తరు, రక్తనాళములనుండి నెత్తురుతీయుట (శీతోష్ణకాలములయందు చికిత్స, మెదడు, చెవి, కన్ను, ముక్కు, మెడ, రొమ్ముజబ్బులు, కంఠరోగము, నాలుకవిగురుడు, స్వేదరోగము,విదాహము, శీతోష్ణరోగము, రక్తమూత్రము, విషవాతము, శ్వాసకాసలు,ఎండురోగము, జ్వరదోషములు, మాంద్యము, శూలనొప్పి, కుక్కిరినొప్పి, శగరోగము, కొఱకుజాడ్యము, అండవాతము, కాళ్ళయందు కంతివలెపుట్టు తీగకుపు, కంతులు, లొడొడగడ్డ, అగ్నిబాపు (ఉండుతెగులు) చిల్లరజబ్బులు [illegible] వాతము, మంషగుదివాతము, కాలివాతము, పట్లు, పలాస్తిరి [illegible] చుటకు, బలువునకులేహ్యములు, విషములు మొదలగువా [illegible] కుదిం పుట, పిచ్చులుతీయుట మొదలగు చికిత్సలు, గొడ్డు [illegible] ట్టు చికిత్సయు, పుట్టినపిల్లను పెంచుట, తొడలు, మో [illegible] డెక్కలు, గుఱ్ఱములసుళ్లు, గుఱ్ఱముగొనుటకుకొలత, [illegible] పరిమాణము మొదలగునవిచక్కగా వ్రాయబడి చక్క [illegible] వేయబడుచే నందరికి తెలియును. వెల [illegible]

END OF
TITLE